ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

సంపుటం:
సంచిక:

చిత్రభాను, చైత్ర — ఆషాఢములు

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౧. { చిత్రభాను. చైత్ర—ఆషాఢములు. } సంచిక ౧-౨.

స్వవిషయము.

వృషసంవత్సరముతోఁ బరిషత్పత్త్రికకు ముప్పది సంవత్సరములు గడచినవి. ముప్పదియొకటవ సంవత్సరము ప్రారంభమయినది. పాఠకులయొక్కయు నఖిలాంధ్రలోకముయొక్కయు నాదరముచేఁ దననియమముల ననుసరించి తనశక్తికొలఁది పరిషత్తు భాషాసేవఁ జేయుచున్నది.

గతసంవత్సరమునఁ బ్రకటింపఁబడిన సంచికలలో సీతారామచరిత్రము బాలకాండము ముగింపఁబడినది. మిగిలిన భాగములును గడు శీఘ్రముగఁ బ్రకటింపఁబడును. భాండాగారమునఁ గల తాళపత్త్రప్రతులను బరిశోధించి, యందలి ఛందోవ్యాకరణాది గ్రంథములను గూర్చిన విశేషవిషయములు 'పరిషత్పుస్తకభాండాగార' మను పేరఁ బ్రకటింపఁబడుచున్నవి. (Descriptive catalogue) ప్రబంధములనుగూర్చిన భాగ మీవత్సరమునఁ బ్రకటింతుము. మఱియు నిశ్శంక కొమ్మనామాత్య విరచితమగు శివలీలావిలాసమున రెండాశ్వాసములు మాత్రమే దొరకి

నవి. అందును టీకాభాగము సరిగ లేదు. మిగిలిన గ్రంథమును శిథిలప్రాయమై యుండుటచేత నద్దానిముద్రణ మీసంచికలో మొదలిడితిమి. శుద్ధమగు ప్రతులు లభించునేని శేషించిన యాశ్వాసములు ముందు ప్రకటింతుము. శివలీలావిలాసము వ్రాఁతప్రతులుగాని తాళపత్రప్రతులుగాని యెచటనైన నున్నచో మాకుఁ దెలుపుటకై పాఠకులను వేఁడుచున్నాము. యుద్ధపరిస్థితులవలనఁ గాగితముధర పెఱుగుటయేగాక వలయుకాగితము లభించుట లేదు. పత్రికను ముద్రించుటలోఁ గల యాలస్యమును జందాదారులును బాఠకులును క్షమింతురు గాక.

శ్రీ శ్రీ శ్రీ పీఠికాపురము మహారాజావారిచే శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు ప్రకటింపఁబడుచుండు టందఱకును విదితమే. రెండుసంపుటము లిదివఱలో వెలువడినవి. 'చ' మొదలు 'త' అను నక్షరము తుదివఱకు మూఁడవ సంపుటముగ నచిరకాలముననే వెలువడు నని తెలుపుచున్నాము. యుద్ధమువలన నెట్టియంతరాయములు గలుగుచున్నను శ్రీవారు దమసహజమగు భాషాభిమానముతోడను, ఔదార్యముతోడను నిఘంటునిర్మాణమును గొనసాగించుట మనము ప్రశంసింపవలసియున్నది.

ఆర్థిక రాజకీయరంగముల వాతావరణమెట్లు కొన్నిసమయముల నల్లకల్లోలముగ నుండి కాలక్రమమునఁ బ్రశాంతినిఁ జెందునో యట్లే భాషాప్రపంచమునఁగూడ సంభవించుటయుఁ గలదు. అట్టికాలములను బాశ్చాత్యులు సంధియుగము (Transition periods) లని వచింతురు. ఆసమయమున నాందోళనము విపరీతముగ నుండుటయేగాక, పూర్వవాఙ్మయపద్ధతులపై ద్వేషపూరితమగు దృక్పథ మేర్పడును. కాని యది కాలక్రమమున నశించి నిర్మలత్వమును జెందును.

పరిషదుద్దేశ మాధునికకవులు తమగ్రంథములను బ్రాచీనప్రబంధకవులరీతిని రచింపవలయునని కాదు. పెద్దనాదిమహాకవుల యనంతరము పెక్కుకారణములవలన మన వాఙ్మయమునందును గవిత్వము

నైతికమార్గములకు దూరమై విపరీతమగు వర్ణనలతోడను, కథాసంవిధానములతోడను గూడి గతానుగతికమై క్షీణదశను గాంచినది. పాశ్చాత్యభావసంఘర్షణమునను, రాజకీయాదిరంగములఁ గలుగుమార్పుల వలనను దేశభాషావాఙ్మయము నేఁడు భిన్నమార్గముల నవలంబించుచున్నది. గీతములు (lyrics) నవలలు, చిన్నికథలు, ఖండకావ్యములు నభివృద్ధిని గాంచినవి. దీర్ఘములగు మహాకావ్యములపై నాదరము తగ్గినది. నాటకములు నేకాంకికములైనవి. ప్రహసనములు మొదలగు చిన్న రచనలు జనాదరణమునకుఁ బాత్రములగుచున్నవి. కేవలము వాఙ్మయ రూపములందుననేగాక భావములందును మార్పుకలిగినది. భిన్ననైతిక మార్గమునఁ జరించు పాశ్చాత్యపద్ధతులు మనయువకుల కాదర్శప్రాయము లయినవి. ఇందులకు మన విద్యాలయములయం దన్యభాషలకుఁ గల ప్రాముఖ్యము, ఫ్రాన్సు, రష్యా, ఇంగ్లండుదేశములందలి యిరువదియవశతాబ్దపు వాఙ్మయ సంపర్కమును ముఖ్యకారణములు. నూతనమగు మార్గములఁ ద్రొక్కుటయే ప్రధానముగ నెంచి కొందఱుకవులు దుర్గమారణ్యభూములఁ దెరువెఱుంగక నిటునటుఁ బరుగు లిడుచున్నారు. వారి రచనలలోఁ జాలభాగ మనుకరణాత్మకమై (Literary Plagiarisms) అనఁదగియున్నది. మూలగ్రంథములనుగవులను బేర్కొనక తమ స్వతంత్రరచనలని పాఠకులు భ్రమించురీతిని గొలఁదిమార్పులతో రచించిన గ్రంథము లెన్నియేనిఁ గలవు. మనదేశము, భాష, సంప్రదాయములు, మతము, ఆదర్శములు, మొదలగువాని కనుగుణముగ వాఙ్మయము పెంపొంద వలసి యున్నది. అన్యదేశీయకవుల రచనలను బూర్తిగఁ ననుకరించుట మన భాషలకుఁగాని దేశమునకుఁగాని యభ్యుదయకరము గాదు.

ఇఁక భాషావిషయమునఁ గొందఱు కవులు ద్రొక్కుచున్న మార్గములును దుర్గమములై యున్నవి. మాతృభాషయగు సంస్కృతభాషపైనను, ప్రబంధకవుల మార్గముపైనను ననాదరణము కలుగుటచే నిట్టిమార్పులు

ఘటిల్లుచున్నవి. పూర్వకవులధోరణియు శాస్త్రములును వలదనువా రగుటచే వీరిరచనలు నిరంకుశములై దారియుఁ దెన్నును లేక యున్నవి. శైలిమాటయటుండనిండు. వీ రుపయోగించెడి భాష వ్యక్తులనుబట్టి మా ర్పునొందుచు వివిధమార్గములఁ బోవుచున్నది. అట్టిభాషయందుఁ గావ్య ముల రచించి తాము వ్యావహారికభాష నుపయోగించితి మని వీరు సంత సించుచున్నారు. భాష కాలానుగుణముగ మార్పునొందదని పరిష దుద్దేశము గాదు. కాని ప్రతియుగమునను దత్తదనుగుణములగు మార్పు లను బొందినను, ఒకయుగమున నొకరీతిగ నడచుటయే భాషాలక్షణము. మే ముపయోగించునది వ్యావహారికభాష; 'అందులకు నియమము లావ శ్యకములు గావ'నువాదమును సహృదయు లంగీకరింపఁజాలరు. ఇటీవల నీ వ్యావహారికరచనకుఁగూడ ముందంజవేయుచు నొక నూతనకవిత్వము బయలుదేఱినది. అది (Surrealism) అని కొందఱు వచించియున్నారు. అందు పాశ్చాత్యవిద్యాప్రవీణులగు విద్యాధికులు సంభాషణమొనర్చు రీతిని, ఆంధ్రద్రవిడ తురుష్కాదిపదముల నిష్టమువచ్చినరీతి నుపయో గించి పద్యపాదములను బూర్తిచేయుచున్నారు. ఇందు గల ప్రయోజ నము, వైలక్షణ్యము, వారికే యెఱుక. భాషలభివృద్ధిఁగాంచుటలో నన్య భాషాపదముల నవసరమైన తావులఁ గైకొనుట భాషాలక్షణములలో నొకటియే. కాని యట్టి పదములు చాలఁ దక్కువగ నుండును.

ఈనవీనకవులు తెచ్చిపెట్టిన మా ర్పట్టిదికాదు. తమభాషపై నుండు ననాదరణమువలననో, విద్యాలయముల నేఁటి విద్యావిధానమునఁ గలి గిన సాంకర్యమువలననో, స్వచ్ఛముగఁ దమభాషల నుపయోగింపఁ జాలక యిట్టి పద్ధతులకు దిగుట కడుంగడు శోచనీయము. ఇట్టి రచనలు భాషాసాంకర్యముచే వినుటకును జదువుటకును గఠోరములై యున్నవి. ఈ వినూత్నపద్ధతులను వదలి కవులు భాషాభ్యుదయమునకై పాటుపడి ధన్యులగుదురు గాక. కవిత్వవిషయమునఁ బూర్వకవియైన సూరనార్యుని

పలుకుల నాధునిక కవివతంసు లీయుగమునఁగూడ నాదర్శప్రాయములుగఁ గైకొనఁదగునవి మాయాశయము.

సీ. శబ్దసంస్కారమెచ్చటను జాఱఁగనీక
పదమైత్రి యర్థసంపదలఁబొదలఁ
దలఁపెల్ల నక్లిష్టతనుఁ బ్రదీపితముగాఁ
బునరుక్తి దోషంబు పొంతఁబోక
యాకాంక్షితస్ఫూర్తి యాచరించుచును శా
ఖాచంక్రమ క్రియఁగడవఁ జనక
ప్రకృతార్థభావంబు పాదుకో నడుకుచు
నుపపత్తియెందు సతూర్జితముగ
తే. నొకటఁ బూర్వోత్తర విరోధ మొందకుండ
దత్తదవయవ వాక్యతాత్పర్యభేద
ములు మహాకావ్య తాత్పర్యమునకు నొనరఁ
బలుక నేర్చుట బహుతపఃఫలముగాదె.

నేటి విమర్శక ప్రపంచమును గూర్చియుఁ గొన్ని విషయములు తెలుపవలసియున్నది. కేవలము వ్యక్తిగతదూషణములతోడను, దోషైక దృష్టితోడను, విమర్శకులు కొందఱు వ్యాసముల రచించుచున్నారు. అందలి దూషణభూషణ వాక్యములకు వీరి యాగ్రహానుగ్రహములే కారణమగుచున్నవి. కొందఱు పరస్పరస్తుతిసంఘములుగ నేర్పడి (Mutual admiration societies) మిగిలినవారిని దమతీవ్ర విమర్శనానలమున దహించుచున్నారు. మఱికొంద అల్పవిషయములఁ జర్చించి తమయమూల్యమగు పాండిత్యమును వ్యర్థమొనర్చుచున్నారు. అహమహమికతో రచింపఁబడు నిట్టి విమర్శవాఙ్మయ మంతరించి సద్విమర్శలు రచింపఁబడవలసియున్నవి. సంకుచితములగు భావములతో రచింపఁబడు విమర్శనవ్యాసములవలనఁ జాల ననర్థము వాటిల్లును. విమర్శకులు సహృదయులై గుణదోషవిమర్శనకుఁ గడఁగినచో నది వాఙ్మయాభివృద్ధికిఁ దోడ్పడఁగలదు.

బాలవ్యాకరణగుప్తార్థప్రకాశికావిమర్శనము.

దర్భా సర్వేశ్వరశాస్త్రి.

సూ. కర్మాదులకుం బ్రాధాన్యవివక్షయందు ధాతుజవిశేషణంబులు కర్తతోడం బోలె వానితోడ సమసించును. బాల. సమాస. 26.

ఈ సూత్ర మసమర్థసమాసానుగ్రాహకము. ఉదా:—రాముఁడు రావణుని సంహరించిన చాపము, రాముఁడు నివసించినవనము, మొ. ఇట 'సంహరించిన' అనునది భూతకాల క్రియావాచి ధాతు విహిత కర్త్రర్థ నవర్ణకాంతము గాన కర్తయగు రామునితో నభేదసంబంధముతో నన్వయించుటంబట్టి రాముఁడు అనుదానితో సమసించి, చాపముచే రావణుని సంహరించిన రాముఁడు అనుట న్యాయము. ఇట్లుండఁగా నసమర్థమగు చాపముతో సమసించుటచేత నిది యసమర్థసమాసము. దీనికి సాధుత్వ మీసూత్రము బోధించుచున్నది. నివసించిన వనము అందు అను ప్రక్రియావాక్యమున సమాససంజ్ఞ వచ్చి అందువిభక్తిలోపము రాఁగా నివసించినవనము అయి ప్రత్యయార్థఃప్రధానం ప్రకృత్యర్థోప్రధానమ్మని యున్నను ఇట అందువిభక్త్యర్థమునకు విశేషణత్వమును అధికరణభూతవనమునకు విశేష్యత్వ (ప్రాధాన్య) మును వివక్షింపఁగా రామకర్తృకనివసనక్రియా (పరంపరా) ధికరణభూతవనము అని బోధము కలిగి పిమ్మట నివసించినవనశబ్దమునకు తదన్వయినిరూపితవిభక్తి వచ్చును. కర్తతోడంబోలె అని సాదృశ్యము కర్తృవాచకముతో ధాతుజవిశేషణంబులకు సామర్థ్యప్రసిద్ధి సూచింపఁబడియె. మఱియు నీసాదృశ్యమువలనఁ గర్తృవాచకముతో సామర్థ్యమున్నపుడే కారకాంతర వాచకములతో నీయసమర్థసమాసమునకు సాధుత్వము సూచింపఁబడినది. (రామునిచే రావణుఁడు చంపఁబడిన చాపము; మృత్యువుచే దలవట్టి యీడ్వఁబడినవాఁడు వోలె మొదలగువాని సాధుత్వాసాధుత్వములనుగూర్చి మిక్కిలి విమర్శింపఁదగియున్నను గ్రంథవిస్తరభీతిచే బ్రస్తుతము విరమించితిని.)

ఇట గుప్తార్థప్రకాశికామతము విమర్శింపఁదగియున్నది. అందు "కర్త ముఖ్యముగా నెఱవేర్చునట్టి వ్యాపారంబు కర్మాది కారకంబులపై నారోపింపఁబడినచో ధాతుజవిశేషణంబులు కర్తకుంబలె కర్మాది కారకంబులకును విశేషణం బగునని యర్థము. ఉదా:-రాముఁడు రక్షించిన భృత్యుఁడు. ఇట ధాత్వర్థంబైన రక్షించుట రామునిచే ముఖ్యముగా నెఱవేర్పందగ్గది. అయిననట్టి రామనిష్ఠమైన రక్షణ భృత్యునిపై నారోపింపఁబడినది. కావున భృత్యుని రక్షించిన రాముఁడు అన్నవాక్యంబున రక్షించిన అనునది రామునకుంబలె రాముఁడు రక్షించిన భృత్యుఁడు అను ప్రకృతవాక్యములోఁ గూడ రక్షించిన అనునది భృత్యునకు విశేషణంబయ్యెను. ఈ వాక్యంబున రాముఁడు కర్తయును, భృత్యుఁడు కర్మంబును గావున ఇయ్యది కర్తృవ్యాపారంబు. (కర్మంబు) పై నారోపించినందుల కుదాహరణము......సంస్కృత వ్యాకరణమునందుఁగూడఁ గర్తృవ్యాపారంబు కర్మాదికారకంబుపై నారోపించుట గలదు. కాని తెనుఁగుభాష రాముఁడు రక్షించిన భృత్యుఁడిత్యాది వాక్యంబులలో రక్షించిన అనుదానికి రాముఁడు భృత్యుఁడును గర్తలైనట్టులు సంస్కృతభాషయందు నేకక్రియలోఁ గర్తకును గర్మాది కారకంబునకును నన్వయము లేదు. మఱియును సంస్కృతభాషలోఁ గర్తృవ్యాపారంబు కర్మాది కారకంబులపై సంక్రమింపఁజేసినప్పుడు కర్మాదికారకంబులకు సాకర్త్రాధిక్యము భాసిల్లునట్లు స్ఫురించుచుండును. తెలుఁగునందుఁ గర్తృక్రియారోపణమువలన నట్టి ధర్మంబు స్ఫురించుటలేదు......ఇట్లు భాషాద్వయంబునఁ గొన్ని భేదములు గలవు" అని కలదు.

సూత్రంబున సమసించును అని సమాసవిధానము స్పష్టమగుచుండఁగాఁ గర్మాది కారకంబులకును విశేషణమగునని యర్థము అని అసంగతమగు విశేషణత్వమునకు విధాయకముగ సూత్రమునకు వ్యాఖ్యానముచేయుట చింత్యము.

రాముఁడు రక్షించిన భృత్యుఁడు అనుచోట రామనిష్ఠ కర్తృత్వమును భృత్యునియం దారోపింపఁగా రామునియందుఁ గర్తృత్వము లేదుగాన రాముఁడుగూడఁ గర్తగా నన్వయించుననుట చింత్యము.

ఆరోపమనఁగా ఆహార్యభ్రాంతి. ఆహార్యమనఁగా బాధకాలికేచ్ఛాజన్యము. నిష్ఫలముగ భ్రాంతిజనకేచ్ఛ కలుగుననుట సాహసము. తుదకు లాఘవాదులైనను ఫల ముండవలయును. అట్టిదేదియు నిట లేదు. కాన నీయారోపము నిష్ఫలముగఁ జేయఁబడుచున్న దనుటకూడఁ జింత్యమే. కర్తృతోడంబోలె అని సాదృశ్యప్రదర్శనముగూడ వ్యర్థమే.

శ్రీ దూసి రామమూర్తిశాస్త్రులుగారును కేవలము గుప్తార్థప్రకాశిక ననుసరించుటచే వీరి మతము విమృష్టకల్పమే. ఒక విషయమును విమర్శించెదను. "ప్రాధాన్యవివక్షం జేసి కర్తవంటి ప్రాధాన్యము సిద్ధించెడిఁగానఁ గర్మాదులు ప్రథమాంతములగుట చూపట్టెడి. ప్రథమమూలమునసే ప్రాధాన్యవివక్షయుఁ గర్తవంటి దగుటయును స్పష్టపడియెడిఁగానఁ బ్రథమ యగుట నిర్బాధము. కర్తృవ్యాపారము కర్మాదులం దారోపించుటయే కర్మాదులకైన ప్రాధాన్యవివక్షయని గ్రహింపవలయును." అని పేటికలోఁ గలదు. ఇది చింత్యము. రాముఁడు రక్షించిన భృత్యుఁడు అనుచోట భృత్యశబ్దమునకుఁ బ్రథమ కర్తవంటిప్రాధాన్యమును వివక్షించుటవలన రాలేదు. అస్తిర్భవంతిపరః అను న్యాయమున అధ్యాహృతమైన అగు ధాతువునకుఁ గర్త గాన వచ్చినది. ఇట్లు కానిచో రాముఁడు రక్షించిన భృత్యుని నేనుఁ జూచితిని. అనుచోట దూసివారి వ్యాఖ్యానముంబట్టి భృత్యశబ్దమునకుఁ గేవల ప్రథమగాని ప్రథమాద్వితీయలు పర్యాయంబునఁ గాని రావలసియుండునని తెలుఁగునది. ఈరెండు టీకలయందును ఇంకను గొన్ని దోషములుగలవు. వానిని పండితు లూహింతురుగాత. దీనికి మూలమగు కర్మాదేః కర్తృత్వం ప్రథమాచనవర్ణకశ్చ తద్వత్తాన్యత్తను శ్లోకమునకు విమర్శనముచు గ్రంథవిస్తరభీతిచే విరమించితిని. సర్వాంశమ్.

ఆదికవి.

మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి.

శ్లో. శ్రీమద్భారతభారతీవ్యతికరక్షేమంకరస్వాత్మనే
వాక్సృష్టి ప్రథమావతారపదవీ సింహాసనాధ్యాసినే
స్వాధ్యాయాధ్యయనాభిగమ్యసుమహాస్సన్మార్గ సంచారిణే
బద్ధ్నీమో౽౦జలి మచ్యుతప్రణయినే శ్రీనన్నయబ్రహ్మణే.

క. నెట్టుకొని కొలుతు నన్నయ
భట్టోపాధ్యాయ సార్వభౌముని గవితా
పట్టాభిషిక్తు భారత
ఘట్టోల్లంఘనపటిష్ఠగాఢప్రతిభున్. ౧

శా. నీవై దగ్ధ్యము కుండలీంద్రునకు వర్ణింపంగఁ గాదయ్యెఁ, దం
డ్రీ! వాణీజననీ స్తనంధయుఁడఁ గీర్తింపంగ నేనెంత? సు
శ్రీ వాలించిన యాదిసత్కవి శిరశ్చింతామణీ, న్నిన్ను, నీ
ప్రాచీనిం బ్రతిసంధ్య మాత్మ భజియింపం బాప మిత్తెంకదే? ౨

శా. ధన్యం బయ్యెఁ దెలుంగుభారతి, కృతార్థంబయ్యె నస్మద్వచో
విన్యాసంబు, పవిత్రమయ్యెఁ గవితావీథీవిటంకంబు, స
మ్మాన్యం బయ్యె సమస్తభూమి, రససంపల్లంపటోదార వా
ణీన్యంచద్భవదీయ భారతకథానిర్మాణ మర్మజ్ఞతన్. 3

శా. చాళుక్యాధిపవిష్ణువర్ధనయశస్సౌరభ్యసంపత్తి ది
క్పాళి న్నించిన నిర్మలాద్భుతతరస్వస్సింధువార్వీచికా
కేళీకల్ప భవన్మనోహరకృతిక్రీడావిలాసమ్ములన్
హాళిం దేలెఁ దెలుంగుదేశము మహాత్మా! నన్నయాబ్జాసనా! ౪

సీ. ఒకచక్కి గాంగు లాదోధనాభిరతి మి
న్నులుముట్టఁ జెలఁగి గంతులనువైవ

చోడభూపతు లొక్కచోఁ గత్తి జళిపించి
రణ మొనర్పఁగఁ గాలుద్రవ్వుచుండ
నొక్కవంకఁ గళింగయోధు లాహవభేరి
మ్రోయించి దిక్తటముల నదల్పఁ
జలము మీఱఁగఁ గదంబులు డంబుచూపి యొ
క్కొకవేళ నుద్ధృతి హుంకరింపఁ
దెలుఁగురాష్ట్రము వేఁడిమంగలము పగిది
నుడుకుచుండిననాళ్ల మహోదయుండు
విష్ణువర్ధననృపుని దీవించి రాజ
రాజు నొనరించితివి కవిరాజరాజ. ౫

ఉ. అశ్రమలీల భారతమహాబ్ధికి సేతువు నెత్తి విజ్ఞులో
కశ్రవణానురంజనముగా రచియించితి మూఁడుపర్వముల్
విశ్రుతికెక్క, నీదగుపవిత్రకవిత్వమహత్త్వముం సదా
నుశ్రవికప్రవృత్తియు జనుల్ గొనియాడఁగ శబ్దశాసనా! ౬

చ. అవిరళహోమతత్పరుఁడవై శ్రుతిసారము నభ్యసించి ధ
ర్మవిదులలోన గణ్యత నిరంతరముం గడియించి నిత్యస
త్యవిమలసద్గుణప్రతతి నార్యసభ ల్గొనియాడునట్లుగాఁ
గవివృషభా! మెలంగితివిగాదె? జగద్ధితబుద్ధిశోభివై. ౭

ఉ. గాసటబీసటే చదివి గాథలు త్రవ్వ తెలుంగువారి కా
యాసము నాఁగ 'వ్యాకరణ'మన్నది కల్పనసేసి యిచ్చి యీ
బాసకుఁ బెట్టినాఁడవు శుభంబగు గ్రాంథికభిక్ష నక్షయ
వ్యాసముగాఁగ నన్నయమహర్షి! నమస్సులివే గయికొమ్ము ప్రేముడిన్.

క. ఒక్కఁడు నియోగి వని వే
ఱొక్కఁడు వైదికుఁడవనియు నూహించిరి యే
చక్కిగలవాఁడవైనను
మ్రొక్కందగువాఁడవే ప్రపూతచరిత్రా! ౯

ఉ. వైదికధర్మనిష్ఠమగు వర్తనముం గొని యాయజూక బ
ద్ధాదరగౌరవమ్ములఁ గృతాధ్వరతంత్రుఁడవై, సమస్తలో
కాదరణీయభారతము సంభ్రమున న్వెలయించి, నీవ నీ
వైదికవంశసంభవత వారక చాటితి వేరుపాటుగన్. ౧౦

ఉ. ఒవ్వనివార లెవ్వరొ మహోత్తమమైన భవత్కవిత్వము౯
నొవ్వగనాడి "తిక్కన ఘనుండు కళావిదుఁ"డంచు మీసముల్
దువ్వినఁగాక దానికి బుధుండ వసూయ వహింతె? తెల్గులో
నెవ్వరికంటెను న్మొదట నెన్నద మాదికవీశ్వరా! నిను౯. ౧౧

గీ. దర్భలును హోమధూమసంతతులు మంత్ర
తంత్రమాహాత్మ్యములు సత్యధర్మవిధులు
బ్రాహ్మణత్వముఁ దక్క నీభారతమునఁ
గావ్యకళ శూన్యమఁట వింటె? కవివరేణ్య! ౧౨

ఉ. రిత్తకురిత్త వాదములు రేఁగెను "తిక్కనమును భట్టు పే
రిత్తఁగ వీలులే"దని యదేమన నీయెడ వైదికత్వసం
పత్తియు దక్క గావ్యకళ ఫక్కి హుళిక్కియటందు, రీమనో
వృత్తుల కాత్మ సవ్వఁగానదే మహితాత్మక! నన్నభట్టరా! ౧౩

క. భావితమతి తిక్కన యతి
పావననిజబుద్ధి నిన్ను భావించి రస
శ్రీవిభవమ్మగ భారత
భావుకరచనాభిపూర్తిఁ బరఁగించెఁగదా? ౧౪

ఉ. వాగనుశాసనప్రథిమ వర్ణనకెక్కినవాఁడ వంధ్రభా
షాగరిమంబు డంబు సరసస్థితి శాశ్వతరీతి నీమహో
ద్యోగము కల్మి నిల్పె మహిమోదయ! బిట్టు నసూయమై పుకో
భాగులు నీకు సత్కవనపద్ధతి మెచ్చక యున్న లోపమే? ౧౫

క. వైదికలౌకికశాఖా
భేదము లేనాఁడు పెచ్చుపెరిఁగిన కతన౯

వాదగ్రంథము కదు వి
ద్యాదయితా! నీతదర్థమై విలసిల్లెన్. ౧౬

క. కవిజీవితకారులు భువి
నవునది కాదనియుఁ గానిదవునని యొవిరో
హావశించినంతమాత్రన
బ్రవిమలచరితలకు భంగపా టొదవునొకో? ౧౭

చ. అలఘుచరిత్ర! తావకమహాద్భుతసద్వినుతావదాతగా
థలకుఁ గలంకు వుట్టెడుకథ ల్వరికల్పనసేసి వ్రాసి రీ
తెలుఁగున రెండుమూఁడిటిని దెల్పెదఁ దద్విధమెల్ల నీకు, మా
కలుషితశేముషీకులప్రకల్పనము న్విని నవ్వకున్నచోన్. ౧౮

ఉ. వేములవాడ భీమకవివీరుఁడు త్వన్నుపదర్శనార్థియై
రా, మది నీర్ష్యపెల్లు దనరం దదుదారకృతిద్వయంబు వ
హ్నిర్యమిమమ్ముం బొనర్చితేఁట, నంతట నాతఁడు నీకు "శబ్దచిం
తామణి" గాతమిార్థురములం గలిపె న్వన నంద్రు పండితుల్. ౧౯

క. మతిసెడి తచ్ఛాపంబున
వెతగుడిచి గతించి తనుచు విపరీతగతిం
గతచెప్పుకొందు రిది సం
గతమౌనే? రాజరాజకరుణాపాత్రా! ౨౦

సీ. ఆధర్వణోపజ్ఞమగు భారతగ్రంథ
సందర్భమును విని సైఁపలేక
దుష్కార్యకృతికినై తొడరి తత్కృతి నగ్ని
సాత్కృతి నొనరింపఁ జాఁగ, నట్టి
ఘోరపాతకమునఁ గూరు నున్మాదంబు
కతమున వెతగుందఁగంటి వనుచు
నర్థమ్ములేని లోకాపవాద మొకండు
దనరె నద్దానఁ జిత్తమ్ములోన

నదలఁబోకు మధర్వణుండ నెడి యాతఁ
డాదికవివర్య ! నీకంటె నాధునికుఁడు
తత్త్వసంగ్రహకారైకతాత్పర్యధుర్య
మతులు తెల్పిరి దీని నిమ్మాడ్కి-గాఁగ. ౨౧

క. నడినన్న పండితుఁడవై
గడియించితి రాజరాజకారుణ్యం బే
ర్పడ యోచించినచో నీకు
గడ నీకుం బోడమెననుట కల్లయగాదే ? ౨౨

గీ. *నన్నిచోడమహారాజు కన్న నీవు
వెనుకవాఁడ వటంచు దోర్వీర్యవంతు
లైన పరిశోధకులు లాగఁ బూనినపుడు
మనవి సేయుఁగ నేటికి మాయవస్థ. ౨౩

క. వాగనుశాసనబిరుదం
బేగతి లభియించె నాఁటీయుము కవితా
ప్రాగల్భ్యముకతమున నీ
కా గౌరవబిరుద మబ్బెనని యొక్కఁడనెక. ౨౪

గీ. "అన్యకృతము చింతామణి" యని ప్రసిద్ధ
పండితులు కొంద ఱేదియో వ్రాసి; రైన
నా వివాదము నిస్సారమై యహా స్త
సత్యమై భూమి నిలువక సమసిపోయె. ౨౫

క. ఆరణ్యపర్వ శేషము
నీరచనయకా రచించె నిశ్చలభక్తిన్
ధీరుం డెఱ్ఱాప్రెగ్గడ
చారుతరాత్మీయకవనచాతురి మెఱయన్. ౨౬

---

* శ్రీమానవల్లి రామకృష్ణకవిగారి నన్నిచోడ కుమారసంభవము పీఠిక చదువుఁడు!

ఆ. తిక్కశర్మ దానిఁ దెలిఁగింపకునికి కా
రణము భీతి యనుచు గొణుగుకొందు
రాజిఘనుఁడు సోమయాజి కిట్టి భయంబు
కలదనుట యథార్థకథన మగునె? ౨౭

ఉ. పాయక నీరచించుకొను భారతసంహితలోన వేడ్క నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుతోడు స్మరించినాఁడ వా
ప్యాయముతోడ నాతని సహాయము దేనఁ బరిగ్రహించి తా
తోయము సర్వమున్ గవనధూర్వహ! తెల్పు దయార్ద్రబుద్ధివై.

క. దధలకుఁ బ్రాసముగూర్చుట†
బుధవర! నీకభిమతంబె పో! యిచటి మహా
రథికులు నతిరథికులు నగు
సుధీవరుల మతము లరయఁ జోద్యంబయ్యెన్. ౨౯

శా. *'ముష్టాముష్టి' నపాణినీయపుఁ బదంబుం బాండితీప్రౌఢిమా
వష్టంభంబున దుర్నివార్యగతి యొప్పం గూర్చినావంచు నే
కష్టాత్ముండో వచించుఁగాక! యదిలోకస్తుత్యజాతీయ వా
క్సృష్టిస్రష్టకు నీకు లోపమగునోయీ! నన్నయార్యాభాసనా! 30

† కాదన కిట్టి పాటియపకారము తక్కుఁ జేకవిప్రసంబోధనఁజేసి చేసె నృప
పుంగవ....ఇది 'చోదన' యని దిద్దిరి. క. ముద మొదవ....సుధేష్ణతజ్జాలకమున....
విరాటపర్వము. క. వింధ్యాద్రివోలె నాప్రతి, విందుఁడు...ద్రోణపర్వము. మొదలగు ప్రయోగము లప్పకవి యొసఁగినాఁడు. అధునికులకు దధప్రాసనిషేధాభినివేశ మెందులకో?

*క. భీమాసురవీరుల ముష్టాముష్టిరణ చ్ఛటాచ్ఛటాశబ్దం, బద్దామంబై....
భారతము. ఆర. 3. ౩౯౫. వ. ఇది యపాణినీయము, నిరంకుశము నని కొందఱు విమర్శించిరి. అపాణినీయము కావచ్చును గాని నిరంకుశప్రయోగము గాదనియు ముగ్ధబోధాదివ్యాకరణములవలన సాధితమనియు దానిపై విమర్శనములు వెలువడినవి. శ్రీ కోరాడ రామకృష్ణయ్య, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిలుగారలు (18-12-37 సం.)

సీ. నిర్ధారకముగ నీ వర్థి 'ధారుణి' ‡యని
యున్మథ్యముగఁ గూర్చియుంటి వొకట
కఱకంఠశబ్ద మే కరణి సాధ్యము చేయ
భావించి యుపయోగపఱిచినావు
'కవిలగడ్డంబుల' గతిని వ్యాకర్తలు
పలుదెఱంగులుగాఁగఁ దెలిపినారు
'తెలునంటి' శబ్దరత్నాకరకారుండు
తెలుసలి యనె దీనితత్త్వ మేమి?
పండితాధ్యక్ష! యిట్టిసంప్రశ్నములకు
విసువుకొనకుండఁ గరుణ దయావిష్కరించి

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధములో నీప్రయోగమునుగూర్చి చర్చించిరి. శ్రీకిశాంబి రాఘవాచార్యులుగారు ఎమ్. ఏ., బి.ఎల్., ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక (అఱసం. సంచిక ౫.)లో ముష్టాముష్టిప్రయోగవిచార మొనర్చిరి. ఆ వ్యాసములు చూచిన నీ ప్రయోగవిషయము తేటతెల్లమగును. "బాహాబాహిప్రయోగమును ముష్టాముష్టివంటిదే. పూర్వపదమున కార్వమును విధింపనిచో నిది బాహాబాహి యనవలసివచ్చును." అని పైవారి వ్యాసమునఁ గలదు. బాహాబాహి, ముష్టాముష్టివంటిది కాదు. ఊకారాంత బాహూశబ్దమేగాక, ఆకారాంత బాహాశబ్దముకూడ స్త్రీలింగములోఁ గలదు. బాహాశక్తి బాహాగర్వము మున్నగు ప్రయోగములు ప్రచురితముగానున్నవి. కనుక ముష్టాముష్టికి, బాహాబాహికి సామ్యములేదు. అయినను వివర్శకులు వ్రాసినట్లు బోపదేవుఁడు, ఉభయచంద్రసూరి మొదలగువారు 'ముష్టాముష్టి'ని సాధించుటచే నిది నిరంకుశముగాదని యెఱుంగునది.

‡చ. గుణములనొప్పి బ్రాహ్మణులకుం గడు భక్తుఁడవై సమస్తధారుణి ప్రజ గూర్పఁగా విగతరోషుఁడవై సుఖముండు మింక... భార. ఆది. ౯. ౧౨౭.

ఉన్మథ్యముగానున్న ధారుణి కిది నిర్ధారకప్రయోగము. ఇట్టిదే నన్నెచోడ కుమారసంభవము. ౧౧. ౩౦౫ లో మఱియొకటి కలదు. వ్యాకరణముచే ధారిణి, అని గాని ధరణి అనిగాని సిద్ధించును. ధరుణశబ్దము మేదినీకోశములో జలార్థక మైనది యున్నదిగాని దానిచే ధారుణీరూపముకూడ నిష్పన్నమగునని శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటుకారుల యభిప్రాయము.

సముచితంబుగఁ బ్రత్యుత్తరములు చెప్పఁ
గదవె? శబ్దానుశాసనాఖ్యకమాన్య!

క. సీతల్లిదండ్రు లెవ్వరో
చేతమున కెఱుంగరాక చింతింతురు భా
షాతంత్రవిదులు, వారల
కైతయె యాదికవి పుట్టు నభివర్ణింపఁగ.

ఉ. భారత మంధ్రభాషఁ బ్రతిపర్వరసోదయమేదురంబుగాఁ
గూరుచు పెంచెఁ దెల్గుఁకవులుకల్ సరిదిద్దిన నీకృతిక్రియా
ధోరణి కిచ్చమెచ్చని బుధుండు గలఁడె మహాత్మ! నన్నమ
స్కారము స్వీకరించి కొమిడికంబగు కైత ననుగ్రహింపుమా.

సుబ్రహ్మణ్యభారతి.

కొమాండూరి శఠకోపాచార్యులు ఎం. ఏ., బి. యల్.,

సుబ్రహ్మణ్యభారతి యీశతాబ్దిలోని తమిళభాషాకవులందఱిలో ముఖ్యుఁడు, విశేషప్రతిభాయుతుఁడు. హిందీ, బంగాళీ, మరాఠీ, గుజ రాతీ, ఓఢ్రములు ప్రాకృతభాషకుఁ బరిణామములు. క్రీ. శ. 10 వ శతాబ్దివఱకుఁ బ్రాకృతభాషయే ప్రాంతీయభేదములతో నార్యావర్త మంతటిలో వ్యాపించియుండెను. అందును సంస్కృతమునను మాత్రమే గ్రంథములు వ్రాయఁబడుచుండెను. అప్పు డాంధ్రదేశమందును జాలవఱ కట్లే జరిగిన ట్లూహింపఁబడుచున్నది. ఈప్రాంతములన్నిటిలో నేఁటి వాడుక భాషలలో నిప్పుడున్న వాఙ్మయము 10 వ శతాబ్దికిఁ దరువాతనే యేర్ప డినది. దక్షిణప్రాంతమందు వాడు తమిళములోని వాఙ్మయము రెండు వేలయేండ్లక్రిందటనే ప్రారంభించినది. అప్పటి పాండ్యచేరరాజుల యా స్థానపు 'సంఘ'కవులు రచించిన 'శిలప్పదికారం, మణిమేఖలై' మున్నగు ప్రబంధకావ్యములు, తిరువళ్ళువరు రచితమగు 'తిరుక్కురల్' వంటి నీతి బోధకరచనలును జాలఁ బ్రాచీనమగు స్వతంత్రగ్రంథములు. అంతట మత బోధకై భక్తిప్రతిపాదకములు, పుణ్యక్షేత్రవర్ణనాత్మకములునగు ధా ర్మికగ్రంథములు నెన్నియో వెలువడినవి. ఇవి నేఁటికిని బవిత్రగ్రంథము లుగ భావింపఁబడుచు నాదరింపఁబడుచున్నవి. ఇవియు క్రీ. శ. 10 వ శతాబ్దికిఁ బూర్వపువే. ఈప్రాచీనసాహిత్య మంతటిలో దైవభక్తికి శాం తరసమునకుఁ బ్రాధాన్య మీయఁబడినది. తరువాత నాంధ్రవాఙ్మయము నేఁటి యార్యభాషల వాఙ్మయమును నిర్మితమగుచుండినప్పుడు, తమిళము లోను భారతరామాయణాదులు పురాణములు ననువదింపఁబడినవి; కొన్ని ప్రబంధకావ్యములు నేర్పడినవి. కాని తమిళమున కాప్రత్యేకవ్యక్తి తయుఁ బ్రాచీనసంప్రదాయమును జాలవఱకునిల్పియున్నవి. శబ్దములలో

నచ్చు తమిళపదముల వాడుక చాలహెచ్చు. దేశ్యతద్భవములనే వాడవలెనని వాదించుటయు కలదు. ఇటీవల నాంగ్లవాఙ్మయసంపర్కముతోఁ గొంత నవ్యదృష్టి యేర్పడినది.

ఈశతాబ్దిలో ఇద్దఱు విద్వాంసులు తమరచనలచేతఁ దమిళ వాఙ్మయమునందు గొప్పపరిణామముఁ గల్గించినారు. వీరిలోఁ బెద్దవాఁడగు శ్రీ. యు. వి. స్వామినాథయ్యరు పూర్వపుఁ దమిళగ్రంథములను శిథిలమగు తాళపత్త్రములనుండి పునరుద్ధరించి శ్రద్ధతోఁ బరిశోధించి, ఆధునిక విమర్శపద్ధతిని టీకలను వ్యాఖ్యానమును వ్రాసి ముద్రింపఁ జేసినారు; మధ్యకాలపుఁ దమిళకావ్యములఁ గూర్చియుఁ జక్కని విమర్శలఁ జేసినారు; కొందఱు మహాకవుల జీవితచరిత్రలఁగూడ వ్రాసి, (87 సం॥ల వయస్సున) ఈసంవత్సరము ఏప్రిలు నెలలో మరణించినారు; రెండవవాఁడు సుబ్రహ్మణ్యభారతియే.

ఈసుబ్రహ్మణ్యము తమిళనాడు నైఋతిప్రాంతపు తిరునల్వేలి జిల్లాలోని జమీందారీ గ్రామమగు 'ఎట్టియాపురము'లో 1882 సం॥ర నవంబరు నెలలో జనించెను. ఈయనతల్లి రూపవతి, సుగుణరాశి; ఆమె యీతనియయిదవయేటనే కాలధర్మమొందెను. తండ్రియగు చిన్నస్వామి అయ్యరు మాతృబాధ్యతఁగూడవహించి, ఆబాలు నెట్లో పెంచెను. చిన్నస్వామయ్యరు ఎట్టియాపురం జమీందారీలో నుద్యోగిగ నుండెను. ఆయన ధీమంతుఁడు, చతురుఁడు నగు వ్యవహర్త. ఆయన తన ప్రాంతీయులకు మార్గదర్శకముగ మొదటి దూదిమిల్లును స్థాపించి నడిపెను. అప్పటి యెట్టియాపురం జమీందారు విద్వాంసుల నాదరించుచుండెను. చిన్నస్వామయ్యరు స్వయముగఁ దమిళమున విద్వాంసుఁడగుటయే గాక, అక్కడి విద్వాంసులతోఁ దనయింటఁ దఱుచు పండితగోష్ఠి సాగించుచుండెను. సుబ్రహ్మణ్య మట్టివిద్యాగోష్ఠి మధ్యను బెరిగెను. అక్కడి స్కూలులోనిఁ చదువు సుబ్రహ్మణ్యమున కుపయోగింపలేదు. ఈనాటి ప్రభుత్వముచే నియమితమగు పాఠశాలలపద్ధతిలోని లోపము లందఱికిని

తెలిసినదియే. సుబ్రహ్మణ్యము శైశవమునందే తండ్రియొద్ద కురల్, కంబ రామాయణం ఇత్యాదులఁ జదివి మాతృభాషయందుఁ దీవ్రాభిరుచిని జ్ఞానమును సంపాదించెను. కాని, కాళిదాసు గాథవలె, సుబ్రహ్మణ్యము చరిత్రమును, నభ్యాసశ్రమకన్న, నతఁడు వాగ్దేవి కరుణచేఁగల్గు సహజ ప్రతిభవల్లనే స్వతంత్రకృషితో మహాకవి యయినట్లు తెల్పుచున్నది. బాల్యమందే యతని కుండిన యద్భుతప్రజ్ఞను గూర్చి యనేకగాథలు కలవు. తండ్రియొద్దకువచ్చువిద్వాంసులు చేయుప్రసంగములతడు శ్రద్ధతో వినుచు రవీంద్రునివలెఁ జిన్నతనమునుండియు గీతముల వ్రాయుచుండెను. ఏడేండ్ల వయస్సునుండి, అతఁడు తమిళమునఁ జక్కనిపద్యకావ్యముల వ్రాయఁ దొడఁగెనఁట. 8,9 సం॥ల వయస్సునుండి పండితగోష్ఠిలోను కవిసమావేశ ములలోను బాల్గొనుచు, ఆశుకవిత్వముఁ జెప్పుచుండెను. ఆంధ్రదేశము లోవలెఁ దమిళప్రాంతములలోను పాదపూరణముద్వారా కవులఁ బరీక్షిం చుపద్ధతి యప్పుడు వ్యాపించియుండెను. ఈకవికిశోరమున కంత ఖ్యాతి వచ్చుట కోర్వని కొందఱు పెద్దపండితు లాతనిఁ బరాభవింపఁ దలఁచి, చాలఁగ్లిష్టమగు సమస్యల నంత్యపాదముగ నిచ్చి యతని నగ్నిపరీక్షఁ జేయుచుండిరఁట. సభలో నందఱిలోఁ జిన్నవాఁడైనను సుబ్రహ్మణ్య మేమి యు జంకక, వెంటనే యద్భుతయుక్తితో మొదటి మూఁడుపాదములు నాశువుగఁ జెప్పి పూర్తిచేయుచు, పరీక్షకులనే చకితులుగఁ జేసెను. ఈ బాలకవి కీర్తి తమిళజిల్లా లంతటను వెంటనే వ్యాపించెను.

ఆవయస్సున నట్టి యద్భుతప్రజ్ఞ యుండుట లోకోత్తరము. కనుక నాతనిఁగూర్చిన వదంతులు విశ్వసనీయము కావని సందేహించి, అటవము లో నప్పటి గొప్పవిద్వాంసులు కవులు నొక మహాసభఁ జేసి, సుబ్రహ్మ ణ్యమునక్కడకు రప్పించి వివిధరీతుల నతని ప్రజ్ఞాపాండిత్యములఁ బరీ క్షించిరఁట. అట్టి శతవిధపరీక్షలలో నతని సమయస్ఫూర్తికి భావోన్నతికిఁ గవిత్వధాటికి ఫలితముగ వారిసందేహములు వీడుటయేగాక, ఆనందము తోపాటు వారికతనిపైన గాఢగౌరవమును గల్గినది. మూర్తీభవించిన సర

స్ఫూర్తివలెఁ దోఁచు నాతని కావిద్వత్సభవా రాసభలోనే 'భారతి' యను
బిరుద మొసఁగిరి. అప్పటి కాయనవయస్సు 11 వత్సరములు. అంతటినుండి
యతని మొదటిపేరు మఱుఁగుపడి 'భారతి' యను పేరే యందఱి వాడుక
లోనున్నది. ఆయన తిరునల్వేలిలోని 'హిందూకళాశాలలో 3 మొదలు
5 వ ఫారమువఱకుఁ జదివెను. ఇంతలో బాల్యమందే యాయనకు వివా
హముజరిగినది. మఱుసాలునఁ దనతండ్రి మరణించెను. అప్పటినుండి భారతి
కార్థికకష్టముగల్గి సంసార బాధ్యత తనపైఁ బడినది. 1901 లోఁ దన మేన
త్తకు తోడుగఁ గాశీక్షేత్రమున కేఁగి, ఆయన అలహాబాదు విశ్వవిద్యాలయ
ప్రవేశపరీక్షలో మొదటి తరగతిలో నుత్తీర్ణుఁడై స్వస్థలముఁ జేరెను; తిరు
నల్వేలిలోని కళాశాలలో మరలఁ జదువఁబూనినను నార్థిక బాధవలన
నాయన జీవనోపాధికై శ్రమపడసాఁగెను. ఎట్టియాపురపు యువరాజునకు
తమిళ బోధకుఁడుగఁ గొలఁదికాలము గడపెను. తన గీతముల రచనవలన
ఖ్యాతి హెచ్చినను, ద్రవ్యలాభము లేకుండెను. అప్పటికింకను విద్యా
వంతులకు మాతృభాషాదర మేర్పడలేదు. తమరచనలద్వారానే కొంద
ఱాంగ్ల లేఖకులు లక్షాధికారులయినారు. కాని, ఇప్పటికి నీదేశములో
సాహిత్యసేవతోనే జీవికయు నేర్పడుట యరుదు. అంతట 1904 లో
సుబ్రహ్మణ్యభారతి స్వస్థలమునువీడి, మదురఁ జేరి, అక్కడి సేతుపతిహై
స్కూలులో మూఁడు నెలలు తమిళపండితుఁడుగనుండి, తరువాత మద్రా
సుఁ జేరెను. కాని యక్కడ తగుజీతమువచ్చు నుద్యోగము దొఱకలేదు.

అప్పుడు చెన్నపురిలోఁ బ్రసిద్ధ దేశభక్తుఁడగు జి. సుబ్రహ్మణ్య
అయ్యరు నడుపు 'స్వదేశమిత్రన్' అను తమిళ వార్తాపత్రికకు సహాయ
సంపాదకుఁడై, భారతి తన రచనల నాపత్రికద్వారా ప్రచురింపఁదొడఁ
గెను. పిమ్మట కొందఱి సలహాపైన దానిని విడిచి, 'బాలభారతం, ఇండి
యా' మున్నగు సామయిక పత్రికలను తానే స్థాపించి సంపాదకుఁడై నడి
పెను. ఇందువలనఁ గొంత ప్రసిద్ధియు, తనరచనల కాప్రాంతమంతటను
విశేష ప్రచారమును గల్గెను.

ఇంతలో, అప్పటి రాజకీయరంగము తీవ్రరూపముఁ దాల్చినది. 1905 లో 'వంగభంగము' ను, 1906 లో దాదాభాయి నౌరోజి యధ్యక్షతను కలకత్తా కాంగ్రెసును జరిగెను. పాలు మున్నగు జాతీయ వాదు లీప్రాంతమందు 1907 లో గట్టి ప్రచారము చేసిరి. విద్యావంతులు కొందఱు జాతీయభావపూరితులైరి. దక్షిణమున స్వదేశీనౌకావరిశ్రమ ఇత్యాదు లేర్పడినవి. అందువలన బ్రిటిషుసంఘముతో పోటీ వచ్చెను. స్వదేశ యుద్యమము బ్రిటిషు వస్తు బహిష్కారస్వరూపమెత్తినది. ప్రభుత్వమువారు 1908 లో జాతీయవాదులపైఁ దీవ్రనిరోధము సాఁగించిరి. తూత్తుకుడిలోని స్వదేశనౌకాసంఘపు నాయకుఁడగు శ్రీ చిదంబరం పిళ్ళె మున్నగువా రరెస్టు చేయఁబడి జెయిలులో నుంచఁబడిరి. భారతి పత్రికా సంపాదకుఁడుగ పిళ్ళే మున్నగు జాతీయోద్యమ నాయకులను సమర్థించుచు దేశభక్తిని ప్రేరేపించుచు వ్యాసములను గీతములను బ్రచురించెను. అపుడు కొందఱు పత్రికాసంపాదకులపైనను గూడ సర్కారువారు చర్యల జరిపిరి. అప్పటి ఆంధ్ర'స్వరాజ్య' సంపాదకుఁడగు హరిసర్వోత్తమరావుగారు శిక్షింపఁబడిరి. ఇట్లే 'కర్మవీర' అను నాంగ్లపత్రికలోఁ బ్రచురించిన రాజకీయవ్యాసమున కరవింద ఘోషుగారి పైన వారంటు జారీయయినది. అప్పుఁడరవిందుఁడు హఠాత్తుగ పుదుచ్చేరి (ఫ్రెంచిరాజ్యము) చేరి, ఆశ్రమ మేర్పఱుచుకొని యప్పటినుండి యందే ధార్మికపరిశ్రమ చేయుచున్నాఁడు. ఆసమయమందే,భారతివ్రాఁత లుద్రేకజనకములని యతనిపైన మద్రాసుప్రభుత్వము చర్యజరుపుయత్నములో నున్నట్లొక కబురువచ్చెను. అంతట భారతి మద్రాసు వదలి(1908డిసెంబరు) పుదుచ్చేరిచేరి, పదేండ్లకాల మక్కడనే యుండిపోయెను; పుదుచ్చేరినుండి యతఁడు పత్రికలకు వ్రాయుటేగాక, కొన్ని కావ్యగ్రంథములఁగూడ రచించెను. కాని, అతనికి యువకోత్సాహముపోయి, తాత్త్వికధోరణి యాధ్యాత్మిక దృక్పథమును హెచ్చినట్లారచనలవలన స్పష్టమగును.

మిత్రులలోఁ జాలమంది యప్పుడు భారతిని మఱచిరి; ఆయన కార్థికకష్టములు హెచ్చినవి. సరస్వతీప్రసాదమేగాని లక్ష్మీప్రసాదము పోయినది. ఆరోగ్యము చెడినది. స్నేహితులతో సంపర్కమును స్వేచ్ఛావిహారమును లేక, ఆధివ్యాధులవలన భారతి వికలుఁడాయెను. ఆయన మొదటినుండియు దేహపరిశ్రమవిషయమున శ్రద్ధ వహించలేదు. తుదకు వ్యాకులతతో భారతి 1918 సం॥రంలో బయటకువచ్చి, తిరునల్వేలి జిల్లాలో కొంతకాల ముండెను; తరువాత మిత్రులాయనను మద్రాసునకు రప్పింపఁగా, 1920 సం॥లో శ్రీరంగస్వామి అయ్యంగారి యాజమాన్యమునకు వచ్చిన 'స్వదేశమిత్రన్' పత్రికకు మరలసహాయసంపాదకుఁడుగ నేర్పడి, వ్యాసములను గథలనువ్రాయుచుండెను. ఇంతలో నారోగ్యము క్రమముగ క్షీణింపఁగా, 11-9-1921 తేదీని భారతి తిరువల్లిక్కేణిలో కాలధర్మ మొందెను.

భారతి సృజించిన సాహిత్యము నిప్పుడు సూక్ష్మముగ గమనింతము. ఆయన వివిధరచనల వ్రాసెను. ఆయన పద్యకావ్యములన్నిటిలో ముఖ్యము 'పాంచాలీశపథము'. ఇది రెండుభాగములుగల మహాకావ్యము; కథావస్తువు మహాభారతములోనిదని దీనిపేరులోనే సూచితమగునది. పాండవుల యుత్తమగుణములు, దుర్యోధనునకు పాండవుల సౌఖ్యవార్తవలన నసూయజనించుట, విదురదౌత్యము, సభారంగమున జూదమాడుట, పాండవుల వివశత, అన్నదమ్ముల స్వభావభేదము, ద్రౌపది సభకు రప్పింపఁబడి, తనకు న్యాయము నిప్పింపుమని సభలో వాదించి యాక్రోశించి తుదకు శ్రీకృష్ణుని బ్రార్థించుటయుఁ జాల మనోహరముగ రసపుష్టితో నీగ్రంథమున వర్ణింపఁబడినవి.

ఈ మహాకావ్యములో నాలంకారికపద్ధతిని నదీపురసూర్యాస్తాదుల వర్ణనము చేయఁబడినది. విషయమందఱికిని తెలిసినదయినను స్వతంత్రగ్రంథమువలెఁ గథావస్తువు పాత్రలస్వరూపస్వభావములు సుందరముగఁ జిత్రింపఁబడినవి. శైలి కఠినపాకము గాక సామాన్యజనులకును

దెలియునట్లు మృదుమధురముగ వ్రాయఁబడినది. భారతి కొన్ని ఖండ
కావ్యములఁగూడ రచించెను. వీనిలో 'కుయిల్' అనునది యొక స్వప్న
కథను వివరించు శృంగారరసకావ్యము, 'నిలావుమ్ వాన్మీనుమ్ కాత్తుమ్'
'వెణ్ణిలా' అను శాంతప్రధానమగు ప్రకృతివర్ణనగ్రంథములును ముఖ్య
ములే. ఇవి యన్నియు మనోభావములఁ జిత్రించుటలోఁ బ్రాధాన్యము
గలవి.

ఈయన కొన్ని విమర్శప్రధానమగు గ్రంథములఁ గూడ రచిం
చెను. అందు భగవద్గీతను వేదమునుగూర్చి వ్రాసినవి ప్రధానములు.
గీతలోని మహత్త్వమును హిందూధర్మగ్రంథములలో దాని ప్రశస్తతను
భారతి చక్కఁగా వివరించెను. భగవద్గీత జ్ఞానయోగప్రతిపాదకమే యని
కొందఱు, కర్మప్రధానమని యితరులు, భక్తిప్రబోధకమే యని మఱియొక
పక్షమువారును వాదింతురుగదా. ఇందే వాదమును సరికాదనియు, అది
జ్ఞానకర్మభక్తుల సముచ్చయ బోధకమగు మోక్షశాస్త్రమని భారతి
చక్కఁగా నీతమిళగ్రంథములో నిరూపించెను. శాంకరి వాఖ్యానముపై
నాధారపడక, స్వతంత్రగ్రంథముగనే దీనిని రచించెను. పతంజలి రచిత
మగు యోగశాస్త్రములోని సమాధిభాగము నీయన యనువదించి,
దానికి తమిళములో విపులమగు టిప్పణి వ్రాసెను.

'వేద ఋషిగళిన్ కవిత్తై' అను గ్రంథమును ప్రశంసనీయము.
వేదమందు ముఖ్యముగా ఋగ్వేదసంహితలోను, కొన్ని యుపనిషత్తుల
లోను చిత్రవిచిత్రమగు గాథలు, దేవవర్ణనలు గలవు. అగ్ని, మిత్ర,
యమాది దేవతలు ప్రకృతిదేవతలు గనుక వేదఋషులు ప్రకృతి పూజ
కులే యని స్థూలదృష్టిని గొందఱు భావించిరి. కాని నిజముగఁ బ్రకృతి
యంతయు నీశ్వరదేహమే గనుక నీయన్ని దేవతల కంతర్యామి యగు నీ
శ్వరుని సేవించుటయే వేదఋషుల యుద్దేశమని భారతి సహేతుకముగ
నిరూపించెను. ఇట్లే యూయూగాథల యంతరర్థమును గూడ వివరించి

ఋక్సంహితలోను దాత్త్వికమగు నున్నతభావములు గలవనిచెప్పి దాని యాధ్యాత్మికఘనత నతఁడు విశదపఱిచెను.

భారతి రచనలన్నిటిలో నెక్కువ విరివియైనవి గీతములు. ఈగీతములు తమిళదేశీయు లందఱి గృహములలోను, సభలన్నిటిలోను సాధారణముగఁ బాడఁబడుచు విశేషవ్యాప్తినొంది యున్నవి. సంగీతసాహిత్యముల రెంటిలోను భారతి యద్భుతప్రజ్ఞగలవాఁడు. అతని గీతముల భావ మున్నతమగుటయేగాక శ్రావ్యతయు విశిష్టమయినది. ఇట్టిగీతముల నతఁడు వేలకొలఁదిగ రచించెను. మన యాంధ్రములోను రంజకమగు గీతముల నెందఱో రచించినారు. కాని, ప్రాచీన ద్రావిడ గ్రంథముల లోవలె భారతి గీతములలో మాధుర్యముతోపాటు నున్నతాదర్శమును సంఘక్షేమ పరత్వావేశమును ప్రధానముగఁ బొడఁచూపుచుండును. ఆయన గీతములలో నైతికోద్దేశము నుండును. సత్యశివసుందరభావముల సమన్వయము భారతికవిత్వవిశిష్టతకు సూచకము.

ఈగీతములలోఁ గొన్ని రాజకీయములు. ఇవి జాతీయభావమును దేశభక్తిని బెంపొందించును. సామాన్యజనులలోను దేశాభిమానము వ్యాపించుటకీ గీతము లెంతయో తోడ్పడినవి. భారతదేశపు ఘనతను సర్వసంపూర్ణతను మనప్రాచీనుల మహత్త్వమును దేశమాతఋణమును దీర్చుకొను బాధ్యతను నిరూపించుచు భారతి తనగీతములద్వారా సంఘములో నుత్సాహమును జనింపఁజేసి ప్రబోధముగల్గించెను. వీనిపైఁ బ్రజాభిమానము దినదినమును హెచ్చుచున్నది గాని తగ్గుటలేదు. ప్రేమచంద్, బంకిం, రవీంద్రులవలె భారతియు గొప్ప జాతీయవాది యగుట సహజమే. సాహిత్యముయొక్క ముఖ్యోద్దేశ్యము వినోదమును మనోవికాసమును, విషయజ్ఞానమును జనింపఁజేయుటయేకాదు, సంఘలోపములను బోఁగొట్టి పునర్నిర్మాణమునకుఁ బూనుకొని యందులకై రచనలు చేయువారే ప్రజాక్షేమకరులగు మహాకవు లగుదురు. (వాల్మీకి కాళిదాసులు నిట్టి జాతీయకవులే.) ముఖ్యముగఁ బరాధీనదేశములో

సంఘోన్నతికిముందు జాతీయస్వాతంత్ర్య మేర్పడుట యవసరము. కనుక సంఘక్షేమమునకు యత్నించు నీమహాకవులు జాతీయ జీవితము నుద్ధరించి పునర్నిర్మాణమునకు సాధకములగు రచనలఁజేయవలసివచ్చెను. భారతీ యైక్యమును స్థాపించుటకు, స్త్రీలయున్నతిని సర్వజాతిసమత్వమును బోధించుటకుఁగూడ భారతి చాల గీతముల వ్రాసెను. కాని, స్వాతంత్ర్యపు ఘనతను, అవశ్యకతను యువకులకు బోధించు గీతములే యెక్కువ ప్రసిద్ధమయి విశేషప్రచారముఁ గాంచినవి. వానిశైలి యీ క్రిందిపద్యములవలనఁ దెలియును.

'విణ్ణిలిరవితనై విట్టువిట్టెవరుంపోయ్, మిన్మినిగొల్వారో
కణ్ణిలుమినియ సుతంత్రం పోనపిన్, కైకట్టి పిఴైప్పారో'
(=మిన్నున శోభించు రవిని వదలి యెవరైన మిణుగురును కొల్తురే, కండ్లయెదుట స్వతంత్రత పోఁగా చేతులఁగట్టుక జీవింతురే!)
'మణ్ణిలిన్బంగళై విరుం బిచ్చుతంతిరత్తిల్ మాణ్బినైయిఴప్పారో?
కణ్ణిరండుంవిట్రు చిత్తిరం వాంగినాల్ కైకొట్టి శిరియారో?
(సుతంత్రప్పెరుమై)

(=మంటిఁబోలు భౌతికరుచులమఱఁగి స్వాతంత్ర్యపు ఘనతను వదలుదురా? రెండుకండ్ల నమ్మి, అందులకు బదులుగ చిత్తరువును దీసికొన్న, చప్పట్లుకొట్టి నవ్వరా?)

భారతి భక్తిపూరితములగు ధార్మికగీతములఁగూడఁ జాలరచించెను. 'నాలాయిరం' మొదలగు ద్రవిడవేదాదుల ననుసరించి, వీనిలోఁ జాలవఆకు 'కణ్ణన్'(అనఁగా శ్రీకృష్ణమూర్తి)దివ్యలీలాసమునకుఁబ్రాధాన్యమీయఁబడినది. కొన్నిచోట్ల బాల్యలీలలు, పిమ్మట నాయకుఁడు, ఆచార్యుఁడు, రక్షకుఁడు, ఇట్లు వివిధభావనలు గలవు. (ఉ. "మనసారథి, మనసచివుఁడు, మన దైవము, మనగురుండు, మనబాంధవుఁడున్, మన విభుఁడు,గురుఁడు, దేవర......"భాగవతము) ఇట్లు వివిధావస్థలలో జీవపరమాత్మల సంబంధము వేర్వేఱుగవర్ణింపఁబడి,పాఠకులకు నుద్బోధకముగనున్నది. ఇంద

కొన్నిటిని జయదేవాదులవలె శృంగారభూయిష్ఠముగ రచించినను, కేవలము పరమార్థద్యోతకముగ వేదాంతార్థములోనే, రచించినవియుఁ గలవు. తరువాత, అనఁగా పుదుచ్చేరివాసములో రచితమగు గీతములఁ బట్టి, అక్కడి యస్వాభావికమగు నిరోధజీవితముచేఁ గవి కేర్పడిన మనఃపరిణామము సూచితమయినది. ప్రేమప్రధానమగు వైదికమతమునుండి మాఱిభయభక్తియుతమగుశక్తిపూజను శ్లాఘించుటఁబట్టియాకాలమందీతనికిశాక్తమతమందు మనస్సులగ్నమయినట్లు సూచితమగును. కాని కొన్ని పద్యములు వేదాంతప్రధానములును గలవు. 'మాయయై పయిత్తల్, జీవన్ముక్తి' ఇత్యాదులీజాతివి. భయమను భూతమును అసత్యమను సర్పమును సంహరించుట నిజమైన జయమని యతఁడు వివరించెను.† విశ్వమందలి జీవజాతులలోకే ప్రాణికుటుంబమునకుఁ జెందినవి కనుక జనులకు భూతదయ యావశ్యకమనియుఁ జాలచోట్ల నీకవి హెచ్చరించినాఁడు.* ఇప్పటి యాంధ్రవాఙ్మయములోవలె కేవలము సాహిత్యప్రభావము గల గీతములఁగూడ భారతి రచించెను. ఇవి వివిధాంశముల వర్ణించునవి.

'తమిళ్, మాజినీ, విడుదలై, పుదియరుషియా, భూపేందిరవిజయమ్, సుతంత్రపేరుమై, సూర్యదర్శనం, తమిళ్‌త్తాయి, వెణ్ణిలా' ఇత్యాదులు, అందలి కవిత్వశైలికి రమ్యతకు తమిళనాడు నందంతటను ప్రసిద్ధికెక్కినవి. కాని, వీనిలోను జనులకుఁ బ్రబోధమొనర్చు నావేశము గోచరించునని పాఠకులు గమనింపఁగలరు.

భారతి తమిళవచనవాఙ్మయములోఁ గ్రొత్తశైలి నేర్పఱిచెను. తానుగొప్పవిద్వాంసుఁడైనను జాల సులభమగు రమ్యశైలిలోనే సుబో

† "భయమెన్నుమ్ పేయ్తనై యడిత్తోమ్—పొయ్మ్మైప్పాంబై పిళందువుయిరై క్కుడిత్తోమ్" (జయభేరికై.)

* కాక్కైక్కురువి యెంగళ్ జాతి— నీళ్
కడలుమ్ మలైయుమ్ ఎంగళ్ కూట్టమ్,
నోక్కుందిశై యెల్లాం నామన్రి వేఱిల్లై
నోక్కనోక్క కళియాట్టమ్. (")

థకముగ వ్రాయుచుండెను; అట్లని పటుత్వము పోలేదు. కొన్నిపురాణ గాథలు, ఇతిహాసకథలును, అనువాదములుగను, అనుకరణములుగను జక్కని మృదుమధురశైలిలో వ్రాయఁబడినవి.

'జ్ఞానరథం' అను వచనకావ్యము విచిత్రమయినది. 'ఈశ్వరుఁడు జ్ఞానమను విమానమును ప్రతివానికిఁ బ్రసాదించినాఁడు. దానిని సరిగ నుపయోగించుకొంటిమా, ఎట్టియున్నతస్థితికైనఁ బోవచ్చు; ఎట్టి యద్భుతదృశ్యములఁగూడ దర్శించి, మహోన్నతదశ ననుభవింపవచ్చు' అను భావము దీనిచేఁ బ్రతిపాద్యము. ఉపశాంతిలోక, సత్యలోక, ధర్మలోక, జ్ఞానలోకముల స్థితిని మన 'మృత్యులోక'పు స్థితితోఁబోల్చి యీ గగనవిహారకథలో భారతతత్త్వశాస్త్రసారము నంతను నిమిడ్చియున్నాఁడు.

'చంద్రికైయిన్‌కవితై' అనునది సాంఘికము. దానికథ చాల మనోహరము. మనసాంఘికలోపములఁ బోగొట్టు సంస్కరణోద్దేశముతో భారతి యీనవలను రచించెననుట స్పష్టము. విధవావివాహము సంఘక్షేమకరమనియు బ్రాహ్మణశూద్రులమధ్యను వివాహమును నిజముగఁ బ్రేమజనితమయినప్పుడు నిర్దోషమనియు నిందలి కథవలన సూచితము. మఱియు భారతి సందర్భోచితముగ నీనవలలో దాక్షిణాత్యసంస్కర్తలలో ముఖ్యుఁడగు జి సుబ్రహ్మణ్యయ్యరును, ఆంధ్రసంస్కర్తలలో నగ్రేసరులైన మహాకవి శ్రీ వీరేశలింగంపంతులుగారిని గథాపాత్రలుగఁబెట్టి వారిసంస్కరణలకొఱకుఁ బ్రచారమును బ్రత్యక్షకృషినిజేసి ధన్యులైనట్లు యథార్థకథనుగూడ నిందు మిళితముచేసి వివరించినాఁడు. ఇందువలన భారతికి మన వీరేశలింగంగారిపైన విశేషగౌరవముండెననియు నిందువలన వ్యక్తమయినది. (భారతికి తెలుఁగు హిందీ బంగాళీభాషలును దెలిసియుండెను)

'తరాసు' అను చిన్న వచనగ్రంథము హాస్యరసభరితము. ఇందు వివిధజనుల ప్రవృత్తులు మంచిచెడ్డలు చర్చింపఁబడినది. వారి వారిప్రశ్నలను జెప్పుసబబులను 'తరాసు' గారు తూనికవేసి చూచి, అందలి సార

మును నిర్ణయించి జవాబిచ్చుచుండును. ఇది సంభాషణరూపమగు రచన. ఇందులో మద్రాసు వకీలు, పత్రికావిలేఖరి, 'ధర్మసంకటం వైద్యనాథయ్యర్' అను జడ్జిగార్లకు 'తరాసు' చెప్పిన సమాధానము లానందకరమే గాక చాల జ్ఞానప్రదమును; ఇందు మహోన్నతమగు నాశయము లెన్నియో వినోదరూపముగనే తెలుపఁబడినవి.

సంస్కృతములోని పంచతంత్రము రీతిని చిన్నచిన్నకథలు, అందుండి తెలియఁదగు నీతులుగూడ సూచించు వచనగ్రంథమొకటి బాలురకు నుపయోగించు సులభశైలిలో 'పవతంతిరక్కథైగళ్' అను నొకపుస్తకముకూడ భారతి రచించెను. మఱియు, ఆధునికరీతిని short story అనఁబడు చిన్నకథల నెన్నిటినో భారతి వ్రాసి ప్రచురించెను. ఇందు కొన్ని రవీంద్రనాథుని కథల కనువాదములు, కొన్ని స్వతంత్రరచనలు. ఇవియన్నియు మనోజ్ఞములై రసవంతములై, చక్కని శైలిగల్గి, చదువరుల నాకర్షించుచుండును.

ఇవిగాక, పత్రికాసంపాదకుఁడుగ భారతి యనేక వ్యాసముల నాయాపత్రికలలోఁ బ్రచురించెను. ఇవియార్థికసాంఘికరాజకీయాది వివిధ విషయములకు సంబంధించినవి. జనుల కున్నతభావములను సత్ప్రవృత్తిని గల్గించునవి. స్త్రీజనోన్నతికి నిమ్నజాతిజనుల యుద్ధారణకుఁ గూడ నుద్బోధించుచు నాయనరచనల నుపయోగించెను. భారతి కొన్నియాంగ్ల రచనలు తిలకుగారి యుపన్యాసములు ఇత్యాదులనుదమిళమున కనువదించెను; తానువ్రాసి ప్రచురించిన కొన్నిగీతములను దానే యాంగ్లమునఁ బ్రచురించెను. అవి కొలఁదియైనను రమ్యముగనున్నవి. కాని వానికి రవీంద్రగీతములకుఁగల వ్యాప్తి ఖ్యాతులు కలుగలేదు.

ఇట్లు భారతిగారి ముఖ్యరచనలవల్ల నీయన సాహిత్యసేవ పరిశీలన యద్భుతమైనదని తేలినది. జాతీయజీవితమును పునరుద్ధరించు భావములే గాక నవ్యశైలియు భారతి సాహిత్యసేవలోని విశేషమే. ఆంధ్రవాఙ్మయ పూర్వకవులు మాఱుమూలపదములను జటిలమగు సంస్కృతశబ్దజాల

మును వ్రాసినట్లే, తమిళపు ముఖ్యకవులును ప్రాచీనమగు అచ్చ తమిళపదములనే వాడుట కవిసంప్రదాయముగ భావించిరి. సంస్కృత పదము లన్యభాషాపదములనియు వానిని జేర్చుట తమిళశైలికి దోషమగుననియు వారిలో వాదము కలదు. ఈరెండుపద్ధతులనుమాని భారతి వాడుకలోని సులభపదములనే ముఖ్యముగ వాడుచు జిగిగల నవ్యశైలిని సృజించెను. ఇదిసామాన్యజనులందఱికిని బోధపడునుగనుక ప్రజలందఱికిని జ్ఞానవ్యాప్తిగల్గుట కవకాశమేర్పడినది. జనపదములలో వాడుకలోనున్న వృత్తములనుగూడ సాహిత్యమునకు సమన్వయించి క్రొత్తవృత్తములు కూర్చుటయు నాయనగీతములలోని విశేషము. ఆయన రచనలలో శృంగారముకన్న వీరశాంతహాస్యాదులకు నధికస్థాన మీయఁ బడినది. ఈమృదుమధురశైలి యీశతాబ్దిలోఁ దక్షిణ తమిళలేఖకులకు మార్గదర్శకమయినది. ఈయన వైజ్ఞానిక భావములను గూడ మధ్య మధ్య సులభపదములలోఁ దెల్పును. కాళిదాసువలె ప్రకృతి వర్ణనలను, స్వభావోక్తి, ఉపమ, అర్థాంతరన్యాసము, ఇట్టియలంకారముల ద్వారా చక్కని గంభీరమగు నిత్యసత్యభావములను లోకోక్తులను మృదుమధురముగఁ జేర్చుటయు, భారతిశైలిలో విశేషము గలదు. ఈజాతీయకవి రచనాధోరణి కొంతవఱ కాంధ్రకవులలో శ్రీ రాయప్రోలు సుబ్బారావు విశ్వనాథ సత్యనారాయణగార్లవంటి యాధునిక కవులకుఁగలదు. కాని భారతి యమితోత్సాహమును భావోద్రేకమును, ఉన్నతజాతీయతను సర్వజనరంజకముగఁ బ్రదర్శించుటయు నాంధ్రకవులలో నింకను రావలసి యున్నదని తోఁచును.

ఇట్లు సామాన్యులకును సుబోధమగు శైలిని గద్యపద్యముల వ్రాసినను, భారతి మనలో వ్యావహారికమనఁబడు సంభాషణభాషలో రచనలఁ జేయలేదు; ఆయనశైలి నిర్దుష్టమై వ్యాకరణనియమములకు లోఁబడియున్నది. తెలుఁగులోవలె తమిళములోను సాహిత్యభాషకు వాడుక భాషకుఁ గొంతభేద మున్నది.

ఆయాజిల్లాల మౌఖికభాషలలోను గొంత ప్రాంతీయభేదము కలదు. ప్రజలు మాట్లాడుకొనురీతినే సాహిత్యమును రచించునప్పుడు వాని భాషలో ప్రాంతీయభేదములు మఱికొన్ని బాధలును గలుగకతప్పదు. నేఁటికిని తమిళసాహిత్యము చాలవఱకు వ్యాకరణదృష్టిని నిర్దుష్టమగు సులభశైలిని వ్రాయఁబడుచున్నదనియు నందులకుఁ గొంతవఱకు భారతి పద్ధతి కారణమనియుఁ జెప్పుదురు.

కొన్ని ముఖ్యవిషయములలో నితనికి రవీంద్ర మహాకవితోఁ బోలికయు, కొంతభేదమును గలవు. ఉభయులును విద్వాంసులపుత్త్రులై స్వతఃప్రతిభావంతులై బాల్యమునుండి సహజకవిత్వధోరణి గల్గి, 15 ఏండ్లవయస్సుననే మహాకవులని పేరుఁ గాంచిరి. కొందఱాంధ్రకవుల ధారలవలెఁగాక, వారి యాశుకవిత్వమును సారవంతమై, సంఘక్షేమకరమై యుండెను. ఉభయులును 1905 నుండి గొప్పజాతీయవాదులై, దేశభక్తిని జాతీయోత్సాహమును జనులలోఁ బురికొల్పుటకుఁ దమమేధాసంపత్తును రచనాశక్తిని మనస్ఫూర్తిగ వినియోగించి, కృతార్థులయినారు; సామాన్యులకు విద్వాంసులకుఁగూడ రంజకముగ నపూర్వవృత్తములందు మనోహరగీతముల వ్రాసి స్వభాషకు జాతీయతకుఁగూడ సేవఁజేసిరి. ఉభయులును సంగీతమందుఁ జక్కని ప్రజ్ఞ గల్గి, శ్రావ్యముగ స్వయముగాఁ బాడి, ప్రజలమనస్సు నాకర్షించిరి; పూర్వసాహిత్యపు టుత్తమసంప్రదాయములఁ గనిపెట్టి, దాని నాధునికవిజ్ఞానముతో సమన్వయింపఁజేసిరి. వారిగీతములు రంజకములేగాక, ఉద్బోధకములును. ఉభయులు నాధ్యాత్మికదృష్టిగల్గి నీతిబోధకులై, యాదర్శయుతమగు చిన్నికథలఁగూడ వ్రాసిరి; ఉభయులు కొంతవఱకుఁ బత్రికాసంపాదకులై, యార్థికసాంఘిక విషయములందు జనులకు నుదారతను గల్గింపఁ దోడ్పడినారు. స్వభాషాప్రీతికి జాతీయతకుఁదోడు, ఉభయులును విశ్వజనీనభావముగల్గి, ప్రేమతత్త్వమును బోధించిరి; భూతదయాపరులై యుండిరి.

ఇఁక నుభయులలో భేదమును గమనింతము. రవీంద్రుఁడు కష్టము లపాలైనను వ్యాకులతకు లోఁబడలేదు; విశ్వకవివలెఁగాక, భారతియార్థిక బాధకుఁ బాల్పడి, చాలదుఃఖతుఁ డాయెను; సంఘసహకారము సతఁ డంతగాఁ బొందలేదు. ఉభయులు జాతీయోద్యమములోఁ బాల్గొన్నను, 1907 లో నది తీవ్రహావముఁ దాల్చినపుడు వారి ప్రవృత్తి భేదించినది. రవీంద్రుఁడు ప్రత్యక్షరంగమును వదలెను; కాని హింసాధోరణిని నిరసించుచు, క్షేమకరమగు జాతీయోన్నతిమార్గమును సర్వజనప్రేమ తత్త్వమును మఱింత తీవ్రతతో బోధించుచు, లోకమంతకును మహోప కారముఁ జేసెను. అందులకై గొప్ప నవలలు, నాటకములు గూడ నద్భుతముగ రచించెను; లోకసంచారముచేసి యన్యదేశీయులకు ధైర్య ముతో హితబోధఁజేసి, విశ్వవిఖ్యాతిఁగాంచెను; నిర్మాణాత్మకమగుగొప్ప విద్యాసంస్థలను నాశ్రమమును స్థాపించి, చాల లోకోపకారముఁ గావిం చెను. ఇట్టి విషయములలో నా గురుదేవునితో భారతి నెంతమాత్ర మును బోల్చుటకు వీలులేదు. 1907 సం॥పు తీవ్రోద్యమములో భా రతి సర్కారునకు భయపడి పుదుచ్చేరిలో నేకాంతవాసియై, లోక ప్రవాహముతో సంబంధముఁ గోల్పోయి, తనశక్తులు వ్యర్థమగుచుండఁ గృశించిపోయెను. రవీంద్రునిసాహిత్యము ముఖ్యభాషలన్నిటిలోని కనువ దింపఁబడినది. భారతి తెలుఁగు, కన్నడము, హిందీ, బంగాళీ భాషలు గూడ నేర్చుకొనెను; ఆంగ్లసాహిత్యసారమును గ్రహించెను. ఇద్దఱి మధ్యను విభేదమునకుఁ గొంతవఱకాయుఃప్రమాణభేదమును గారణమ యినది. దైవకృపవలన జనుల యదృష్టమువలన, రవీంద్రుఁడు దీర్ఘా యువై, 65 ఏండ్లు నిరంతర ముత్తమసాహిత్యము నిర్మించి, అపారమగు లోకసేవఁ జేయగల్గెను; ప్రత్యక్షవ్యక్తిప్రభావముచే నెందఱికో, ఎన్ని సంస్థలకో పునరుజ్జీవనము గల్గించెను. భారతియో, శంకర వివేకానం దులవలె నల్పాయుష్కుఁడై, 30 ఏండ్లకే లోకసేవ చాలవఱకు ముగిం చుకొని, త్వరలోనే మరణించెను; ఆయన వ్యక్తిప్రతిభను, సాంఘిక

సాహచర్యమును లోక మనుభవించుట యరుదయినది. తమిళలోకములో మాత్ర మాయన రచనలప్రశస్తి యధికమే. ఆయన 'జ్ఞానరథము, తరాను' కొన్నిగీతములు, హిందీలోనికిఁ దర్జుమాయయినవి. భారతి భార్య చెల్లమ్మయు కొమార్తె తంగమ్మయు జీవించియున్నారు; వారు నేఁటికిని బత్రికలలో వ్యాసములవ్రాయుచు, సాహిత్య విషయములందు శ్రద్ధగల్గి యున్నారు.

భారతిగారి యీక్రింది సర్వ సమత్వపు గీతములతో నీసవిూక్షను ముగించుదము.

విడుదలై !

పత్తియరుక్కుమింగు తీయర్ పులైయరుక్కుం విడుదలై
పరవరోడు కుఱవరుక్కు మఱవరుక్కుం విడుదలై
తిరమైకొండతీమైయత్తొఴియిల్ పురిందుయావరుం
తేర్న్దకల్వి, ఞ్ఞానమెయ్ది, వాయ్వమిందనాట్టిలే॥
ఏరైమెన్ఱుం అడిమైయెన్ఱుం ఎవనుమిల్లై జాతియిల్
ఇయివుకొండ మనిదరెన్ప దిందియావిలిల్లైయే
వాయ్కల్వి, శెల్వమెయ్ది, మనమదియ్న్దుకూడియే
మనిదర్ యూరుమొరు నికర్ సమానమాగవాయ్వమే॥

(విడుదల ! పరులతోఁ బాటు మాలమాదిగలు శెట్టిగ బోయలు వగైరాలకును స్వతంత్రత కల్గుగాక ! ఈ దేశములో పుట్టిపెరుగు సర్వజనులు సమభావముతో సుఖులై జ్ఞాన విద్యావంతులు కావలె ! జాతిలో బీద శ్రీమంతుఁడు నీచులు అధికులు అను విభేదమిండియాలో లేదు. జ్ఞానైశ్వర్యములతో మనము కలిసియుండుచు, జనులందఱము సరి సమానముగ క్షేమ మొందుదుము గాక !)

తాటియాకులత డవులాటలు.

చిలుకూరి పాపయ్యశాస్త్రి, మేనేజరు:- పరిషత్తు.

అంబావిలాసము.

శ్రీ దేవీస్తోత్రపరమగు నీసంస్కృతగ్రంథము 105 శ్లోకములుగల శతకము. శైలియందును భావగాంభీర్యమునందును, మంత్రశాస్త్ర రహస్యప్రతిపాదనమందును శ్రీశంకరభగవత్పూజ్యపాదవిరచితసౌందర్య లహరిని బోలియున్నది. ఈశతకమును రచియించిన కవివరేణ్యుఁడు విద్యావిలాసార్ణవుఁడను భువనానందనాథుఁడు. 'విద్యావిలాసార్ణవ' అనునది బిరుదవాచకము కానోపును. ఈతఁడు విజ్ఞానానందనాథగురు వరేణ్యుని శిష్యుఁడు.

శ్లో. విజ్ఞానానన్దనాథాహ్వయగురుకరుణాసాక్షితో...దృ
ద్వాణీ శృంగారలీలావలయితకవితావైభవే నావృతేన
నామ్నా విద్యావిలాసార్ణవ ఇతి భువనానందనాథేన సమ్యక్
స్తోత్రం సంపూర్ణమాసీత్ కృత మఖిలమనోరమ్య మంబావిలాసమ్.

ఈ యంబావిలాసమున, పరాంబికావిలాసము సమగ్రముగా వర్ణింపఁబడినది. "వన్దేఽహం భవదీయదివ్యచరణద్వంద్వం పరాదేవతే" అనునది యీ శతకమున కంతకును మకుటము.

ప్రారంభము:—

శ్లో. శ్రీ విద్యే చరణారవిందయుగలధ్యానక్రియావేదినాం
భక్తానాం విదుషాంచ కల్పలతికే మాయాకలామాలికే
సృష్టిస్థిత్యుపసంహారాది వివిధన్యాసక్రియాశోభితే
వన్దేఽహం భవదీయ దివ్యచరణద్వన్ద్వం పరాదేవతే.

శ్లో. పీయూషార్ణవ మధ్యకల్పితమణిద్వీపే కదంబద్రుమైః
మందారైః కుసుమాన్వితైః పరివృతే రత్నాలయే చావ్యయే
ఆనందామృతవాటికాంతరగతే మంచే శివాఙ్కస్థితే
వన్దేహం ... ...

శ్లో. భ్రూమధ్యే ద్విదలాంబుజే గురుమనస్థానేచ హంసాన్వితే
మాణిక్యద్యుతిపాటలాయితదలై ర్యుక్తే చతుష్షష్టిభిః
తత్పీఠస్థితదేవతావలయితే తత్కర్ణికాంతస్థితే
వన్దేఽహం భవదీయ దివ్యచరణద్వంద్వం పరాదేవతే.

శ్లో. బ్రహ్మస్థానసరోరుహే దశశతైః పత్రైస్సువర్ణై ర్యుతే
మాలామంత్రనియంత్రితాభి రఖిలాభి ర్దేవతాభి ర్వృతే
తేజోరాశిమయే సుధాస్పదపదే తత్కర్ణికాసంస్థితే.
వందేఽహం భవదీయ దివ్యచరణద్వంద్వం పరాదేవతే.

తుదిశ్లోకము: —

శ్లో. ప్రాతఃకాలే దినాంతే కృతజపసమయే స్తోత్రమేతన్నిశాయామ్
భక్త్యా సత్కర్మనిష్ఠా యతిగురువచనా దీక్షితం యే పఠన్తి
వాక్సిద్ధిం మంత్రసిద్ధిం సుమధురకవితానాట్యగానాదిసిద్ధిం
స్త్రీవశ్యం రాజవశ్యం లభతి పరముఖస్తంభనం మోహనంచ.

ఈగ్రంథము 8 పత్రములలో వ్రాయఁబడినది. పత్రములు మంచిస్థితిలో నున్నవి. వ్రాఁత బాగున్నది. తప్పులంతగ లేవు. శ్రీవిద్యోపాసకుల కీగ్రంథ మవశ్యపఠనీయము. ముఖ్యముగ నాముష్మికార్థసంధాయకము. మంత్రాక్షరగ్రథితముగాన గురుముఖమున నుపదేశముఁ బొందినఁగాని పఠించుట యుక్తము గాదని యీ శ్లోకములలోఁ దెలుపఁబడినది. ఫలశ్రుతిని బురస్కరించుకొని పాఠకు లన్యథాభావింపకుండెదరుగాక.

శ్రీకృష్ణకర్ణామృతాధ్యాత్మవార్తికము.

శ్రీకృష్ణకర్ణామృతమును రచియించిన శ్రీకృష్ణ లీలాశుకయోగీంద్రుఁడు కేరళదేశీయుఁడని సోపపత్తికముగ నిరూపించుచు శ్రీయుత మానవల్లి రామకృష్ణకవి ఎమ్. ఏ. గారు దుందుభి సంవత్సరపు టుగాది సంచికలోని "పుష్పాంజలి శ్రీకృష్ణలీలాశుకకవి" అను వ్యాసమును బ్రకటించియున్నారు. శ్రీ కవిగారు దెలిపినటులు లీలాశుకుఁడు కేరళదేశీయుఁడే యనుటకుఁ గొంతవఱకు నీవార్తికగ్రంథము సహకారమగునేమోయని నాయూహ. ఏమందురా? ఈవార్తికమును రచియించిన కవివతంసుఁడును కేరళదేశీయుఁడే.

ఇక నీ 'కృష్ణకర్ణామృతాధ్యాత్మవార్తిక' మను సంస్కృతగ్రంథము పరిషద్భాండాగారమున 3501 సంఖ్యగలది. 39 పత్రములుగలది. పత్రములు 19×1 ప్రమాణముగలవి. పుట కయిదు పంక్తులు గలవు. వ్రాఁత చక్కఁగ నున్నది. తప్పులు లేవు. వ్రాయసగాని పేరు లేదు. తుదిపత్రమున ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశంకర భగవత్పాదకృత శ్రీమచ్ఛారీరకమీమాంసాభాష్యావర్తన నిరతేన చిదాభాస చిత్స్వరూప నరనారాయణభక్తేన శ్రీరాఘవేంద్ర సరస్వతీశిష్యేణ కేరళీయేన బాలగోపాలేంద్ర యతీంద్రేణ కృత మిదం కృష్ణకర్ణామృతాధ్యాత్మవార్తికం బోధామృతం సంపూర్ణం." అనికలదు. దీనిచే నీవార్తికకర్త కేరళదేశీయుఁడును రాఘవేంద్ర సరస్వతి శిష్యుఁడును, శ్రీకృష్ణభక్తుఁడును, అద్వైతానుసంధాన పరాయణుఁడనియుఁ దెలియుచున్నది. శ్రీకృష్ణకర్ణామృతము కేరళదేశమునందే ప్రథమమున నుదయించి ప్రచారముఁ గాంచియుండుటచేతను, అద్వైతానుసంధానపరాయణుల కాస్వాద్యమగుటచేతను నీ కేరళదేశీయుఁడగు యతీంద్రుఁడు శ్రీకృష్ణుని శృంగారచేష్టల కద్వైతపరముగ నర్థమును దెలుపు నీవార్తికగ్రంథమును రచియించియుండనోపు.

ఈవార్తికములు శ్లోకరూపములు. కర్ణామృతమునందు మూఁడు శతకములవలె నిందును మూఁడు ఖండములు. ప్రథమఖండమున 286 శ్లోకములు, ద్వితీయఖండమున 123 శ్లోకములు. తృతీయఖండమున 117 శ్లోకములునుగలవు. కర్ణామృతమునందలి శ్లోకములప్రతీకలఁ గైకొని, ఒక్కొకచో నొకశ్లోకమునే రెండుమూఁడునాలుగైదుశ్లోకములచే వివరించుట గలదు. అడుగడుగునకు సద్వైతసిద్ధాంత రహస్యములను వర్ణించుచుండును. శారీరక మీమాంసాభాష్య మావర్తించినవారికేగాని యీతని వార్తికసార మవగతముకాదు. లీలాశుకుఁడు కృష్ణభక్తితరంగితుఁడై భగవానుఁడు తననోట నేది పలికించినాఁడో దానినే మధురముగ గానము చేసినాఁడు. ఈయతీంద్రుఁడును నట్లే యద్వైతానుసంధానపరాయణుఁడై కృష్ణపరమాత్మ తననోట నెద్దానిని బ్రవ్యక్తముచేయ నెంచినాఁడో దానినే దెలిపినట్లు యీక్రిందిశ్లోకము చాటుచున్నది.

శ్లో. కృష్ణం గురుం సర్వహృదేకసాక్షిణం
స్వాత్మానమీశం బహుశోఽపి నత్వా
తదీయకర్ణామృతవార్తికం ముదా
తత్ప్రేరితేన క్రియతే మ యేదమ్.

కృ. క. వార్తికమ్. ప్రథమఖండమ్. ౪.శ్లో.

శ్రీకృష్ణునిఁ బరమేశునిగాను, ఆతని లీలాసామగ్రిని జ్ఞానసామగ్రిని గాను దెలిపి యద్వైతరసామృతాస్వాదనముఁ జేయుట యీ కవివర్యునికిఁ బ్రధానలక్ష్యమై వెలసినది. కావున శ్రీకృష్ణుఁడు పరమాత్మస్వరూపుఁడైన యీశుఁడు, గోపికలు చిద్వృత్తులు, ఆగమాంతాధ్యేతలగు గొల్ల లాత్మాహంకారవర్గము, వేణువు జ్ఞానము, నెమిలిపింఛము అమలమయిన జ్ఞానవిషయము, వేణుగానము బ్రహ్మవిద్య, గోవులు సమస్తమయిన యింద్రియములు నని నిరూపించి శ్రీకృష్ణుని వేణుగానవిలాసవిచేష్టిత మధ్యాత్మశాస్త్రార్థమని తెలిపి, యావిషయమునే తుదివఱకు సమర్థించినాఁడు. అప్రసంగము నిట నుదాహరించుచున్నాఁడను.

శ్లో. స్వాత్మన్యై కృష్ణ ఈశో ఽఖిలవిమలచిద్వృత్తయో గోపికా హి
స్వాత్మాహంకారవర్గా స్సకలసుఖదగోపా స్స్వధీతాగమాన్తాః
వేణుర్జ్ఞానం సుపింఛం స్వవిషయ మమలం తత్ప్రియా బ్రహ్మవిద్యా
గావ స్సర్వేంద్రియాణి ప్రజయతి సకలాధ్యాత్మశాస్త్రార్థ ఏవమ్.

మచ్చున కొక శ్లోకమునకు వార్తికములు.—

అస్తిస్వస్తరుణీః—

శ్లో. మాయాసంశుద్ధ సత్త్వోల్లసదభినవ చిద్వృత్తి సంస్కారముఖ్య
ప్రస్త స్వాభీష్టదం చిత్పరివృత మఖిలోత్కృష్ట మేవాత్మతత్త్వం
బ్రహ్మారబ్ధప్రశస్తోదిత నిగమశిరోవాగ్జవిద్యాబలోద్య
న్మోక్షానందం స్వనిష్ఠం విమల మనుపమం సచ్చిదానందరూపమ్.

శ్లో. ప్రత్యక్ప్రబ్రహ్మైక్యబుద్ధిగత చిదమలసంస్కార సందోహదత్తా
నబ్రమానంతాప్తి మోక్షాభయ మభిమతదం ప్రత్యగాకార మేకమ్
చిజ్జ్ఞంనాతిచ్యుతా చిత్పునవరగమసంరుద్ధ హృద్గ్రంథి భాస్వ
చ్చిద్వృత్తివ్రాత పర్యావృత మమృతమజం నిత్య మస్త్యద్వితీయమ్.

ఇట్టి యద్వైతభావమును గాఢముగ వ్యక్తముసేయు వార్తికముల నీ బాలగోపాలేంద్రయతీంద్రుఁడు, శ్రీకృష్ణపరమాత్మ ప్రేరణచే లీలాశుకుని శృంగారాదిరసమంచిత శ్లోకములకు వ్రాయుటచే, లీలాశుకుఁడు యతీంద్రుఁడయి తన భక్తిపారవశ్యతను దెలుపుటకే శ్రీకృష్ణకర్ణామృతమును రచియించెనని సుస్పష్టముగ విదితమగుచున్నది. కావున నిట్టి యుత్కృష్టగ్రంథమును మననము చేయుట కృష్ణాద్వయానుసంధానపరాయణుల కావశ్యకమని విని వేదించుచున్నాఁడను.

తత్త్వసంగ్రహరామాయణము.

శ్రీరాముని పరతత్త్వప్రతిపాదకగ్రంథము. శ్రీమత్స్వయంప్రకాశానంద సరస్వతీపూజ్య పాదశిష్యులయిన శ్రీమద్రామబ్రహ్మానందస్వాములవారిచే నీగ్రంథము విరచింపఁబడినట్లు లీగద్యము తెలుపుచున్నది.

"శ్రీమత్ స్వయం ప్రకాశానంద సరస్వతీపూజ్యపాదశిష్య శ్రీమ ద్రామబ్రహ్మానందసరస్వతీస్వామివిరచితే. తత్త్వసంగ్రహ రామాయణే బాలకాండ స్సమాప్తః."

శ్రీరాముని పరతత్త్వ మాయాపురాణములయందు వేర్వేఱు రీతుల వర్ణింపఁబడినది. కథాంశములయందును నించించుక భేదము గాన వచ్చెడిని. శ్రీస్వాములవా రట్టి వివిధాంశముల నొకచోఁ జేర్చి, యనుగతిఁ గూర్చి, శ్రీరామునిఁ బరమాత్మస్వరూపునిగా స్థిరీకరించుచు నీగ్రంథమును గూర్చినారు. పురాణముల నన్నిటిని జదివి యందలి సారమును గ్రహించుట దుస్సాధము. అట్లు బహుపురాణసమ్మతాంశములు దెలియక శ్రీమద్రామాయణమునందలి మహర్షివాక్యముల తాత్పర్యమును నిర్ణయించుట దుశ్శకము. కావున శ్రీమద్రామాయణ రహస్యవేత్తల కీగ్రంథ మత్యంతోపకారకము.

మల్లినాథసూరియు,

"తే బహుజ్ఞస్య చిత్తజ్ఞే పత్న్యై పత్యు ర్మహీక్షితః
చరో ర్ధార్ధభాగాభ్యాం తా మయోజయతా ముభే".

(రఘువంశము. ౧౦ సర్గ. ౫౬. శ్లో)

అను శ్లోకమునకు వ్యాఖ్యానము సల్పుచు, ఒకయంశమునందే విభిన్నగ్రంథముల విరోధము గానవచ్చినచో పురాణాంతరముల సహాయమున సమాధాన మరయువలెనని తెలిపినాఁడు. పాయసవిభాగము విషయమున కాళిదాస వాల్మీకుల యభిప్రాయ విరోధమును నారదపురాణో దాహరణముచే సమర్థించినాఁడు. అట్టి సౌకర్య మీ తత్త్వసంగ్రహ రామాయణమునఁ గానవచ్చుచున్నది.

ఈప్రతి 1091 సంఖ్యగలది. తొలుతటిపత్త్రములు వాల్మీకి రామాయణమునందలి యుత్తరకాండము. ఆవెనుక 86 పత్త్రము లీతత్త్వసంగ్రహ రామాయణమునందలి బాలకాండము. పత్త్రము లటనటఁ గ్రిమిదష్టములైనను, ప్రతి మంచిస్థితిలో నున్నది. ఇదిగాక 230 సంఖ్యగల

ప్రతియును తత్త్వసంగ్రహ రామాయణమే. ఆప్రతి తొలుతటి యిరువది పత్రములకు మొదటిభాగములు లోపించినది. అందు బాలకాండము మొదలుగ సుందరకాండము తుదివఱకును గలదు.

గ్రంథారంభము.

శ్లో. యోఽంతే సర్గా దేక ఏవాస పశ్చా
దేకం సంతం బహుధా యం వదన్తి
య స్సర్వజ్ఞ స్సర్వగ శ్శాంత ఏక
స్తం రామాఖ్యం దేవమాద్యం భజేఽహం. ౧

యత్పాదం భువనైకధామ విలస ద్విశ్వస్య నాభ్యుత్థితం
తత్క్రీడాకమలం విధాయ విహరం త్యస్యై వరా మే హియా
శక్తిం తాం జగతాం క్రియాభి రనిశం సంక్రీడయన్తీం పరాం
సేవే తాం నిజలోకభాగ్యనివహం సీతాభిధాం కామహం. ౨

గురుం వాణీం గణేశంచ నత్వా వ్యాసం శివం శివాం
వాల్మీకిం నారదాదీంశ్చ భజే రామకథావిదః
రామాయణే పురాణేషు సంహితా స్వాగమాదిషు
రామతత్త్వచరిత్రాదా విశేషా స్సన్తి భూరిశః. 3

ఏకత్రైవ విశేషాం స్తా నవగాహితు మిచ్ఛతాం
యత్ర యే యే విశేషాస్స్యుః తాంస్తా న్సంగృహ్య సారతః
ప్రసిద్ధార్థస్య సంకోచై రప్రసిద్ధార్థవిస్తరైః
శ్రీరామతుష్ట్యై ప్రాచీనై ర్మణిభి ర్మాలికామివ. ౪

శ్లోకై ర్నానాపురాణాదినిష్ఠై రేవ సకల్పితైః
కుర్వే రామాయణం తత్త్వసంగ్రహాఖ్యం మనోరమం ౫

ఇట్లు ప్రతిజ్ఞ చేసి, ధర్మఖండము, శ్రీమద్రామాయణము, సంహితలు, అధ్యాత్మరామాయణము, కూర్మ, పాద్మ, నారసింహ, బ్రహ్మ, బ్రహ్మాండ, స్కాందపురాణములు, భాగవతము, విష్ణుపురాణము, రామ

తాపిని, హిరణ్యగర్భసంహిత, శ్రీరామమంత్రకల్పము మున్నగువాని నుండి విషయము నంతేను కృత్స్నముగ సంగ్రహించి సమకూర్చినారు. పాఠకుల కొకయంశము నుదాహరించుచున్నాఁడను.

త్రయోదశసర్గ ప్రారంభము:—

పార్వత్యువాచ:—

కోవా దశరథః ప్రోక్తః కౌసల్యా క్వాను శంకర
భగవాన్కారణా ద్యస్మాత్తయో ర్జాతో వదస్వ తత్.

శివఉవాచ:—

స్వాయంభువో మనుః పూర్వం ద్వాదశార్ణం మహామనుం
జజాప వర్షసహస్రం నైమిశే గోమతీతటే
పూజిత స్తేన లక్ష్మీశః ప్రసన్నః కరుణానిధిః
మత్తో వరం వృణీష్వేతి తేనోక్తో మను రబ్రవీత్
పుత్త్రత్వం భజ దేవేశ త్రిషు జన్మసు మే హరే
త్వాం పుత్త్రలాలసత్వేన భజామి పురుషోత్తమ.

శ్రీభగవానువాచ:—

ఏవ మస్తు మనుశ్రేష్ఠ యత్తే మనసి కాంక్షితం
మమాపిచ మహాప్రీతి రాప్తుంతే పుత్త్రతామితి
స్థితి ప్రయోజనే కాలే తత్ర తత్ర జనిష్యసి
త్వయి జాతే త్వహమపి జనిష్యే తవ నన్దనః
రఘువంశే మనుఃపూర్వం జాతోదశరథ స్తతః
ద్వితీయే వసుధేశోఽభూ ద్వృష్ణినా మన్వయేఽథసః
తృతీయేఽభూద్ద్విజః కశ్చిన్మను ర్విష్ణుయశాహ్వయః
కలౌ దివ్యసహస్రాబ్దే గ్రామే శంబళసంజ్ఞికే
ఏవం జన్మత్రయం కృత్వా ముక్త స్స్యా దంత్యజన్మని.

ఈరీతిగ సంశయాంశముల సహేతుకముగ విమర్శించి తత్త్వమును గరతలామలకముగఁజేయు నీరామాయణతత్త్వమును విజ్ఞులరసెదరుగాక.

మకరందధుని.

కురలి రామపండితునిచే రచింపఁబడినది. అప్పయదీక్షిత విరచిత మయిన కువలయానందమున కీగ్రంథము వ్యాఖ్యానరూపము. వైద్యనాథసూరి రచియించిన 'చంద్రిక'యను వ్యాఖ్యానమునకు ఖండనగ్రంథము. ఈపండితుఁ డగస్త్యగోత్రోద్భవుఁడును, ఆలంకారిక చూడామణియు,కవీంద్రుఁడు నని యీతఁడు రచియించిన యీటిప్పణీలహరుల తుది గద్యలవలనఁ దెలియుచున్నది. ఆవచనము లిట్లున్నవి.

ఇతి శ్రీమదగస్త్యగోత్రపవిత్ర కురలివంశమౌక్తికమణే రాలంకారికచూడామణే రామసంఖ్యావతః టిప్పణీషు కువలయానన్దటిప్పణ్యాం మకరందధుర్యాం ఉపమాదిశతార్థాలంకార వివరణం నామ ప్రథమా లహరీ.

ఇతి శ్రీమదగస్త్యగోత్రపవిత్ర కురలి వేంకటకృష్ణ పండిత రామ కవీంద్ర విరచితాయాం కువలయానందటిప్పణ్యాం రసవదాది పంచ దశాలంకారనిరూపణం నామ ద్వితీయా లహరీ.

ఇతి శ్రీమదగస్త్య గోత్రపవిత్ర కురలి వంశమౌక్తిక మణే రాలంకారిక చూడామణే.........కువలయానందటిప్పణ్యాం మకరందధుర్యాం సంసృష్టినిరూపణం నామ తృతీయా లహరీ.

ఈపండితుఁడురచియించిన వేఱొక గ్రంథము 'దశరూపకవర్త్మ' గానగుచున్నది. ఈతనిపాండిత్యప్రతిభ గొప్పదని మకరందధుని చాటుచున్నది. తర్కజటిలమైన చంద్రికావ్యాఖ్యాన మవగతము చేసికొనుటయే దుస్సాధము. అట్టిదానిలో నావ్యాఖ్యానమందలి దోషముల నుద్ఘాటనచేసి ఖండింపఁబూనుట యీతని యాలంకారికశిఖామణిత్వమును వ్యక్తము సేయుచున్నది.

ఇది నీ[వతి 1146 సంఖ్యగలది. పత్రములు 115. వ్రాఁత బాగు గనున్నది. తప్పులు లేవు. పత్రములు క్రిమిదష్టములు ఒండురెండు పత్రములతుదలు తునిఁగినవి. వ్రాయసగానిపేరు తెలియరాదు. గ్రంథము సమగ్రము.

గ్రంథారంభము :—

శ్రీరస్తు.

శ్లో. అన్యోన్యాదర వీక్షణ విస్మృమర శృంగారసార సర్వస్వం
తేజఃపరం శివాఖ్యం చిర మవతా న్మాం పురాణదాంపత్యం.
వందిత్వా తన్మహ శ్చంద్రచూడ మానందమందిరం
కుర్వే కువలయానంద మకరందఝరీ మహం.

యద్య ప్యప్పయ సోమపీథికవిచంద్ర... ... ...
కిమిహా స్తి మే కువలయానందే తథా ప్యాదరాత్
యత్నః కశ్చన కార్యఏవ నను తం యద్వైద్యనాథోదితా
వ్యత్య స్తీకురుతే దురధ్వకలనై ర్వ్యాఖ్యామిమా చ్చంద్రికా.

తథాహి.

చంద్రాలోకా త్కువలయానందో ఽభూదితి నాద్భుతః
పరం కువలయానందాచ్చం... ... ...

శ్లో. అతఏవ చకార వైద్యనాథో నిజకృత్యాహ్వవిపర్యయప్రమాదం
పరిహర్తు ముదారమూలరీతే ర్బత మన్యే విపరీత లేఖనాని.
తాని స్పష్టీకరిష్యంతే తత్ర తత్ర విభావ్యచ
విమత్సరం సహృదయా మాం నింద త్వథ నందతు.

అనఁగా కువలయానంద వ్యాఖ్యాతయగు వైద్యనాథసూరి విపరీతముగ వ్యాఖ్యానమొనర్చినాఁడు, అతని వ్యత్యాసముల నటనటఁ దెల్పెదను. సహృదయులు మాత్సర్యమువదలి పరికించి నిందించెదరుగాక; లేక ఆనందించెదరుగాక యని ప్రతిజ్ఞ సలిపినాఁడు.

శ్లో. సామాన్యలక్షణాన్విత మేవగ్రాహ్యం విశేషలక్ష్మ తతః
నక్వాత్యతి... ... ...లక్ష్మకించి దత్రకృతం.
కావ్యప్రకాశముఖలక్షణ పారదృశ్వా
కల్యాణసవ్యబహుకావ్యవిధానచంచుః
సాహిత్యసారనిధి రప్పయదీక్షితీయ
వ్యాఖ్యా మిమాం కురలి రామకవి ర్వ్యధత్త.

ఈశ్లోక మీరాతఁడు, కవివతంసుఁడు సాహిత్యసారవేత్తయనని చాటుచున్నది. వ్యాఖ్యానరీతి దీనిని సమర్థించుచున్నది. 'చంద్రికా' ఖండన క్రమమును దెలుపుటకొఱకు కొన్ని వాక్యముల నీమకరందదళనుండి యుదాహరించుచున్నాఁడను.

"వస్తుతస్తు-'విశేష్యేణ సహైకార్థం భవేద్యత్ర విశేషణం
లింగసంఖ్యాదయః ప్రాయో విశేష్యస్థా విశేషణం."

ఇతికారికోక్తదిశా ఈశ్వరాదిపదానాం విశేషణవాచకత్వం వినా బుధాది పదసమానవిభక్తికత్వ... నావశ్యకత్వేన తదర్థమీశ్వరాది సదృశేలక్షణా. ఇవాది స్తాత్పర్యగ్రాహకః అన్యచబుధాదావభేదాన్వయ ఇతిరమణీయః పంథాః. అత్రకుతర్కకర్కశారణ్యశరణ్య చంద్రికాకారోక్త దూషణానామయ ముద్ధారక్రమః. యదుక్తమివాదే ర్ద్యోతకత్వే ఉపమాయా...తత్వంభజ్యేతేతి తన్న. ఇవాదే ర్ద్యోతకత్వంవాభవతు వాచకత్వం. ఉభయథాపినసమీహితహానిః. యతస్తత్ప్రయోగే ఉపమాశ్రౌతీత్యేవ ఆలంకారికసమయః. కించశ్రౌతత్వం న శ్రుతశబ్దవాచ్యత్వం. తథాసతి "మన్యేశంకే ధ్రువం నూనంప్రాయ ఇత్యేవమాదిభిః. ఉత్ప్రేక్షా వ్యజ్యతే శబ్దై రివశబ్దోఽపి తాదృశః" ఇతికారిక యోత్ప్రేక్షా వ్యంజకత్వేన పరిగణితా ప్రయోగేఽపి తస్యావాచ్యత్వ దార్ఢ్యేన సార్వత్రిక గమ్యత్వాపత్తిః" ఇత్యాది.

ఇట్టి యీవ్యాఖ్యాన మాలంకారికుల కత్యంతాదరణీయము.

దశరూపకవర్తి.

కురలి రామకవి విరచితము. దశరూపకముల ప్రమేయమును సంక్షేపముగ నూటపది శ్లోకములందు వివరింపఁబడినది. ఈప్రతిసంఖ్య 4246. మూఁడు పత్రములలో నీగ్రంథ మిమిడినది. పత్రములు క్రిమిదష్టములు. ఈప్రతియందు సిద్ధాంతకౌముదిలోఁ గొంతభాగము, లంబోదరప్రహసనము, ఉన్మత్తరాఘవమును వ్రాయఁబడినవి. మకరందఝరీ

కర్తయే దీనిని రచయించుటచేతను, రూపకలక్షణ గ్రంథములలో నూతనమగుటచేతను నిటఁదెలుపఁ బ్రసక్తిగలిగినది.

గ్రంథారంభము.

శ్లో. అ...వ...గుణవారిధి మాన మ్యాత్మని సదాశివం దేవం
వ్యుత్పిత్సుముదే కథయతి దశరూపకవర్త్మ కురలి రామకవిః,
యద్యపి పూర్వైః కేత ద్వివృతం దశరూపకాదిషు తథాపి
వ్యుత్పిత్సూనా మస్మిన్ సుగమాయ పరం మమారంభః
సర్వైర్విః ప్రతి...యస్యైవైః స్యైవ రభినయై స్స్ఫుటం
సభా... నేతృచారిత్రరూపణా ద్రూపకం మతం.

తుదిభాగము:—
సంహారస్యాఖ్య ప్రశస్తిస్తు సభాశంసన మీరితం
దశోత్తరశతశ్లోకై ర్దాశరూపకపద్ధతిః
దర్శితా సాధు కురలి కులక్షీరాంబుధీందునా
రామసంఖ్యావతా త్యర్థం ప్రీయతాం శంకరోఽనయా

రూపకక్రమము.

శ్రీరంగభూపాలవిరచితము. దశరూపకములకు లక్షణము దెలుపఁబడినది. రచయిత శ్రీరంగభూపాలుఁడు. తొలుత రూపకములయందుపయోగించు పరిభాషనునిరూపించి, ఆవెనుక నాటకాదిలక్షణములను దెలిపినాఁడు.

తుదిశ్లోకము.

ఇత్థం శ్రీరంగభూపేన లక్ష్యలక్షణశాలినా
సర్వలక్షణసంపూర్ణం లక్షితో రూపకక్రమః.

గద్య:—ఇతి శ్రీరంగభూపాలీయే నాటకాదిదశరూపకాణాం లక్షణం సంపూర్ణమ్.

దశరూపకాదులయందు నిరూపింపఁబడని కొన్నిలక్షణవిశేషముల నిందుఁగూర్చియున్నాఁడు. ఈతని కీరూపకలక్షణ నిరూపణమున

ప్రతిభావిశేషము గానవచ్చుచున్నది. ఏయేప్రకృతులం దెట్టి సంభాషణ ముచితమో యాయంశములను బాగుగవ్యక్తీకరించియున్నాఁడు. ఈప్రతిని 13 పత్రములుగలవు. వ్రాఁతమంచిది. పుటకాఱుపంక్తులు వ్రాయఁబడినవి. వ్రాఁతతీరు ముద్దులు గుల్కుచున్నది.

గ్రంథారంభము :—

అథ రూపకనిర్మాణ పరిజ్ఞానోపయోగినీ
శ్రీరంగధరణీశేన పరిభాషా నిరూప్యతే
తత్ర భాషా ద్విధా భాషా విభాషా చేతి భేదతః
చతుర్దశ విభాషాస్స్యుః ప్రాచ్యాద్యా వాక్యవృత్తయః
ఆసాం సంస్కారరాహిత్యా ద్వివియోగో న కథ్యతే
ఉత్తమాదిషు తద్దేశవ్యవహారా త్ప్రతీయతాం
భాషా ద్విధా సంస్కృతాచ ప్రాకృతా చేతిభేదతః.
కౌమారపాణినీయాదిసంస్కృతా సంస్కృతా మతా ఇత్యాది.

నడుమ నొకఘట్టము :—

కథానాథాస్తు ధర్మార్థరసమోక్షోపయోగినః
ధర్మోపయోగిన స్తత్ర యుధిష్ఠిర నళాదయః,
అర్థోపయోగిన స్తత్రనరసింహనృపాదయః
రసోపయోగినోవిద్యాధరవత్సేశ్వరాదయః
మోక్షోపయోగినో రామవాసుదేవాదయో మతాః.
కవయ స్తత్ప్రబంధార స్తే భవేయు శ్చతుర్విధాః
ఉదాత్త ఉద్ధతః ప్రౌఢో వినీత ఇతి భేదతః
అంతర్గూఢాభిమానోక్తి రుదాత్త ఇతి గీయతే
పరాపవాదా త్స్వోత్కర్ష వాదితోద్ధత ఉచ్యతే
యత్రో జితనిజోత్కర్ష వాదీ ప్రౌఢ ఇతీరితః

యుక్త్యా నిజోత్కర్షవాదీ ప్రౌఢ ఇత్యపరై స్స్మృతః
వినతో వినయోత్కర్షా త్స్వాపకర్షప్రకాశకః.

అలంకారశిరోభూషణము.

ఇదియొక సంస్కృతాలంకారశాస్త్రగ్రంథము. ఆయలూరి కందాళార్యవిరచితము. ఈకవిదేశకాల చరిత్రాదికము కృత్యాదినిఁదెలుపఁబడినది. ఆవిషయమును క్రమముగ నుదాహరించెదను. ఉపలబ్ధమయిన యీప్రతియందు 11 పత్రములు ప్రథమోల్లాసమును, 12 పత్రములు ద్వితీయోల్లాసమును, 14 పత్రములు చతుర్థోల్లాసమును, 8 పత్రములు పంచమోల్లాసమును, 5 పత్రములు షష్ఠోల్లాసమును, 5 పత్రములు సప్తమోల్లాసమును గలవు. ప్రథమమున కృతిపతిపతివర్ణనము అక్షరగణాది వివేకమును, ద్వితీయమున కావ్యలక్షణము, చతుర్థమున రసనిరూపణమును, పంచమమున దోషములు, షష్ఠమున గుణములు, సప్తమమున శబ్దాలంకారములును నిందలి ప్రమేయము. దృశ్యకావ్యవివేచనముగల తృతీయోల్లాసము, అర్థాలంకారస్వరూపమునుదెల్పు అష్టమోల్లాసమును నిందు లుప్తములు. ప్రతిసంఖ్య 3441.

ఈతని యుల్లాసాంతగద్య:—

ఇతి శ్రీమత్సకలకల్యాణ గుణగణపరిపూర్ణ కృష్ణా తుంగభద్రా మధ్యాధిష్ఠిత శ్రీబోరువెల్లీనగర విహరమాణ శ్రీ కేశవస్వామి చరణ నలినయుగల సేవాధురీణతాభిరామ సోమభూపతి సతీలలామ గిర్యమ్మాంబాగర్భ క్షీరపాథోనిధి సుధాకరాయమాణ శ్రీవేంకటాఖ్యామ భృన్మహాస్థాన విద్వన్మహాకవినా కౌశికగోత్రతిలకేన శ్రీమదాయలూర్యాన్వయ సముద్భవేన కందాళయార్యేణ విరచితే అలంకారశిరోభూషణ నామ న్యలంకార శాస్త్రే ప్రథమోవిలాసః.

ఈకవివితంసుని యలంకారశాస్త్రపాండిత్యము మంచిదిగానే కానఁగును. ఇతరశాస్త్రప్రమేయమును నీతనికి గోచరముస్నట్టు లితని

రచన దెలుపుచున్నది. ఉదాహరణమునకై కొన్ని వాక్యములఁ జూపెదను.

శ్లో. శబ్దార్థౌ నిర్దోషౌ కావ్యం సగుణావలం క్రియావంతౌ" దోషరహితం గుణాలంకార వంతౌ శబ్దార్థౌ కావ్యమితి కావ్యసామాన్యలక్షణం. "నచ'యః కౌమారహరస్సఏవహివరస్తా ఏవచైత్రక్షపాః"...'ఇత్యాదా వవ్యాప్తిః. అలంకారశబ్దేన అలంకారాత్యంతానపకరణత్వస్య వివక్షితత్వాత్ అత్రాలంకార స్యాస్ఫుటత్వేఽపితత్సం భావనాయాస్సత్వాత్. నహ్యస్ఫుటత్వ మాత్రేణాభావ ఆపాద్యతే. తస్మాద్యథా కథంచి త్సాలంకారస్యైవ కావ్యత్వమితిసిద్ధం. నను కావ్యప్రకాశకారాయాం, 'తదదోషౌశబ్దార్థౌ సగుణావనలంకృతీపునః క్వాపి'. తిక్వ చిదనలంకారస్యాపికావ్యత్వముక్తం,అతోవిరోధ ఇతిచేన్నైవం. అనలంకృతీ ఇత్యత్ర అనుదరా కన్యేద్యాదావివ ఈషదర్థకత్వస్య వివక్షితతయా ఉక్తార్థ లాభాత్ - నచ నఞః ఈషదర్థ కత్వ మప్రామాణికమితివాచ్యం 'తత్సాదృశ్యమభావశ్చతదన్యత్వం తదల్పతా. అప్రాశస్త్యంవిరోధశ్చ నఞర్థాః షట్ప్రకీర్తితాః"

ఇతి వచనస్యైవ ప్రమాణత్వాత్ :—

లక్షణములను లక్ష్యములను స్వయముగ రచియించియున్నాఁడు. రంగేశున కంకితముఁజేసినశ్లోకములనుదాహృతులకుఁగై కొనియున్నాఁడు. కవితాధారయు సరసముగనే యున్నది.

తెలుఁగు ప్రబంధములయందలి కృత్యాదిపద్యముల తీరెట్లుండునో యీయలంకారగ్రంథమునందలి యుపక్రమ మట్లేయున్నది. విస్తృతమైనను పాఠకులకీక్రమమును దెలియఁజేయఁ గుతూహలినై ప్రదర్శించుచున్నాఁడను. ఈప్రసంగమునఁ గృతికర్తృ కృతిభర్తలనుఁ గూర్చి కృత్స్నముగఁ దెలియఁగలదు.

కృత్యాది :—

శ్లో. కందాళ దొడ్డయాచార్యచరణౌ శరణం వృణే
యన్మతౌ కవితాగంగాలహరీ విహరిష్యతి.
అతిశయోఽస్తి మంహాంశ్చ మహాగురో
శ్చరణయో రనయో స్సరసీరుహాత్
భవతి తత్స్వయమేవ గృహం శ్రియః
పరమి...తనుత స్స్వసమాశ్రితాన్.
సకలజనాంతరాత్మభిః సదృశవయోరూపగోపికాగాభిః
కలయతు కమలా కాభిః కరుణాం మయి భూరి కేశవస్వాభిః.
జయతి కిల కులం తజ్జన్మ యస్యావిరాసీ
త్పరమపురుషపాదే బ్రహ్మరుద్రాదిపూజ్యే
సురమునిగణసేవ్యా సోదరీ యస్య గంగా
క్షితిరపి సుపవిత్రా క్షేమదా ప్రాణభాజాం.
తస్మి న్కార్షీవలం వర్ణం సువర్ణమివ శుశ్రుమ
వర్ణోత్కర్షశ్చ కుత్రాపి పాకాతిశయతః పరం.
దేశోఽపి పాకనాడీతి విఖ్యాతో లోకపుణ్యపరిపాకాత్
తత్ర మిటిమిల్లగోత్రం ప్రాప్తమభూ ద్భూరిగోత్రరాజత్వం.
తస్య మిట్మిల్లగోత్రస్య మహిమా వాగగోచరః
యత్ర శ్రీవేంకటక్ష్మాభృన్ముఖా జాతా మహీభృతః.
దేవాభావలయే జనావనిరతాః పుణ్యైరగణ్యైస్స్థితాం
కర్తుం స్వస్వపదస్థితిం విధి ముపేత్యాభ్యర్థయన్ స్వాన్వయం
తత్సంగృహ్యాకు - సోపి సకలం సారం యతో ముష్టినా
యద్వంశం వ్యతనో త్స భాతి నితరాం తన్ముష్టిపల్ల్యాఖ్యయా

ఇత్యాది.

తన్ముష్టిపల్లివంశే జాతా ముక్తామయాశ్చ రాజానః
వేంకటనాయకమణినా గుణినా హృదయంగమా బభు స్సుదృశాం
మాణిక్యస్తంభశుంభద్ఘనకనకమహాభిత్తిసంపత్తిదీప్యత్
గేహవ్యూహాంతరాళా విరళసదయుతాశ్లేషమోషాస్తి తేషాం
భాస్వచ్ఛ్రీచారువేల్లీ భువికవివిదుషాం భాగ్యదా కల్పవల్లీ
రాజ్ఞాం శ్రీముష్టిపల్లీకులజలధి భువాం రాజధానీమతల్లీ.
నడిగడ్డసీమనామా దేశః ఖలు భాతి తేన నగరేణ
మధ్యస్థత్వాత్ పుణ్యో య స్తత్కృష్ణాతుంగభద్రయోశ్శ్రేష్ఠః

పట్టణవర్ణనము ... ...

లక్ష్మీకుచాంబురుహకుట్మలకుంకుమాంక
వక్షస్స్థలోల్లసితకౌస్తుభకాంతిపూర్ణః
యద్బోరువెల్లి నగరీనిలయో దయాఘః
శ్రీకేశవో జయతి దైవతసార్వభౌమః.
తచ్ఛేవయా ప్రతిదినం పరివర్ధమాన
సామ్రాజ్యవైభవజుషా మహనీయశౌర్యాః
శ్రీముష్టిపల్లికులవారిధిపూర్ణచంద్రా
భూపాలకాశ్చ బహవో నితరాం బభూవుః.
నల్లారెడ్డీతివిఖ్యాతస్తేషు రాజ స్వబోధవత్
యత్కీర్తిపూరకర్పూర పూరితాజాండపేటికా
గుణరత్నాకరాత్తస్మాజ్జాతౌ సోమాచ సత్ప్రభూ
సర్వజ్ఞశేఖరా సర్వకళాపూర్ణా ద్విజాధిపా.

... ...

తౌ సోమా విష్ణ్వంశౌ లక్ష్మీర్గిరిజా చ యత్తయోః పత్న్యౌ
సుకుమారో వెంకటరాడన్వర్థో యత్తయోః పుత్రః.
ఆర్యా సతీశివాఖ్యా బుధవంద్యా సర్వమంగళా నిత్యం
గిరిజేవ జయతి భూమా సాక్షాద్గిరియుష్మనామధేయ.

ఘనఇవజీవనదాయీ విధురివ సన్మార్గవర్తనే నిరతః
సురతరురివ సుమనోభిః పరికలితో భాతి వేంకటక్ష్మాభృత్
స ఏకదా వేంకటభూమిపాలక స్సభాసదాంమధ్యగతః కళారతః
సుధామయై స్సూక్తిర్ఝరైః ప్రమోదయన్
ప్రశంసమామాస కవీన్ సమాదరాత్.
సత్యం పుత్రీ స ప్తసంతానభాజాం రాజ్ఞా మధ్యేసత్కృతిర్య స్సఏవ
రామాదీనాంకావ్య స్తిసంతానమత్కంనిల్యం-వ్యంత్వ స్తిరామాయణాదిః
కావ్యమేవ పరం పుంసాం విలక్షణవిభూషణం
యదేకదైవ బహుభిర్ధార్య... సదనశ్వరం.
తాదృగ్బహువిధగ్రంథగ్రథనా త్తమహాయశః
కందాళయార్య భవతా కర్తవ్యం కావ్యముత్తమం.
కర్తుఃకారయి స్తథైవని తరామధ్యాపకాధ్యాయినాం
శ్రీరంగేశ పదోదయా యదిభవే త్త్వద్వాగ్ధునీ సర్వతః
గంగేవేయ మభీష్ట దాఖుశమసీ లోకేభవ త్వాదరా
దేనాంయే శిరసా వహంతి విబుధా స్తేయాంతి సర్వజ్ఞతాం.
ఏవం సంప్రార్థిత స్తేన రాజ్ఞా సభ్యై రనూదితః
కరోమి సదలంకార శిరోభూషణముత్తమం.
శ్రీరంగధామ్ని భవనే భుజగే శయాన
శ్శ్రీమో హరి ర్దిశతు న స్సజగన్నివాసః
శ్రీరంగనా సతత మంబు ఖగేశయానః
సూనుశ్చ యేన నిహితౌ హృది నాభికంజే.

రాయలరచ్చ.

విద్వాన్. పాలెపు వేంకటరత్నం.

సీ. తెలుఁగుదేశపుఁ గట్టములఁ బావసమకట్టి
కౌశేయకముఁ దాల్చు కర్మయోగి
తెలుఁగు బాసను గల్గు తీయందనము లోక
మునఁ బంచిపెట్టిన పుణ్యమూర్తి
తెలుఁగమ్మకడకంట నొలుకు కన్నీటి కా
లువ నడ్డుగట్టిన కవివరుండు
తెలుఁగు కైసరుల నుజ్జ్వల రత్నపల్యంకి
కలనుంచి మోచిన యలఘుయశుఁడు
పలుకుపలుకునఁ దేనియలొలుకఁ జేయు
కవిత జాల్వాఱఁ జేయు దిగ్దంతులెలమి
హాటకాసనములఁ గొల్వుకూటమునను
దనుఁగొలువ కృష్ణరాయ భూతలవిభుండు. ౧

ఉ. కాయము తప్తకాంచనసఖంబయి కాంతుల నీనుచుండఁ గౌ
శేయక మొండు పార్శ్వమునఁ జిత్రతటిద్ద్యుతులన్ వెలార్ప, ర
త్నాయతనంబునం బొలుచునట్టి సువర్ణమయాసనంబునన్
హాయిగఁ గొల్వుదీర్చె నదిరా యని మెచ్చఁగ నెల్లవారలున్. ౨

ఉ. క్రొన్ననవంటి మేను దళుకుం గనుదమ్ములలోని కాంతియున్
దిన్నని రూపసంపద, వినిర్మలభావసమన్వితంబులౌ
యన్నువ పల్కులున్, మధురహాసముగల్గు నతం డెవండు? పె
ద్దన్న కవీంద్రుఁడా? నతులు ధన్యమతీ భవదీయవాణికిన్. ౩

మ. వరణాతీరనివాసి విప్రవరునిన్, వామాక్షి నాధారుణీ
ధరమందున్ దగ నిల్పి ప్రేమకథ నుద్యన్మాధురీయుక్త సు
స్వరయుక్తిన్ నడిపించినాఁడవు సభస్వచ్ఛంద్ర తారావధిన్
పరగున్నీదు యశస్సు పెద్దనకవీ, వాగ్దేవతాసత్కృపన్. ౪

ఉ. వారెవరోయి? సాలు వలెవాటుగఁ దాలిచి కీవిగూరుచు
న్నారు? మనోజ్ఞ కావ్యరచనాచణులట్టులఁ దోచు; రాచదే
వేరికిఁ దోడువచ్చిన కవిప్రవరుల్గద! నందివంశ్యులౌ
కూరిమితోడ నానతులఁ గొమ్మిక తిమ్మకవీ! రయమ్మునన్. ౫

చ. ముని గొనివచ్చు పువ్వు మను మట్టట కెవ్వతె భోజకన్య యం
చును గడకన్న లత్యధికశోణరుచుల్ గొనఁ గోపగేహమం
దు నిలుచు సత్యరూపు మదిఁ దోఁచఁగఁ గావ్యమునందు వ్రాసి భూ
పుని మది కోపము న్నెడపి ప్రోచితి రాణిని నీవె సత్కవీ! ౬

చ. అతులితమాధురీరససమంచితకావ్యధునీప్రకల్పనన్
స్తుతమతియైన యాకవిబుధుం డతఁ డీతఁడ యేమొ చెప్పుమా!
యతిశయభక్తియుక్తిఁ ద్రిపురాంతకపాదసరోజసీసమ
ర్పితమతి! ధూర్జటీ! కొను మివే ప్రణతుల్ భవదుజ్జ్వలోక్తికిన్. ౭

ఉ. నెయ్యముతోడ రాజుకడ నిశ్చలతిన్ సుఖవృత్తినున్న యా
యయ్యరెవండు? బుద్ధి సహాహా! యనిమెచ్చఁగ వచ్చువాఁడు, రా
మయ్యచరిత్రఁ గావ్యముగ నల్లి సెబాసని పేరుఁగొన్న యా
యయ్యలరాజువంశజుఁడ? అందుము నానతి రామభద్రుఁడా! ౮

ఉ. నాలుగురత్నపీఠికల నవ్యమనోహర వేషులైన ధీ
శాలురు పొల్తురెవ్వరు?-యశఃపరిపూరితదిగ్దిగంతులై
వాలినవారు సత్కవు లవారితమంజులకావ్యరత్నపాం
చాలికలన్ సృజించిన విశాలహృదంతరులా? నమస్కృతుల్. ౯

సీ. విష్ణుచిత్తీయ మాధ్వీస్వాదనాయత్త
బంభరాళికి బిసప్రసవ మెవఁడు
మనుసంభవాఖ్యసమ్యక్కావ్య నిర్మాణ
కారణుండగు మహాఘను డెవండు
పారిజాతాపహప్రౌఢప్రబంధక
ల్పనకు నాయకుఁడయి బరఁగె నెవఁడు
కాళహస్తినగాగ్రకలితశంభుమహత్త్వ
సత్కావ్యకర్తను సాఁకె నెవఁడు
ఆమహావీరనారాయణాఖ్యఁ దనరు
మూరురాయరగండఁడు, భూరివిభవ
రాశియై యొప్పు రాయలరచ్చఁ బొగడు
భాగ్యమబ్బుట నాపుణ్యఫలముకాదె? ౧౦

ముష్టాముష్టి.

కిడాంబి రాఘవాచార్యులు ఎమ్. ఏ. బి. ఎల్.

ఈసమాస సాధుత్వమును గూర్చియు భారతహరవిలాస కాశీ ఖండాదులఁగల ప్రయోగములనుగూర్చియు నాంధ్రసాహిత్యపరిషత్పత్రిక సం. 26. పు 256-9 చర్చింపబడినది. ప్రస్తావవశమున బాహాబాహీత్యాదులనుగూర్చియు వ్రాసియుంటిని. అందు బాహాబాహియనునది యుకారాంత పుంలింగ బాహుశబ్దమును గైకొనక యాకారాంత స్త్రీలింగబాహాశబ్దమువలన నిష్పన్నమగుటను శ్రీమధునాపంతుల సత్యనారాయణశాస్త్రులుగారు నిరూపించియున్నారు. (పుఁగి) అది సమంజసమే. నిఘంటుకారులు బాహాబాహియను దానిని జూపక బాహాబాహవి (హూ) మాత్రమే తమ నిఘంటువుల నిచ్చియున్నారు. బాహాబాహవినిఁ గూర్చి వారి వ్రాసినదిట్లున్నది.

(1) శబ్దకల్పద్రుమము.

బాహాబాహవి- బాహుభి ర్బాహుభిః ప్రవృత్తం యద్ యుద్ధం తత్, ఇతి ముగ్ధబోధవ్యాకరణమ్.

(2) వాచస్పత్యము.

బాహా(హూ)బాహవి-అవ్య-బాహుభ్యాంబాహుభ్యాం ప్రహృత్యప్రవృత్తంయుద్ధం-ఇచ్ సమా-పూర్వపదేఅత్,దీర్ఘో వా- బాహుభ్యాం బాహుభ్యాం ప్రహృత్య యుద్ధే. (వాచస్పత్యము.)

(3) బాహా-The arm......(Comp)- బాహవి (ind) hand in hand, arm against arm Cp బాహూబాహవి (Apte)

(4) బాహా (F) The arm-(Comp)- బాహవి (ind) hand to hand-arm against arm Cp బాహూబాహవి (Vaidya)

ఇట్లు నిఘంటుకారులు గైకొన్న బాహాబాహవియనునది ముష్టాముష్టివలెనే సాధింపఁదగియున్నది; కాని అకారాంత స్త్రీలింగశబ్దముచే సాధింపవలనుపడను. వీరందఱును బాహాశబ్దముక్రింద బాహాబాహవిని మాత్రమే కనఁబఱచి బాహాబాహిని జూపకపోవుటకుఁ గారణ మూహ్యా

మైయున్నది. అమరమున 'భుజబాహూ ప్రవేష్టో దోఃస్యాత్ 'అని బాహు శబ్దమును మాత్ర ముదాహరించినను వ్యాఖ్యాతలు ఆకారాంత స్త్రీ లింగముకూడ గలదనియు 'బాహాదోఃబాహోఃప్రవేష్ట' శ్చేతిమంజరీ యనియుఁ దెలిపియున్నారు. సంస్కృతవాఙ్మయమున బాహాబాహవి యనుదానికిఁ బ్రయోగములు లభించునేమో మనము వెదుకవలసి యున్నది.

కన్నడమునఁ బ్రాచీనలక్షణగ్రంథమగు శబ్దమణిదర్పణమున ముష్టాముష్టి ప్రశంసగలదు. అందు ముష్టీముష్టి నుదహరించినటులఁగనఁ బడదు. దాని నిటఁ జూపుదును.

సూ. ఇతరేతర క్రియా సం
 హతమదు తానావుదల్లి మత్తె బహుప్రీ
 హి తగళ్గె మాత్వవిధి సం
 గతమాది పదాంత్యదల్లి చరమక్కిత్వం. (185)

ప్రయోగం. ఖడ్గదిం ఖడ్గదిం మాడువ యుద్ధమావుదదు-ఖడ్గాఖడ్గి.

ముష్టియుం ముష్టియుం మైరయొడ్డి మాడువ యుద్ధమావుదదు ముష్టాముష్టి, ముట్టాముట్టి హెల్లాహెల్లి - దాఋదాటి -దెక్షాదెక్షి- (హాణాహాణి) హాణాహాణి-ఘట్టాఘట్టి-మల్లామల్లి-ఇవు తత్సమంగళ్ ... ...(నంజయ విరచితమగు టీకతోఁ బ్రకటితమైన గ్రంథము) పు. 158.

మదరాసు యూనివర్సిటీవారు లింగనారాధ్యుని వృత్తితోఁ బ్రకటించిన గ్రంథమునఁగూడ (పు. 159), సూత్రానంతరమిట్లు కలదు.

ప్రయోగం. ఖడ్గదింఖడ్గదిం మాల్పయుద్ధం ఖడ్గాఖడ్గి, ముష్టియుం ముష్టియుం మాల్పయుద్ధం ముష్టాముష్టి-హాల్లాహాల్లి-దాటాదాటి-దెక్షాదెక్షి-హాణాహాణి-(హాణాహాణి ?) మల్లామల్లి ...(ముష్టాముష్టికి తద్భవముగ ముట్టాముట్టి గ్రహింపఁబడినది.)

ఈగ్రంథమునుబట్టి కన్నడలాక్షణికులు ముష్టీముష్టి సంగీకరించి నట్లు కనఁబడదు. కన్నడ నిఘంటుకారుఁడగు Kittel కూడ దానిని గైకొని యుండలేదు. ఒకవేళ కన్నడసంప్రదాయమునే యాంధ్రులును గైకొని యుందురా? ముష్టీముష్టికన్న ముష్టాముష్టియే శ్రుతికి హితముగ నుండుటయే దీనికిఁ గారణమని తోఁచుచున్నది.

గ్రంథస్వీకారము.

(1) శ్రీరామకృష్ణవాక్యావళి. (2) శ్రీరామకృష్ణ పరమహంస జీవితోపదేశ సంగ్రహము. (3) శ్రీరామకృష్ణ పరమహంస నీతికథా రత్నములు.

ఈమూఁడు గ్రంథములును మదరాసు శ్రీరామకృష్ణమఠము నుండి శ్రీమాధవచైతన్య బ్రహ్మచారిగారిచేఁ బ్రకటింపఁబడినవి. ఇందు ఆంగ్లభాషయందు Sayings of Sri Rama Krishna అను గ్రంథమునకు మొదటిది యనువాదము. మూలమునఁ బునరుక్తములగు నుపదేశములు తొలగింపఁబడి, నూతనముగ మఱికొన్ని చేర్పఁబడినవి. పెక్కు మూలగ్రంథములనుండి సంగ్రహింపఁబడిన నీతికథారత్నములు చతుర్థఖండముగఁ జేర్పఁబడినవి. జగద్విఖ్యాతయశస్కుఁడగు శ్రీరామకృష్ణపరమహంస, శ్రీవివేకానందస్వాముల యుపన్యాసములు, సూక్తులు, తేటతెనుఁగుభాషలో సర్వజనోపయోగముగ నాంధ్రీకరించి ప్రకటించిన శ్రీరామకృష్ణమఠము వారి భాషాసేవను మనము బాగుగఁ బ్రశంసింపవలసియున్నది. ఇట్టి గ్రంథములు మనదేశమున దేశభాషలలో వ్యాపకముఁ జెందినచో హిందూమతము పునరుద్ధరింపఁబడుననుట కిసుమంతయు సందియము లేదు. శ్రీరామకృష్ణుల యుపదేశరత్నములఁ బ్రకటించుటలో ననువాదకులు నూతనమార్గమును ద్రొక్కియున్నారు. పెక్కు శీర్షికలక్రింద విభజింపఁబడి పరమహంస యుపన్యాసముల సారాంశమును సులభముగ గ్రహింప వీలుగనున్నది. మఱియు శ్రీరామకృష్ణుని జీవితమును, ఉపన్యాసముల సారాంశమును దెలుపు విపులమగు పీఠికయుఁ గలదు. ఉపదేశ వాక్యముల ప్రామాణ్యతను దెలుపు భగవద్గీత, ఉపనిషత్తులు మొదలగువానినుండి ప్రమాణవాక్యములు చేర్పఁబడినవి. శ్రీరామకృష్ణుల యుపదేశములు చిన్నకథలతోఁ గూడి చదువుటకు మనో

జ్ఞముగనుండుటయేగాక వేదాంతవిషయములను సులభముగ గ్రహింప సహకారిగనుండును. శ్రీమాధవచైతన్యుల యనువాదమును సులభమగు శైలిని రచింపఁబడి హృద్యమై యొప్పుచున్నది. శ్రీరామకృష్ణ వాక్యావళిలోని పీఠికయు, నీతికథారత్నములును వేఱుగ ముద్రింపఁబడి 2, 3 గ్రంథములుగ వెలువడినవి.

(4) అభినవచికిత్సారత్నాకరము. (5) ఆంధ్రశారీరశాస్త్రము. (6) కాయశోధనవిధానమగు పంచకర్మచికిత్స.

గ్రంథకర్తలు వైద్యరాజ పాలంకి సూర్యనారాయణకవిగారు. గ్రంథకర్తలును ప్రసిద్ధవైద్యకుటుంబమునకుఁ జెందినవారు. వైద్యవిషయములను గూర్చి సులభమగు పద్యములతో నీరీతిగ్రంథముల రచించుట వీరికి, వైద్యశాస్త్రమునందేగాక యాంధ్రభాషయందును గలయభిమానమును వ్యక్తీకరించుచున్నది. మొదటి గ్రంథమునకు కీ. శే. పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు సహజమగు ప్రహసనరీతిని పీఠికను రచించియున్నారు. వారు వైద్యులెన్నివిధములుగ నుందురో, వారిపాండిత్యములు, హిక్మత్ వైద్యములు మొదలగు వానిని గూర్చి పెక్కువిషయములు వ్రాసియున్నారు. ప్రస్తావవశమున నేటి వైద్యకుటుంబములు, అందలి ముఖ్యవైద్యులను గూర్చియుఁ జాలవిశేషములను దెలిపియున్నారు. శ్రీసూర్యనారాయణకవిగారు తమయనుభవములను గూర్చి రాజమహేంద్రవనగరమున నుపన్యసింపఁ దమమిత్రులు గ్రంథరచనకుఁ బ్రోత్సహించుటచే దీనిని రచించితిమని వ్రాసిరి. శాస్త్రగ్రంథములు పద్యరూపమున నున్నచో వాని ప్రాశస్త్యము చెడునని మన మూహింపరాదు. పూర్వగ్రంథములన్నియు శ్లోకరూపమున నుండుట మనకు విదితమే. సులభగ్రాహ్యముగనున్నచోఁ బద్యములైనను శాస్త్రవిషయములను నిర్మలముగ వివరింపఁగలవు. మొదటిగ్రంథమున వేర్వేఱు రోగములు, వానికి కారణములు, రోగనిదానము, పథ్యాపథ్యములు, చికిత్సలును విపులముగఁ దెలుపఁబడినవి. పీఠికలో శ్రీ నరసింహారావుగారు దెలిపినటుల

విచిత్రములగు ప్రయోగములు దెలుపఁబడుటచే నీగ్రంథము అభినవచికిత్సారత్నాకరమనఁబడినది. రెండవది శారీరశాస్త్రము, ఇందు గర్భోత్పత్తి శారీరనిర్మాణము, శారీరవిభాగము మున్నగు ప్రకరణములు గలవు, ఈగ్రంథమునకు సూర్యనారాయణీయమను నామాంతరముగలదు. వైద్యశాస్త్రమభ్యసింపఁగోరువారు శరీరశాస్త్రము నామూలాగ్రముగఁ బఠింపనియెడల వారిప్రయత్నము నిష్ఫలమగును. చికిత్సావిధానము పూర్తిగ నీశాస్త్రముపై నాధారపడియున్నది. పెక్కుగ్రంథములఁ బ్రస్తావవశమున వర్ణింపఁబడిన శారీరశాస్త్రవిషయముల నొకచోఁ జేర్చి వైద్యుల కుపయుక్తమగురీతిని గ్రంథకర్త లీగ్రంథమును రచించియున్నారు. మూఁడవగ్రంథమున స్నేహ, స్వేద, వమన, రేచన, వస్తికర్మలాచరించు విధానములు వివరింపఁ బడినవి. శ్రీసూర్యనారాయణకవిగా రీగ్రంథములఁ గేవలము వైద్యులకేగాక సాధారణజనులకుఁగూడ నుపయుక్తమగునట్లు రచించియున్నారు. అందఱును వీనిం జదివి గుణమును గ్రహింతురుగాక.

(7) అపనిందాపహరణము- ఈపద్యకావ్యము పైనఁదెలుపఁబడిన శ్రీపాలంకి సూర్యనారాయణకవిగారిచే రచింపఁబడినది. ఇందు వినాయకవ్రతకల్పము, అపనిందాపహరణ మను నైదాశ్వాసముల పద్యకావ్యమునుగలవు. కథయుఁ బ్రసిద్ధమైన, వినాయకుని వృత్తాంతము. శైలి సులభమై మృదువుగనున్నది. మచ్చున కొకపద్యము.

ఉ. చారుసితాబ్జకుందనవ శారద నీరద తారహీరనీ
హారమరాళ రాజ రజతాచల హాస సమప్రభాంగుఁ డా
నారదమౌని దివ్యమునినాథుని గృష్ణుఁ గనంగ నయ్యెడన్
ద్వారక కేఁగుదెంచె బుధవర్గము లెన్నుతియించుచుండఁగన్.

(8) కొండపల్లిచరిత్రము—శ్రీబుద్ధిరాజు హనుమంతరావు, దేవరాజు సూర్యనారాయణరావు కవిసోదరులచే రచింపఁబడినది. కొండపల్లిఖిల్లా చరిత్రమును దెలియఁగోరువారి యుపయోగమునకై కవిసోదరులీ వచనగ్రంథమును రచించిరి. ప్రథమమున నిందుఁ గొండవీటి

రాష్ట్రమునఁగల దుర్గములును గ్రామాదులును వివరింపఁబడినవి. కొండ పల్లిదుర్గ నిర్మాణమాదిగ రెడ్లరాజులు, విజయనగర రాజుల దండయాత్రలు మూలగ్రంథముల సహాయమున సూక్ష్మముగఁ దెలుపఁబడినవి. గ్రంథ మిరువదియారు పుటలయినను బెక్కువిషయములు వర్ణితములు. ఈగ్రంథము గణపవరమునందలి ప్రేమలతాగ్రంథమండలిచేఁ బ్రకటిత మయిన నాల్గవ కుసుమము.

9. ఆంధ్రప్రతిభ—ప్రభాకర లక్ష్మీనరసింహకవులచే రచింపఁబడిన ఖండకావ్యసంపుటమునఁ బ్రథమభాగము. ఇందు ఆంధ్రోద్యమము, ఆంధ్రవిష్ణువు, నన్నయాది ప్రాచీనాంధ్రకవులు, అధునాతనకవులు, పండితులు, రాజకీయవేత్తలు మొదలగువానినిఁగూర్చి ప్రశంసాపద్యములు సమకూర్పఁబడి యాంధ్రప్రతిభ యనుపేరఁ బ్రకటింపఁబడినది. గ్రంథకర్తలకుఁ గల యాంధ్రాభిమానము ప్రశంసనీయము. ఇందలి పద్యములు పాఠకుల మనములందుఁ దమదేశభాషలపై సద్భావములఁ బెంపొందఁ జేసి యాంధ్రాభ్యుదయమునకుఁ జేయూఁతనొసంగు నుద్దేశముతో వ్రాయఁబడినవి. మచ్చునకొకపద్యము.

సీ. శకవత్సరారంభ శాలియౌ శాలివా
    హనుఁ గనినట్టి దీ యాంధ్రభూమి
అఘటనఘటనాపటుఘనధీబంధురుఁ
    డల యుగంధరుఁగన్న దీయాంధ్రభూమి
ఆంధ్రావనీ పాలనావతారుఁడు జిష్ణుఁ
    డౌ కృష్ణుఁ గనిన దీ యాంధ్రభూమి
పాండితీజితవచఃపతి రఘునాథరా
    యలఁ గాంచినట్టి దీ యాంధ్రభూమి
మఱియు నెందఱెందఱో మహితయశుల
సతుల కవితావిహారసంతతులఁ గాంచి
యమలకీర్తిని గన్న దీ యాంధ్రభూమి
యాంధ్రుఁడా! నేఁడు నిను జూచి యాత్మఁగుందు.

10. విజయనగర సామ్రాజ్యమందలి ఆంధ్రవాఙ్మయచరిత్రము ద్వితీయభాగము.

శ్రీ చేకుమళ్ల అచ్యుతరావు, ఎం. ఏ. ఎల్. టి గారిచే రచింపఁబడినది. వెల రు 2-0-0 గ్రంథకర్త లీగ్రంథమును శ్రీ శ్రీ శ్రీ పీఠికాపుర మహారాజుల కంకితమిచ్చిరి. ఆంగ్లమున శ్రీ వారు రచించిన పీఠిక గ్రంథకర్తలను ప్రశంసించుచు నీగ్రంథము నలంకరించుచున్నది. ఆంధ్రవాఙ్మయచరిత్రమును వ్రాసి పెక్కుగ్రంథములఁ బరిశోధనమొనర్చి శ్రీ వీరేశలింగము పంతులుగారును, శ్రీ రామమూర్తిగారును వాఙ్మయచరిత్ర రచయితల కాదర్శప్రాయముగ గ్రంథరచనమొనర్చియుండిరి. వారి యనంతరము పలువురు తమతమగ్రంథముల రచించియున్నారు. కాని యిప్పటికిని సమగ్రముగ వాఙ్మయచరిత్రనిర్మాణము జరిగియుండ లేదు. ఈశతాబ్దియం దందులకు వలయు పరికరములు, శాసనాదికములు లభించినవి; పెక్కు విమర్శకవ్యాసములు బయలుదేఱినవి. నన్నయకుఁ బూర్వమునఁగల యాంధ్రభాషాస్వరూపమునుగూర్చియు, నాఁటి వాఙ్మయమును గూర్చియుఁ బలువురు చర్చించియున్నారు. శ్రీ అచ్యుతరావు గారాంధ్రలోకమునకుఁ జిరపరిచితులగు విమర్శకులు. ఆంధ్రకవులను గూర్చిన వీరివిమర్శనవ్యాసములు పెక్కులు పత్రికలఁ బ్రకటింపఁబడినవి. వీరు విజయనగర వాఙ్మయచరిత్రమును బ్రకటించుటకు మొదలిడి యందు సంగమసాళువవంశముల నాఁటి వాఙ్మయచరిత్రమును బ్రథమ భాగముగఁ బ్రకటించియుండిరి. తుళువవంశము నాఁటి వాఙ్మయము రెండు మూఁడు భాగములుగఁ బ్రకటించుచున్నారు. ఈ రెండవభాగమున కృష్ణరాయల కాలము నాఁటి ముఖ్యములగు కవీశ్వరులగు పెద్దన, తిమ్మన, మల్లన, ధూర్జటి కవులను గూర్చియు విపులముగఁ జర్చించియున్నారు. వారి కేలికయగు కృష్ణరాయల చరిత్రము, నతని యాముక్తమాల్యదయు మూఁడవయధ్యాయమున విమర్శింపఁబడినవి. తుళువవంశపు చరిత్రము ప్రథమాధ్యాయమున వాఙ్మయచరిత్రమునకు వలయు నట్టిది

దిఙ్మాత్రముగ నీయఁబడినది. తుళువనరసింహరాయల కాలపు గ్రంథ
మగు మాడయ్యకవి మైరావణచరిత్రము ద్వితీయాధ్యాయమునను,
వెన్నెలకంటి సూరన్న విష్ణుపురాణము నెనిమిదవ యధ్యాయమునను
చేర్పఁబడినవి. గ్రంథకర్త లాయాకవులను గూర్చియు, వారికి సంబంధిం
చిన వాఙ్మయచరిత్రాంశములను గూర్చియు విపులమగు ప్రకరణముల
రచించియున్నారు. వారి యభిప్రాయములలోఁ గొన్నిటిని మన మంగీకరిం
పకపోయినను, వారి కార్యదీక్షయు, భాషాభిమానమును బ్రశంసింప
వలసి యున్నవి. పత్రికలయందు రచింపఁబడిన విమర్శకవ్యాసములకుఁ
బూసగ్రుచ్చినరీతిని బ్రతివిమర్శన మొనర్చుటకుఁ దలపెట్టినచో గ్రంథ
ములు పెరుఁగుటయేగాక చదువుటకు విసువు పుట్టింపకమానవు. వాఙ్మ
యచరిత్రముల ముఖ్యవాదాంశములఁ గైకొని వాని విషయమై తమ
యభిప్రాయము లిచ్చినఁ జాలును. మనుచరిత్రమునుగూర్చి వ్రాసిన విష
యములతోఁ దనివిచెందక గ్రంథకర్తలొక యనుబంధమును గూడ
రచించి శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారి వ్రాఁతలను విమర్శించిరి. కృష్ణరా
యల భార్యలనుగూర్చి వీరు వ్రాసిన విషయములను జరిత్రకారులంగీక
రింపక పోవచ్చును. విపులమగు చర్చలతోఁ గూడిన గ్రంథము లభి
ప్రాయభేదములకుఁ దావొసంగక మానవు.

మనుచరిత్రాది ముఖ్యప్రబంధములకుఁ గథాసంగ్రహము, మూల
కథాసంగ్రహము, పాత్రముల ప్రత్యేకవిమర్శనములును ననవసరములని
తోఁచెడిని. మూలగ్రంథములను అధ్యాయములను దెల్పి మూలాతిరిక్త
వ్యతిరిక్తవిషయములఁ దెలిపినఁ జాలును. ఆంధ్రీకరణమునఁ గలవింతలఁ దెలుపు
చో మూలశ్లోకములు నీయవచ్చును. కృష్ణరాయల యాముక్తమాల్య
దనుగూర్చి పెద్దన యీగ్రంథమును రచింపలేదని వీరు చర్చించి నిర్ణ
యించినది సమంజసమే. అయినను పెద్దనాదులు దాని నచ్చుటచ్చుటఁ బరి
ష్కరించి యుండవచ్చునని యొక చోటను, గురువులముఖమున తత్త్వసం
ప్రదాయముల నేర్చికొని 'తాను పద్యరూపమున నల్లి కాని, లేక వారిచే

వ్రాయించికాని తన గ్రంథమం దిమిడ్చికొని యుండవచ్చునని మఱియొక చోటను వీరు వ్రాసిరి. అది ఆముక్తమాల్యదాకర్తయగు కృష్ణరాయలకుఁగాని, వాఙ్మయచరిత్రకారులకు తమకుఁగాని గౌరవము నాపాదింపదు. అట్టి వ్రాఁతలును నిరాధారములు. ఊహాజనితములు. రాజకవుల గ్రంథము లాస్థానకవులు రచింతురను ప్రవాదము నేఁటిదికాదు. గ్రంథకర్తృత్వమునుగూర్చి లాక్షణికగ్రంథప్రామాణ్యము నంగీకరింప వీలులేదు.

శ్రీ అచ్యుతరావుగారు రాయాకవులను గూర్చి వ్రాయుచుఁ గథావిధానము, శైలి, భావము, రసపోషణము మొదలగువానిని విపులముగ విమర్శించి తమ యభిప్రాయములఁ దెలిపిరి. పెద్దన తిమ్మన రామరాజభూషణులలోఁ దరతమముల నేర్పఱుప యత్నించిరి. వారి యభిప్రాయములతోఁ బూర్తిగ మన మంగీకరింపక పోయినను, వారి విమర్శనవాక్యములు మన కాదరణీయములు; మహాకవులలోఁ దరతరముల నేర్పఱుప యత్నించినచో నిట్టి భేదాభిప్రాయములు తప్పవు. ఆయా గ్రంథముల ప్రాశస్త్యము, వాని దేశకాలములు, మూలానుసరణాదులు, ఇతివృత్తము మొదలగువానిపై నాధారపడియుండును. స్త్రీఋతువర్ణనాదులయందాధునికులకు రుచింపని యుత్ప్రేక్షాదికములు మనకవులు పదియవ శతాబ్దపు సంస్కృతవాఙ్మయమురీతుల నవలంబించుటచేఁ గలిగినవి. గొప్ప కావ్యములందును భాణాదులయందును శృంగార మతివ్యాప్తిని గాంచినది. అందులకు నాఁటి రాజాస్థానములు, సాంఘికజీవనము కారణములై యుండును. అట్లుగానిచోఁ దంజాపురమధురవాఙ్మయముల నమర్థింప నెవ్వరికి వీలుండును? ఆంధ్రవాఙ్మయము బయలువెడలు నాఁటి కేసంస్కృతవాఙ్మయము క్షీణదశయందుండి కాళిదాసాదుల మార్గమును వీడి మాఱుత్రోవల నడచినది. అది కొంతవఱకు దేశభాషలఁ బ్రతిబింబితమైనది. విమర్శకు లట్టిపరిణామములను దేశకాలములను గుర్తెఱిఁగి విమర్శనముల నొనర్పవలసియున్నది. సాత్త్విక, రాజస, తామసకవు

లనియు, ఉపన్యాసక శైలి, సహజశైలి, పండితులను దృష్టిపథముంచుటకై తెచ్చిపెట్టుకొనిన శైలి యనియు మొదలగు గ్రంథకర్తల విభాగము లాదరణీయములు గావు. ఘనచతురంతయాన మహాగ్రహార సన్మానమున, కమలాబ్జముఖులు దేవేరులుగాక అను వానిని గూర్చి వీరు వ్రాసిన వాక్యములు విమర్శింపఁదగి యున్నవి.

గ్రంథకర్తలు చాల శ్రమపడి పెక్కువిషయములఁజర్చించి విజయనగర వాఙ్మయచరిత్రమున రెండుభాగములఁ బ్రకటించిరి. మిగిలిన రెండుభాగములనుగూడఁద్వరలోఁ బ్రకటించి కృతకృత్యులయ్యెదరుగాక.

11. సాంప్రదాయికవిజ్ఞానం (పాతపాటలు)— మొదటిభాగం టేకుమళ్ళ కామేశ్వరరావుగారిచేఁ గూర్పఁబడి ప్రకటింపఁబడినది. సాంప్రదాయిక విజ్ఞానముయొక్క ప్రాముఖ్యతనుగూర్చి వీరు 1933 లో భారతిలోఁ బ్రకటించిన వ్యాసముకూడ నిందుఁజేరుగనీయఁబడినది. ఆంధ్రమునఁ గల లోకోక్తులను, జాతీయములను, జానపదములను సమకూర్చి ప్రచురణ మొనర్చుట యాంధ్రభాష కత్యంతావశ్యకమని యంద ఱంగీకరించిన విషయమే. వాఙ్మయమున వానికిఁ గల స్థానమును గూర్చిన చర్చలనవసరము. ఇట్టి పదములను సేకరించుటలో శ్రీ నేదునూరి గంగాధరము గారు మున్నగువారు తీవ్రప్రయత్నముల జరుపుచున్నటులఁ దెలియుచున్నది. వారివారి ప్రయత్నములు శ్లాఘనీయములు. గ్రంథకర్తలును మిగిలిన భాగముల నచిరకాలమునఁ బ్రకటింతురుగాక.

12. కలువలు- 13. పాలపిట్ట- 14. మిణుగురుపురుగు.

శ్రీ టేకుమళ్ల కామేశ్వరరావుగారు రచించిన ఖండకావ్యముల సంపుటములు. ఇందు మొదటిది 'గ్రాంథికలక్షణాలలోవున్న ఖండకావ్యము,' లని వారే తెలిపియున్నారు. మిగిలినవి వ్యావహారిక భాషలో నున్నవి. అందు 'పాలపిట్ట' 'మిణుగురుపురుగు'లోని గేయములు బాలురకొఱకుద్దేశించినవి. యమకింకరులవలెఁ గన్పడు నుపాధ్యాయులు భారత భాగవతపద్యములు, సంస్కృతశ్లోకములు వల్లె వేయించెడి పూర్వపు

విద్యావిధానము నచ్చక నవీనులు బాలుర కానందమును గూర్చుటకై రచించిన గీతములఁట! ఇందలి సత్యాసత్యతలను, యానందదాయకత్వమును, ప్రయోజనమును బాఠకులు విమర్శింతురుగాక.

గ్రంథకర్తలు తమ 'కలువల' కుపోద్ఘాతమును వ్రాయుచు 'ఇప్పటి పద్యకావ్యశైలి సామాన్యంగా సంస్కృతమని నాఅభిప్రాయం. తెలుగుకవిత్వం తెలుగుభాషలోనే చెప్పాలి-తెలుగులిపిలో రాసే సంస్కృతంలో కాదని' వ్రాసిరివీరియభిప్రాయము కవిత్వమునదీర్ఘములగు సంస్కృత సమాసము లుండ రాదనియేయగును. అట్లుగాక సంస్కృతపదములను, తత్సమ తద్భవములను వదలి, యచ్చతెనుఁగుననే కవిత్వమును రచింపుచున్నచో నట్టిరచన లెట్లుండునో పాఠకు లూహింతురుగాక. పది శతాబ్దములనాఁటి సంస్కృతభాషాసంబంధమును త్యజించుట కష్టసాధ్యమనియే మాతలంపు.

15 కోపదారి మొగుఁడు—ఇదియొక సాంఘిక నాటకము. శ్రీ టేకుమళ్ల కామేశ్వరరావుగారిచే రచింపఁబడినది. సంఘసంస్కరణార్థ మీగ్రంథమును రచించితిమని వారు పీఠికలో వ్రాసియున్నారు. ఇది వ్యావహారిక భాషను రచింపఁబడిన అయిదంకముల వచననాటకము. సంభాషణమున కనుగుణమగు సులభమైన శైలిని గలిగియున్నది. ఇందు స్కూల్లో యినస్పెక్టరు శంకరశాస్త్రి యకారణమగు కోపమును దెచ్చికొని భార్యను హింసించుటయు, యవమానించుటయు, మొదటి రెండంకముల వర్ణింపఁబడినవి. అతని భార్య చిట్టెమ్మ పతివ్రతయగుటచే సహజమగు సహనమును వహించి తుదకు జ్వరముచే మరణించును. ఇది మూఁడవయంకము. సంఘమునఁగల మిగిలిన దురాచారములు, విధవావివాహములు, ఉద్యోగుల లంచగొండితనము, అమ్మలక్కల సంభాషణములు, వర్ణవ్యవస్థ, యందులకుఁ గారణము, స్త్రీవిద్య మొదలగు పెక్కువిషయము లాయా పాత్రల సంభాషణములఁ జర్చింపఁబడినవి. ప్రథమ ద్వితీయాంకముల యందే గ్రంథమున ముఖ్యవిషయము వర్ణితము. మిగిలిన చర్చలచే

వస్త్యైక్యము కొంత చెడినదని యూహింపవలసియున్నది. గ్రంథముచివర శ్రీరామమూర్తి పంతులుగారికిని గ్రంథకర్తలకును భాషనుగూర్చిన యభిప్రాయభేదములు దెలుపఁబడినవి. అట్టివి వ్యావహారికభాషకు సహజములే. నియమముల నేర్పఱచుకొనక నెవరికిఁ దోఁచినరీతిని వారు వ్రాసినచో భాష భిన్నత్వమును జెందుటయేగాక యపభ్రంశముల కాలవాలమగును. శ్రీరామమూర్తిపంతులుగారి మార్గమునుగూడ వ్యావహారికభాషావాదులు వీడియుండుటచే వారు తమభాష క్రిందటి శతాబ్దము నాఁటిదని వ్రాసికొనవలసి వచ్చినది.

16 భాషోద్ధారక శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిలుగారి సమ్మాన సంపుటము—

త్రిలిఙ్గపత్రిక రజతోత్సవమున నీసంచిక ప్రకటింపఁబడినది. శ్రీ వేంకటేశ్వరశాస్త్రిలుగారును వీరితండ్రిగారగు శ్రీరామస్వామిశాస్త్రిగారును ప్రాచీనాధునాతన గ్రంథముద్రణమువలనను త్రిలిఙ్గాది పత్రికలను నడపుటవలనను ఆంధ్రభాషకుఁజేసిన యపారమైన సేవ నాంధ్రలోకమంతయుఁ బ్రశంసింపవలసియున్నది. క్రీ శ. 1854 లోనే ముద్రణాలయము నేర్పఱచి, ముఖ్యగ్రంథముల నచ్చొత్తించి శ్రీరామస్వామిశాస్త్రిగారు C. P. బ్రౌను మున్నగు మహనీయుల ప్రశంసను బడసిరి. వీరి సేవనుగూర్చిన ముఖ్యవిషయములన్నియు గ్రంథమున కుపోద్ఘాతమున నీయఁబడినవి. పండితులు, ఉన్నతోద్యోగులు, భాషాభిమానులు తమ సందేశములను, ఆశీస్సులను గద్యపద్యరూపమున నుత్సవ సందర్భమునఁ బంపిరి. అవియన్నియు గ్రంథాంతమునఁబ్రకటింపఁబడినవి. అవిగాక సుప్రసిద్ధపండితవర్యులచే రచింపఁబడిన వ్యాసములు గద్యపద్యాత్మకములు మొదటిభాగమునఁ గలవు. ఈరజతోత్సవసంచిక సర్వాంగసుందరముగఁ జక్కని ముద్రణముతో వెలువడినది. శ్రీవేంకటేశ్వర శాస్త్రిగారు తమతండ్రితాతల మార్గమునఁ జేయుచున్న యాంధ్రభాషాసేవ నిత్యాధికముగ నొనర్చి యాంధ్రుల ధన్యవాదములను గ్రహించుచు చిరకాలము వర్ధిల్లుదురుగాక యని యాశించుచున్నాము.

వ. అని సకలకవినికరంబులు వినుతింప సంతతాతిథిపూజనాపరాయణుండై
వంశకర్తయగుచు నుండె నంత.

గీ. రసికుఁడైనట్టి సురధాణిరంగఘనుఁడు
కీర్తి విలసిల్లు సూతకికృష్ణమంత్రి
తనయయగు వీరమాంబ నుత్సాహలీల
పరిణయంబయ్యె కుల మెల్ల భాసురిల్ల.

క. భూరిగుణ వీరమాంబె (బిక ?)
ఆరయఁగా నన్నపూర్ణ యట్లగుటసువిూ
కోరిన రుచిరాన్నము ల
వ్వారిగ నిడు జనుల కెల్ల వాత్సల్యమునన్.

క. ఆవీరమాంబవలనన్
కోవిదుఁడగు రంగఘనునకున్ గలిగిరి స
ద్భావులగు సుతులు మువ్వురు
శ్రీ వెలయఁగ నొక్కతనయ శేఖర లీలన్.

సీ. హరిగుణకీర్తనాయత్తచిత్తుండగు
దాక్షిణ్యశాలి కోదండపతియు
దానైకశీలతా ధర్మవిస్ఫురణల
మహితుఁడౌ సింగ(య)మంత్రిఘనుఁడు
పటుసత్యభాషణ బంధుర...మణముల
వినుతికెక్కిన యట్టి వెంగళప్ప
వీరికిఁ బెద్దయై వినుతపతివ్రతా
రత్నమై తగునట్టి రాఘవాంబ
దనర మువ్వురు సుతులొక్క తనయ గలిగె
వంశ మభివృద్ధియై చాల వసుధ వెలయ
ప్రబల సలఘుంటసురధాణిరంగఘనుని
పుత్రపౌత్రసమృద్ధిచేఁ బొలుపు మీఱె.

వ. మదీయానుజు లెట్లనిన.

క. రంగనమంత్రి సుతుండగు
సింగంబు ...టంబురిమ్మ్మ చెవి సోఁకిన యా
సింగములకు బెదరిన మా
తంగములన రిపుచయంబు తత్తర మందున్.

ఉ. దానవినోది ఘంటసురధాణిఘనుండగు వెంగళప్ప తా
దానము సేయ... ... ...
తరువాత గ్రంథపాతము.

తుదిభాగము :—

సీ. శ్రీకరనందవరీకాగ్రగణ్యుండు
వహిమీఱు గుడిపాటి వంశభవుఁడు
బిరుదుగా నవఘటీసురధాని పేరంది
మహితుఁడౌ వెంగళమంత్రిపౌత్రుఁ
డతులితుండగు రంగయామాత్య తనయుండు
వీరమాంబానందవృద్ధికరుఁడు
సింగన వెంగన శ్రీనిధు లనుజులై
భాసిల్లు కోదండపతి ఘనుండు
సరసకవితాచమత్కార సార్వభౌముఁ
డవని శ్రీరంగనాథ దయాశ్రయుండు
నెలమి రసమంజరిని రచియించె నందు
సరణిగాఁగఁ దృతీయగుచ్ఛంబు దనరు.

వ. ఇది చత్వారింశద్దళత్పద్యంబులును పంచదశవచనకేసరంబులుం దగు తృతీయగుచ్ఛము సంపూర్ణము.

క. శ్రీరంగనాయకా నవ
నీరజసమపాదములను నేఁ బూజింతున్
శ్రీరంజిల్లు (ల?) రసమంజరి
సూరిస్తుతపారిజాత సుమమంజరిగన్.

వ. ఇది పుస్తకం కర్నూలులో శ్రీపలికుఁ సుధాకరులైన గానవిద్యాపారం గతులైన కోనకోట వెంకట్రాయవారి తనుజునికొరకు తిరుమల స్వామి వ్రాసియిచ్చిన రసమంజరిపుస్తకం.

44. రసమంజరి 2993.

గుడిపాటి కోదండకవి విరచితము.

ఇందు 13 పత్రములు గలవు. వ్రాఁత బాగుగలేదు. తప్పులు మెండు. పత్రములు శిథిలములు. కొన్ని పత్రములు నడుమ లోపించినవి. పై ప్రతిలో నున్న కృతికర్తవంశానుక్రమణికపద్యము లిందును గలవు. అసమగ్రము.

45. రసమంజరి. 148.

నారాయణకవి ప్రణీతము. రఘునాథభూపాలున కంకితమీయఁబడినది సమగ్రము.

ఈప్రతిలో 100 పత్రములు గలవు. తొలుత 20 పత్రములు భానుదత్తవిరచితమగు సంస్కృతరసమంజరి. తరువాత 52 పత్రములు నారాయణకవి విరచితమయిన తెలుఁగురసమంజరి. ఆవెనుక 28 పత్రములు సంగీతరత్నాకరము (సంస్కృతము). వ్రాఁత బాగుగనే యున్నది. తప్పు లంతగ లేవు. గ్రంథపాతము లేదు. రసమంజరి తుదిని "పచ్చిమిరియం ఆదినారాయణప్పగారి కుమారులైన వీణె కృష్ణయ్యగారి సుతులైన వీణె కుప్పన్నయ్యగారి పుత్రుఁడా వీణె సుబ్బయ్య స్వహస్త లిఖితముగా వ్రాసినది. రాక్షసనామసంవత్సరం, దక్షిణాయణం వర్షరుతు శ్రావణశుద్ధషష్ఠి స్థిరవాసరం యీశుభదినమందు వ్రాశి అయినది" అని కలదు.

తెలుఁగు రసమంజరి—ప్రారంభము:—

క. శ్రీరంగస్థలవక్ష
స్ఫారశ్రీవత్సకౌస్తుభ ప్రభలు తమ

సూనృతులఁగేరున్ మీఱున్
శ్రీరంగస్థలపతిని భజింతును భక్తిన్.

ఉ. వల్లభు నుల్లమందు కృతవాసయగున్ దన దివ్యదేహమ
త్యుల్లసితద్యుతిన్ వెలిఁగఁ దోఁచె ననన్ దదురస్స్థలంబునన్
జెల్లువడిన్ నిరంతరము చేరి వసించు సరోజపాణి మ
త్తల్లియభీష్టసిద్ధి సతతంబు నెసంగ నొసంగు నెంతయున్.

క. వినతిగొనరింతు మలయ
ల్లునికి నటనచలితమకుటలుఠదమరధునీ
ఘనతరతరంగబింబిత
వనజారికలాసహస్రవల్గనగతికిఁ.

... ...

... ...

క. పురభంజన కనదంజన
ధరకంజనయనదరోదితశుభోన్నతికిన్
పరరంజన జనరంజన
భరసంజననీయభువనభరణస్థితికిన్.

క. ఖరనరపరమద విదలన
కరకరతల కలితలలిత కరవాలునకున్
స్ఫురదసదృగచిరరుగతిరు
చిరసుదృగభిసరణజమనసిజలీలునకున్.

క. దేవద్విజభక్తునకు ద
యావిలసిత దీనరక్షణాసక్తునకున్
సేవక సంరక్తునకున్
కేవల రసమయపదార్థ కృతియుక్తునకున్.

క. సాధుసమేధన సాధన
గోధనయూధునకు రాజగోపాలమహీ

నాథజునకు హృతవైరీ
రాధనునకు కోటివిజయరఘునాథునకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా నొనర్పంబూనిన యాంధ్ర రసమంజరి యను మహాప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

ఆశ్వాసాంతపద్యములు:--

మ. ఇది యొప్పున్ మహివీర రాఘవ మునిప్రేంఖత్కృపాధ్యక్షుభ
ద్రదసర్వోత్తర సంస్కృతాంధ్రకవితా భాగీరథీనిర్ఝర
ప్రదనారాయణ సత్కవీంద్రరచితంబై యాంధ్రవాఙ్మంజరీ
సదనంబై రసమంజరిన్ మొదటియాశ్వాసంబు భాసిల్లుచున్.

తుదిపద్యము :—

శా. వన్నెల్మీఱఁగ నుల్లసిల్లిన భరద్వాజీయ గోత్రార్ణవో
త్పన్న శ్రీ గొనుసూరిచంద్రుఁడు దలిర్పన్ వెంకటాచార్య శ్రీ
మన్నారాయణ సత్కవీంద్రుఁ డొనరింపన్ రమ్యమై యాంధ్రమై
యన్నన్నా రసమంజరీకృతి చతుర్థాశ్వాస మొప్పెన్ దగన్.

"నవసాలపురమునకుం జెందినటి నగరి ధీరపై సంకితముగా శ్రీ మన్నారాయణంగారు జేసిన రసమంజరి."

46. కావ్యాలంకార చూడామణి 555.

ఇందు 105 పత్రములు గలవు. తొలుతటి 31 పత్రములందు ఆంధ్రనామసంగ్రహము ఆంధ్రనామశేషము, ఆంధ్రరత్నాకరమనుగల వు తక్కిన 74 పత్రములందును విన్నకోట పెద్దనచే విరచితమయిన కావ్యాలంకారచూడామణి కొంతభాగముగలదు. వ్రాఁత మంచిది. తప్పులంతగలేవు. ఉన్నంతదనుక గ్రంథపాతము లేదు. పత్రములు మంచి స్థితిలోనున్నవి. వ్రాయసగాని పేరు లేదు.

ఇటఁ గావ్యాలంకారచూడామణి తృతీయ, పంచమ, సప్తమోల్లాసములు మాత్రము సమగ్రముగా వ్రాయఁబడినవి.

47. లక్షణగ్రంథము.

ఇది 100 పుటలుగల కాగితపుప్రతి. మొదటను చివరను పత్రములు శిథిలమయి, కొలుత నైదుపత్రములు లోపించినవి. మిగిలిన పత్రములలో 14 పత్రములు అడిదము సూరకవి రచియించిన కవిసంశయవిచ్ఛేదనమును, రెండు పత్రములు ఈకవి రచియించిన చంద్రాలోకమును, ఆవెనుక 30 పత్రములు కూచిమంచి తిమ్మకవి రచియించిన సర్వలక్షణసారసంగ్రహమును గలవు. చంద్రాలోకముతుది నీగద్యము గలదు.

"నందననామ సం॥ర ఆశ్వీజ బ॥ ౧౦ ఆదివారం నర్కి యీచంద్రాలోకమను, నలంకారశాస్త్రమును, కవిసంశయ విచ్ఛేదనంబను లక్షణగ్రంథంబును, మంత్రిప్రగడ కామరాజుగారు వ్రాసిన ప్రతినిజూచి త్యహాడీ నారాయణప్పగారి కుమారుఁడు పట్టాభిరామయ్య వ్రాశి, శ్రీ శ్రీ శ్రీ నందాపురాన్వయాంభోధి పూర్ణచంద్రుఁడును, శ్రీశంకరవంశసుకీర్తిముక్తంబును నగు శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవ మహారాజులుంగారి దివ్యసన్నిధిని దాఖలు శాయడమయ్యినది."

కవిసంశయవిచ్ఛేదనము.

ప్రథమతరంగముసఁగొంతయును, ద్వితీయ తృతీయ తరంగములు సమగ్రముగాను వ్రాయఁబడినవి.

ఆరంభము :—

క. తొడిగియను పల్కుచోటను
దొడియని పల్కవిదల్ గృతులఁ జెప్పసగున్
మృదుఁడు మెయిపాప తొడవులు
తొడిమెంతయు వింతకాంతితో నొప్పె నసన్.

చ. పొలుపుగఁ బూసికట్టి తొడి భూతి విభూతి ... ఇత్యాది.

హృదయము, యెద, డెంద. ఉష్ణము, వెచ్చ, వెట్ట. శ్యామ, చామ, చాన. కుద్ధిము, కొండ, గట్టు. ప్రౌఢ, ప్రోడ.

గద్యము. ఇతి శ్రీమదశేష మనీషిహృదయంగమమృకుపదసీరంధ్రశుద్ధాంధ్రరామాయణఘటనావైదుషీధురంధర బాలభాస్కరకవితనూభవ సరసకవిత్వవైభవ సౌజన్యనిధాన సూరయాభిధానప్రణీతంబైన కవిసంశయ విచ్ఛేదనంబను లక్షణంబునందు సర్వంబును తృతీయతరంగము.

చంద్రాలోకము.

మొదటిభాగము లోపించినది.

ప్రారంభము :—

...ర్థము పాయు సిధ్యర్థయత్న
మునను సాక్షాత్కరించిన నోనరునదియు
కోరి సిద్ధంబు నౌషధి వేరుద్రవ్య
నతని చేనిది సాధితంబయ్యె ననఁగ.

తుదిభాగము :—

గీ. కార్యకారణములకు నైక్యమగునేని
కృతులఁగొందఱు హేత్వలంకృతియటంద్రు
సత్కవులు గోర మానివాసములు వేంక
టేశ్వరకటాక్షములసంగ నిందుమౌళి.

గద్య:-ఇది శ్రీమదశేషమనీషి హృదయంగమమృకుపదసీరంధ్రశుద్ధాంధ్రరామాయణ ఘటనావైదుషీధురంధ రాడిదము బాలభాస్కరకవితనూభవ సరసకవిత్వవైభవ సౌజన్యనిధాన సూరయాభిధానప్రణీతంబైన చంద్రాలోకంబునందు సర్వంబు నేకాశ్వాసము.

సర్వలక్షణసారసంగ్రహము.

కూచిమంచి తిమ్మకవిప్రణీతము.

ఆరంభము :—

ఉ. శ్రీనగజాఘనస్తన విసృత్వర నంకుమదైణనాభిపం
కానిశవాసితస్ఫుట భుజాంతరుఁ డిందుసుధాపయస్సదృ

గ్భాచుతకీర్తి పీఠపురకుక్కుటలింగ మహాప్రభుం డశే
షానతభక్తపాలనపరాయణుఁ డీవుత మాకభీష్టముల్.

ఇది మొదలుగ ద్వితీయాశ్వాసమున "చక్కటి పదముల కుదాహరణలు. నాచనసోముని వసంతవిలాసము :—

క. అత్తఱి విటనాగరికులు
చిత్తములు వసంతకేలి చిగురొత్తంగా
మొత్తములు గట్టి తీర్చిరి
ముత్తెపుజల్లులకుఁ దోడి బూరటిగొమ్మల్."

అనునంతవఱకు వ్రాయఁబడినది

48. వైకృతచంద్రిక. 4109

ఇది 19 పత్రములుగల కాగితపుప్రతి. వ్రాఁత బాగుగనున్నది. తప్పు లంతగలేవు. వ్రాయసగానిపేరు గానరాదు.

మంచల్ల వాసుదేవ విరచితమగు నాంధ్రవ్యాకరణగ్రంథము. లక్ష్యము లాంధ్రమునను, విషయము సంస్కృతమునను గలవు.

సంజ్ఞా, సంధి, అజంత ప్రకరణములు సమగ్రముగను, హలంత ప్రకరణమునఁ గొంతభాగమును వ్రాయఁబడినవి.

ఆరంభము :—

ఆంధ్రశబ్దార్థతాత్పర్యం జ్ఞాతుం వైకృతచంద్రికాం
మంచల్లవాసుదేవేన రచితాం విలిఖా మ్యహం.

సూత్రము:-సిద్ధిర్వ్యవహారాచ్ఛ. సిద్ధిర్మాత్రిలింగవ్యాకరణ సంబంధినీ. సా లోకవ్యవహారా ద్భవతి. యతః ఖ ప్రభృతివర్ణైః ద్విర్వచనేన విరహిత శ్శబ్దోచ్చారో లౌకికవ్యవహారా దేవోపలభ్యతే.

తుదిభాగము:—హలంతప్రకరణము.

బహువచనాడ్డిజ్. బహువచనాద్విహితా దాపత్రయాత్ డిజ్ స్యాత్. వగలాడి, వన్నియలాడి. వికృతితద్భవాభ్యా మిత్సితౌ. ఇత్సితౌ యా తౌ వికృతితద్భవాభ్యాం క్రమేణ భవతః.

52. లక్షణగ్రంథము 2808.

ఇది యొక లక్షణగ్రంథము. 11 పత్రములు గలది. వ్రాత బాగు గనేయున్నది. పత్రములు క్రిమిదష్టములు. గ్రంథకర్తపేరు తెలియరాదు. గణములు తదధిదేవతలు, వారలిచ్చుఫలములు, మాతృకాధ్యానమును లక్షణలక్ష్యములతో వ్రాయఁబడినవి. లక్షణములు కొన్ని కవిజనాశ్రయమునుండి గైకొనఁబడినవి. అసమగ్రము.

ఆరంభము:—

క. శ్రీకాంతాది ప్రియవాక్
శ్రీకాంత జగత్రయైక సేవితనుత వి
ద్యాకాంత దివ్యకావ్య స
దేకాంత నితాంత... మీాపుత మాకున్.

తుదివచనము :—

స్నేహత్రాన ప్రసవార్థనాకాలో ... ...

53. లక్షణగ్రంథము 4154.

ఇది తొమ్మిదిపత్రములు గలది. వ్రాత బాగుగనేయున్నది. తప్పులంతగ లేవు. వ్రాయసగానిపేరు గానరాదు. కవిపేరు తెలియదు. కొన్ని యతులలక్షణములును, వర్ణగణదేవతాఫలవివేచన మిందువ్రాయఁబడినది.

54. ప్రయోగసారము 1326.

కాచిరాజు బసవన ప్రణీతము. ఇది 19 పత్రములు గలది. వ్రాత బాగుగనే యున్నది. తప్పులంతగ లేవు. పత్రముల కొనలు తునిఁగినవి. వ్రాయసగానిపేరు లేదు. అసమగ్రము. ప్రారంభము :—

శ్రీరామ :—ప్రయోగసారము.

శా. శ్రీభూమీాతనయా వివాహమునకున్ శ్రీకంఠచాపంబు...
ల్లాభోం... బుగ... ... ... ధుర్యుండు లీలోచిత
శ్రీభామాపతి రామభద్రుఁడు దయన్ జెల్వొందఁగా సర్వవి
... ...నన్ను నిజదాస్య స్వీకృతిన్ బ్రోవుతన్.

క. నాతల్లి జనకతనయన్
జేతోవీథి న్నుతింతు స్థిరమధురవచ
శ్చాతుర్యధుర్యకవితా
............ల సంతతామోదమునన్.

క. గణనాథు నెంచి వాణిన్
గణుతించి సనాతనాధునాతనకవులన్
ప్రణుతించి శ... ... ...
గుణములు నొక కొన్ని సారెకును నుతిగొనుచున్.

క. రసఁ గాచిరాజు ఘనుఁడను
బసవన కరియనను రసిక ... ... ధా
రసఘుటికా మధురవచో
విస్ఫురకవితావిశేషవిదుఁడ్ఁ బుధుఁడన్.

క. ఘనతను బ్రయోగసారం
బనులక్షణ ... ... మైతగఁ గృతిగా
నొనర రచియింతు సత్కవి
జనములు భళిరే యటంచు సన్నుతిసేయన్.

క. శ్రీరామ నీదుకృతినై
సారంబగు నీ ప్రయోగసారంబు చమ
త్కారము మీఱఁగ యతులా
కారము తేర్పఱతు దాని క్రమ మెట్లనినన్.

చాలవఱకు గణాధిదైవతాదిలక్షణము లిందు కవిసర్పగారుడ మునుండి యొసఁగఁబడినవి.

కావున కాచిరాజు బసవన యీప్రయోగసారమను లక్షణగ్రంథ మును గూడ రచియించియుండనోపు. తొలుత 13 పత్రములందు అక్ష రగణవిచారము గలదు. ఇంకను గొన్ని పత్రములుండనోపును. అవిలోపిం

చినవి. 14 వ పత్రమున ప్రయోగసారమను శీర్షకముతో నారంభింపఁ బడినది.

ప్రారంభము :—

"అనిలుం డీశుఁడు స్వాతి తారరుచి" ఇత్యాదిపద్యము.

ఇది కవిసర్పగారుడములోనిదే.

తుదిభాగము :—

సకారాంతాలకు లక్ష్యము :—

ఉ. నాతులు చూడ నాత్మసదనంబుల శత్రుకుమారులందమున్
జాతురు చూచి మీసములు సూడక ......

55. యతిప్రాస విలాసము 4059.

ఇది 40 పత్రములు కలది. తొలుత 21 పత్రములు యతిప్రాస లక్షణలక్ష్యములు. ఆవెనుక 19 పత్రములు పైఁడిపాటి లక్ష్మణకవి విరచితమైన ఆంధ్రనామసంగ్రహము. తొలుతటి 9 పత్రములకొనలు తునిఁగినవి. వ్రాఁత బాగుగ నున్నది. తప్పులంతగ లేవు. వ్రాయసగాని పేరు తెలియరాదు. సమగ్రము.

ఇఁక నీలక్షణగ్రంథమున యతిప్రాసప్రకరణములు రెండును లక్షణోదాహృతులతో వ్రాయఁబడినవి. కవిపేరు తెలియరాదు. వేంకటేశ్వరున కీ గ్రంథ మంకిత మీయఁబడినది. లక్షణముదెల్పు పద్యము లన్నియు కవి స్వయముగ రచియించినవియే. ఇందు 45 యతులు పేర్కొనఁబడినవి. ప్రాసము లిరువదినాలుగు

క. ప్రాసము లిరువదినాలుగు
ధీసన్నుత యతులు నల్బదియు నైదగుచున్
భాసిల్లు యతిప్రాసవి
లాసము విను వేంకటాచలప్రభుదేవా.

ఇందు లక్ష్యములు, భారతము, ఉత్తరరామాయణము, సోముని హరివంశము, శ్రీనాథుని వీథినాటకము, పెద్దనమనుచరిత్రము

సకలకథాసారము, రాఘవపాండవీయము మున్నగువానినుండి గైకొనఁబడినవి.

ప్రారంభము :—

వర్ణోత్పత్తిక్రమంబును, ఆంధ్రవర్ణప్రకరణ యతివర్ణజనకసంబంధ బాంధవ ప్రకారంబును, తద్యతిభేదంబులును, వివరించెద నవధరింపుము.

పర అనే ఉపసర్గకు ఆదినారాయణచరిత్ర:—

ఉ. శ్రీయుతలోచనోజ్జ్వలమరీచులు భానుమరీచివిస్ఫుర
త్తోయజకాంతితోడఁ దులతూఁగఁగఁ బచ్చనిపట్టుఁ గట్టి య
త్యాయతశంఖచక్రరుచిరాసి గదాధరుఁ డేఁగుదెంచె నా
రాయణుఁ డార్తరక్షణపరాయణుఁ డాగజరాజుపాలికిన్.

పర అనే ఉపసర్గకు పురుషార్థసారములో పెద్దన :—

ఉ. రాజులు సన్మతిన్ దరతరంబుల ప్రాంతల భక్తియుక్తులన్
రాజిత శస్త్రపాణుల పరాక్రమవంతుల నప్రమత్తులన్
భోజనహేమవస్త్ర పరిపుష్టులనై ...నవారిఁగా
నోజ నొనర్పఁగావలయు నొద్దన పాయకయుండు భృత్యులన్.

తుదిభాగము :—

ఆదేశయతికి పెద్దిరాజలంకారము.

ఉ. ద్వీపుల క్రుంచు విశ్వజగతీపతి యుత్తమశక్తి జాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్ముగఁ జేయుటయన్ ప్రసన్నమై
గోపకధేనువుల్ విభునకున్ దనవైభవ......యే
భూపతు లీవదాన్యగుణబుద్ధిప్రసిద్ధి వహించి రుర్వరన్.

56. పీరసఛందస్సు 353.

ఇందు 16 పత్రములు గలవు. వ్రాఁత బాగుగ నేయున్నది. పత్రములు క్రిమిదష్టములు. తప్పు లంతగ లేవు. అక్షర గణవిభాగము వృత్తలక్షణలక్ష్యములు నిందు గలవు.

ఆరంభము :—

క. శ్రీకంఠుని వైకుంఠుని
 లోకపితామహుని గుహుని రుద్రాణిని ల
 క్ష్మీకాంతను వాణిని వా
 ల్మీకి వ్యాసులను బ్రొక్కి మిక్కిలిభక్తిన్.

క. వీర...వరగుణాఢ్యులు
 వీరయ సద్బుశమహాత్త్వ విద్వత్కవిహం
 వీరనయన...చతుష్కృవన్
 వీరన లఘులక్షణంబు విరచించెం దగన్.

తుదిభాగము :—

బ్రహ్మాండనామం. సకల మీారీతి యతులు సాత్వికంబులై వెలుం గును, రాజసమురజలు కీ తామసములు. ఇంద్రగణము మిశ్రమిందు గానిది తామసములు కృతుల మొదల జలజనయన—

57. గరళపురీఛందస్సు. 4052.

ఇది 13 పత్రములు గలది. వ్రాంత బాగుగనే యున్నది. తప్పు లంతగ లేవు. గరళపురీశునకీ గ్రంథ మంకిత మీాయంబడినది. లక్షణలక్ష్య ములు రెండును కవి స్వయముగం గూర్చినవియే. అసమగ్రము. యతు లలోం గొన్నిటికి లక్షణ లక్ష్యము లింను వ్రాయంబడినవి.

58 లక్షణగ్రంథము 3817.

ఇది 23 పత్రములు కలది. వ్రాంత బాగుగ లేదు. తప్పులంతగ లేవు. కవిపేరు తెలియరాదు. పత్రములు క్రిమిదష్టములు. సమగ్రము. అక్షరగణవిభాగము వృత్తలక్షణములును వ్రాయంబడినవి.

ప్రారంభము :—

క. లక్షణ మెఱుంగనివాం డవ
 లక్షణుండని పల్కంబడును లఘువుం గురువున్

లక్షలఁ జనువఁగవలె నీ
లక్షణమునఁ గల్గునట్టి లక్షణ మెల్లన్.

కావున గురులఘునియమము.

తుదిభాగము:—

... ...
...గూడి హస్తినాపురమునకున్
రావలయు ధర్మజుని సం
భావనములుఁ బడయవలయుఁ బరమార్థముగాన్.

"నరసయ్యగారి ఛందస్సులో చూచి తాడికొండ వీరభద్రయ్య స్వహస్తంగా వ్రాసుకోవటమయినది" అని తుదిని గలదు.

59. యతిలక్షణము 281.

ఇందు 35 పత్రములుగలవు. వ్రాత బాగుగలేదు. తప్పులు మెండు. వ్రాయసగానిపేరు తెలియరాదు. పత్రములు క్రిమిదష్టములు. క్రమముగ 11 పత్రములు యతులకు లక్షణలక్ష్యములు, 4 పత్రములు ప్రయోగసారము, 4 పత్రములు లింగనిర్ణయము, 11 పత్రములు ఆంధ్రభాషార్ణవమును గలవు. అన్నియు నసమగ్రములే. కాఁగా నిందు యతులు 27 పేర్కొనఁబడినవి.లక్షణములు ప్రత్యేకముగఁగవిరచియించిన విమే. లక్ష్యములు ప్రాచీనప్రబంధములనుండి కైకొనఁబడినవి ఈగ్రంథమున 27 యతులు లక్షణోదాహృతులతో నొప్పియున్నవి.

ఆరంభము :—

మ. స్వరవర్గప్లుతముల్ శకంధుగణరుత్వప్రాద్యభేదర్యను
స్వరభిన్న ప్రభుకాకునిత్యముల్ ...దేశీ్ౕభయాఖండముల్
సరసాదేశవిభాగములు మాసంయుక్తవైకల్ప్యముల్
గరిమన్ పోలికచక్కెక్కటి యనంగా నిర్వదేడా యతుల్.

బిందుసావర్ణ్యయతికి రాయనిభాస్కరుని చాటుధార:- మత్తేభం

౧. పా. తవర్గకు.

మ. సరిజేసై రిపుడేల భాస్కరులు భాషానాథపుత్రా వసుం
ధర యంద్యోకఁడు మంత్రియయ్యె వినుకొండన్ రాయనామాత్యభా
స్కరుఁడో దిగ్గిదిదిగ్గి డక్కనును డక్కను డీకొని డీకొని...

60. రంగరాట్ఛందస్సు 80.

ఇందు 6 పత్రములు గలవు. వ్రాఁత మంచిది. పత్రములు మంచి స్థితిలోనున్నవి. ప్రథమాశ్వాసమునందుఁ గొంతభాగము వ్రాయఁబడినది. వ్రాయసగాని పేరు లేదు.

ప్రారంభము :—

క. శ్రీరామానుజ పదయుగ
సారసభృంగాయమాణ సద్వైష్ణవులన్
జేరికొని యాదితగ జో
హారొనరింపుచును ఛంద మమర రచింతున్.

క. వక్రగురులు నిడుదలు జ
డక్కరముల్ సున్నపిరిది యక్కరములు నా
చక్కనిలఘువులు తగుజ
డక్కరముల పిరుద తేలినవి తక్కినవిన్.

తుదిభాగము :—

మహిత సంభావనావడి యిట్ల నేబల్కి కృతుల ప్రాసయతు తాన తలయనిన జగతి ప్రాకృత యతితతి...యటన్న.
సమయతియు పురంజయుఁడటన్న......
గలిగినవర్గబిందు యతిచతనమటన్న......
ఉర్విమతియును సుకవిప్రయోగములనుజూచి
బల్కఁగనగు సుకృతికోటి రాజగోపాల చంద్రధ రాతలేంద్ర.

61. రంగరాట్ఛందము 255.

ఈప్రతి 80 పత్రములు గలది. వ్రాఁత పసిగాలేదు. తప్పులు మెండు. వ్రాయసగానిపేరు తెలియరాదు. పత్రములన్నియు సగమునకు విరిగినవి. క్రిమిదష్టములు. గ్రంథపాతము బహుళము. కాని గ్రంథమంతయు నీప్రతిలోఁ బూర్తిగ వ్రాయఁబడినది.

62. కవిజనసంజీవిని. 523.

ముద్దరాజు రామనచే విరచితము. ఈప్రతిలో నప్పకవీయము గూడఁ గలదు. కవిజనసంజీవిని వ్రాసిన పత్రములు 22. వ్రాఁత బాగుగ నున్నది. తప్పు లంతగ లేవు. వ్రాయసగానిపేరు తెలియరాదు. గ్రంథము మొదటను తుదిని పత్రములు లోపించినవి. అసమగ్రము.

ప్రారంభము :—

ఆదేశం వచ్చినందుకు కర్ణపర్వము.

చ. తెగి మన కగ్గమై యరుగుదెంచినవాఁ డితఁ డల్క నింక నోం
డుగడకుఁ బోవకుండఁగఁ గడున్ వెస డగ్గరి యే కపాలముం
బగులుతునో గదానిహతి పార్థ భవత్ప్రకటప్రతిజ్ఞకై
తగదని మూాన్చి దీని నిశితప్రదరంబులఁ ద్రుంపఁ గంఠమున్.

అచేతనానకు ఆదేశము రానందుకు విరాటపర్వము:—

క. నాపతులగ్న గంధర్వుల, చేపడి మృతిఁబొందె కీఁడె సింహబలుం డీ
పాపాత్మునిఁజూ మఁడుదు,రాశ్వైపారఫలంబుఁగాం చెననిపల్కుటయున్

తుదిభాగము :—

క. కలిగియుచోటనిడఁదగు, తెలుఁగునకై యరుపదంబుదివిజాహితుఁడు
జ్జ్వలదివిమన్నికరకుతూ, హలమగు శంఖంబు చక్రమై తగు ననఁగన్.

క. అరుణాశ్వంబులఁ బూనిన,యరదంబున కీఁడె నిడుపులగు చేతులు బం
ధురకంధరంబు వెడలుపు, టురమునునై ద్రోణుఁడొప్పెను తరకం చే !

శివలీలావిలాసము.

నిశ్శంక కొమ్మనామాత్యుఁడు.

కథాప్రారంభము.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధియుఁ బుత్త్రపౌత్త్రాదివృద్ధియుఁ గీర్తి లక్ష్మీ సమృద్ధియుం గా నారచియింపఁబూనిన కథాక్రమం బెట్టిదనిన. ౧

ఉ. పుణ్యము సర్వకాలఫలపుష్పవివర్ధన దృష్టపాంథదా
క్షిణ్యము నాప్తసత్త్వకుల చిత్తనిరర్గళితాధిరూఢపా
డ్గుణ్యముఁ బూర్ణభద్రగుణగుంభనగణ్యము నైన నైమిశా
రణ్యము మోక్షయాచకశరణ్యము పెంపు వహించు నుర్వరన్. ౨

సీ. యోగ్య జంత్వా... భోగ్యసుఖో...

... ...

...త్త్రాది సత్యచిత్సంపాది
వరశాస్త్ర వితరణవాదములును
భాగవతాది సమ్యక్షుభావాదిక ?
కలితపురాణార్థ కథనములును
నలరామచరితాదినవ్యముత్ర్పతిపాది
విపులపురావృత్త విలసనములు
దమకు నిత్యకృత్యములుగాఁ గొమరు మిగిలి
... ...కులగుచు
వెలయుచుండుదు రెపుడు నుజ్జ్వలతపోవి
భాసిమనులు తదాశ్రమవాసిమునులు.

మ. అరుదారన్ మునియజ్ఞతంత్రముల మంత్రాళీసమాహూతుఁడై
పురుహూతుండు నిరంతరంబు నియమంబుం బాయ కం దుండుటన్
వరుసన్ దాల్పుఁ దగన్ బులోమతనయావక్షోరుహంబున్ విక
స్వరసౌరభ్యపటీరపత్రలతికాసంశూన్యతాదైన్యమున్. ౪

వ. అట్లు వర్ణనీయగుణాహ్లాదవైచక్షణ్యంబుగలుగు నైమిశారణ్యంబున నిరంతరపరాత్పర కలాకలాపఘనులగు శౌనకాదిమహామునులు విహరింప నహరహంబును నానాపురాణకథలు వినుచుండి వారొక్కనాఁ డక్కథకునకు యథార్హవిశేషంబులఁ బహుతోషంబు గావించి సమంచితప్రణయభాషల నిట్లనిరి. ౫

ఉ. సత్యవతీసుతాధరలసత్ప్రతిభామహి... ... ...
... ...కథాసుధారసం
బత్యధికంబుగాఁగ శ్రవణాంజలులన్ భవదుక్తిఁ గ్రోలియున్
బ్రత్యుదయంబు సన్మతులు పేర్చినఁ దృప్తివహింప రేమియున్. ౬

గీ. అవియుఁ గావున స్వర్గమన్వంతరాదు
లడరి యందును గ్రందుగాఁ గడలుకొనుట
వరుస నప్పురాణములఁ బ్రవ్యక్తసరణిఁ
దెలియఁగారావు శివమహాదివ్యకథలు. ౭

సీ. అద్వయప్రకృతిభావుఁడగు శివుం డరయఁగా
నెట్టు భాస్వత్స్ఫూర్తి నెసఁగుచుండు
నిష్కలక్రమమున నెగడియు నాయన
సకలరూపముఁ గన్న సరణి యెట్లు
విశ్వనాయకునకు విహరింపఁ బట్టగు
పట్టణం బెక్కడఁ బటిమ నొందు
నాత్రిలోచనుఁ డర్థి నవతరించిన లీల
లవి యెన్ని యేమిటి కాచరించు

గీ. నీశ్వరుఁడు వాని వెండియు నిద్ధమహిమ
భరితమగుచున్న శ్రీశంభుచరిత మెల్ల
వినుచు నానందసాగరవీచులందు
గరిమఁ దేలంగ నాత్మలఁ గాంక్ష గలదు. ౮

ఉ. కావున నీకు మాకును జగంబులకున్ ముదమార నమ్మహా
దేవునిచంద మంతయును దేటపడం గ్రమరీతిఁ బూని సం
భావనఁ జెప్పఁగావలయుఁ బావనతేజ తపస్విరాజ నీ
భావముఁ జూచినన్ ముకురభావము వాఙ్మయసృష్టి కంతకున్. ౯

వ. అనినఁ బ్రహర్షణయుతుండగుచు రోమహర్షణసుతుం డమ్మునులం
గనుంగొని. ౧౦

సీ. ఘోరదుర్వార సంసారపారావార
తరణంబు శివకథోచ్చరణ మొకఁడ
చండదండనకోండ దండభృద్దండన
హరణంబు శివకథోచ్చరణ మొకఁడ
యాతతబాతకోపేత భీతవ్రాత
శరణంబు శివకథోచ్చరణ మొకఁడ
స్వేష్ట విశ్వేష్ట సుపుష్టతరాభీష్ట
కరణంబు శివకథోచ్చరణ మొకఁడ

గీ. తరము లేకుండ శివకథోచ్చరణ మొకఁడ
పరమునను నేర్చు శివకథోచ్చరణ మొకఁడ
పరమపదమగు శివకథోచ్చరణ మొకఁడ
.... ౧౧

క. ఇందుధరకథోచ్చరణా
నందసుధాస్యందరసము నందఁగ నోలా
డం దలఁగు పురుషులకుఁ జీ
త్సుందర నిరుపాయగతులు దబ్బనమాటల్. ౧౨

ఉ. కాన వహింపనేల శితికంఠకథోచ్చరణప్రభావస
ద్ధ్యానము మీర లీపనికి మన్ననఁ బంపుట నాకు జన్మసం
తానమహాతపఃఫలము తద్దయుఁ బండుట నెమ్మి నీప్సిత
శ్రీ నలువారఁ దాసరయఁ జేతికి వచ్చుట పుణ్యగణ్యతన్. ౧౩

క. తలఁపుల కగోచరంబును
నలఘువునగు శంభుమహిమ నది చెప్పఁగ న
న్నలువకును నాఘుళము మా
కొలఁదులు మఱి యేల పేరుకొన నట్లయ్యున్. ౧౪

గీ. కడఁగి బహుపురాణాదులఁ గనిన తెఱఁగు
వెదకి యోగమజ్ఞులచేత వినిన తెఱఁగు
నొక్క తెఱఁగున...... నోజఁ గూర్చి
శివుని లీలావిలాసంబు చెప్పవాఁడ. ౧౫

మహాస్రగ్ధర :—
శ్రీసంవాసంబు నామోర్జితమహిమ పరీశిష్టతత్తత్కథాప్రో
ల్లాసం బానందదానాలఘువగు శివలీలావిలాసం బనూన
వ్యాసక్తిన్ సంగ్రహింపన్ యతకలన వినన్ యత్నముల్ సల్పుధీరుల్.
భూసారుల్ గంద్రు నిత్యం బుదయవరరమాపుత్త్రపౌత్త్రాభివృద్ధుల్.

వ. అని పలికి, సవినయంబుగా హృదయంబున గురువర్యునిఁ బారాశర్యునిం దలంచి, యమ్మునీంద్రులతోడ సూతుండిట్లనియె. ప్రథమంబున శివుండు కేవలసచ్చిదానందరూపంబున విశ్వంబునందు వెలుంగుచుండుటయును, యదృచ్ఛాప్రకృతిసంబంధంబునఁ బురుషత్రయభంగి నంగీకరించుటయును, సృష్టికర్త్రక్రియాజడతన్ దామసంబుద్రవ్య బాషాధిపుం బ్రబోధించుటయును, ప్రజావృద్ధికొఱకు దక్షపుత్త్రియైన సతిం బరిగ్రహణంబుసేయుటయును, సశుభహరణంబునకు గణకంబులకును గర్తగాఁగ గజముఖుఁ బట్టంబు గట్టుటయును, పరుషశ్వశురదత్త శాపబాధం బరితపియించు చంద్రుం గాంచి తదీయకళ నొదలం దాల్చుటయును, ధర్మ

పురమథపోషిభవంబున కలరి వాహనంబుగావించుటయును, భృంగిరిటికి
నాత్మీయనర్మసఖత్వం బిచ్చుటయును, మదవశంబున జగంబులు ముంప
నెత్తుకొనిన వియత్తరంగిణిఁ గపర్దవీథిని నిలుపుటయును, భక్తరక్షణంబు
గాఁ గృతాంతు సమయుంజూచుటయును, సమస్తదిక్పతులం జెఱవెట్టిన
జలధరుం జీఱుటయును, దారువనంబునఁ దపసివనితలయీలువులు మాపు
టయును, సమస్తజంతుపంక్తులం బ్రేల్చు హాలాహలంబు గ్రోలుటయు
ను, ఇందిరావల్లభున కలరి సుదర్శనం బొసంగుటయును, హరివిరించిప్ర
భృతులు గొలువ దక్షిణామూర్తిరూపంబున లోకరక్షణంబునకుఁ బేరో
లగంబున విలసిల్లుటయును, దక్షుండు చేసిన యప్రియంబున కలిగి యతని
దుర్మరణజరాదుఃఖంబులఁ గప్పుటయును, నింద్రుపంపునఁ బోటరితనంబు
నకు వచ్చిన పుష్పవిలుకాని నుదుటమంటం దఱికొల్పుటయును, వటు
భావంబున గిరిజభావంబు దెలియుటయును, దదీయగరిష్ఠనిష్ఠకు మెచ్చి
యాయమం బెండ్లియగుటయును, దారకవధార్థంబుఁ గుమారు నుత్పా
దించుటయును, శతమన్యువిభవంబున కలిగి యుపమన్యుఁ గరుణించుట
యును, ఏకశరంబునం ద్రిపురంబు లేర్చి యబ్ధిం బడఁగూల్చుటయును,
అహంకరించిన విరించిపంచమశిరంబుఁ గాలభైరవునిచేతఁ బ్రహరించు
టయును, లోకులకుఁ బాతకభయంబుఁ దెలుపవలసి యతని భిక్షాటనంబు
నకుం బంపుటయును, ద్రోహచింతాపరాయణు నంధకుం గాలభైరవుచేతం
బ్రహరించుటయును, పునర్భూతుండగు దక్షుజన్నంబు వీరభద్రుపరాక్ర
మంబున విఫలీకరించుటయును, నాహరప్రహరయనుచుఁ గడచిన విద
శాత్మజునకుఁగా నగ్నిముఖుచేత మృత్యువుం బరిమార్చుటయును, పార్వతీ
ప్రణయవశంబున నర్ధగాత్రం బంగీకరించుటయును, శరభవిజృంభణమున
నృసింహుతామసం బడఁచుటయును, తండ్రియడుగులకుం దప్పిన చండీ
శ్వరునకుఁ బ్రసాదం బనుగ్రహించుటయును, భూనభోంతరం బంతయు
నిండి బలియు త్రివిక్రమదేవుకంకాళంబు ధరించుటయును, కిరాతాచలం
బున గాండీవధరు మన్నించుటయును, కల్పావసానంబునఁ దమ్ముఁ దార

దెలియలేక పోరు నంబుజాసనాచ్యుతులకు నరులింగరూపంబునఁ బొడసూపుటయు, వసం దనరారు ముప్పదియాఱు శివలింగలీలాఖ్యానంబులు గలిగి యఖిలభక్తజనసేవ్యంబు నగుచు, నిమ్మహాకావ్యం బతిశయిల్లు; నివి యింతవట్టును నొకింత విస్తరించి విన్నవించెద; సావధానంబున వినుం డనుచు రోమహర్షణతనయుండు వారల కిట్లు చెప్పం దొడంగె.

శివుఁ డానందచిన్మయుం డద్వయువిభుండు, సత్యాత్ముఁ డవ్యయుండు, పాపదూరుండు, కర్మసంస్కారుఁ డారంభరహితుండు నిరీశుఁ డచ్యుతుండు విశదతేజోఘనుం డనిర్దేశ్యవర్తనుఁడు(న)నామయుండు వినీంద్రవిజయుండు వేదధాముఁడు విజ్ఞేయనాముఁ డాద్యంతరహితుఁ డనిత్యఖ్యాతిరహితుఁడు,ప్రణవగమ్యుఁ డమితచిత్తుఁ డార్యుఁ డగణ్యుఁ డచలుఁ డభవుఁ డవితర్క్యుఁ డతిదృశ్యుఁ డధికసూక్ష్ముఁ డమరుఁ డజరుఁ డతిస్థూలుఁ డబ్జసంభవాదులకుఁ గానరాకుండు నవ్విభుండు. ౧౭

క. ఏరూపయు నేయొఱపును
నేయనువును గాక నతికి నిట్టట్టనరా
కాయతనిరీహయతిలో
కాయతనుఁడు వెలుఁగు నొకఁడ హరుఁ డక్షయతన్. ౧౮

సీ. వాక్కులు దిక్కులు వ్యాళముల్ గాలముల్
క్రతువులు ఋతువులు కరులు గిరులు
పక్షులు యక్షులు భావముల్ దైవముల్
దనుజులు మనుజులు తరులు మరులు
మహములు గ్రహములు మంత్రముల్ తంత్రముల్
మనములు వనములు మతులు సృతులు
బావులు దీవులు వర్షముల్ హర్షముల్
శాంతులు దాంతులు సతులు యతులు
గీ. జ్వలనములు తీర్థములు నదీసాగరములు
సహితముగఁ జెన్నమీఱు విశ్వమును దాన

యగుచు నంతర్బహిర్వ్యాప్తి యగుణరూప
మెఱయు నమ్మహేశ్వరుఁడు సమిద్ధమహిమ. ౧౯

చ. ఉపమల కందరాక, నుతి యొల్లమి మానమి లేక, పాపధ
ర్మపటిమత్రోవఁ బోక, యవమానము మానముఁ జేరనీక క
ర్మపురుషలీలగాక, గరాగసాంగతఁ గూడి దేవతా
నపరిమితప్రభావధరుఁ డాతఁడు డొప్పు ననిశ్చితస్థితిన్. ౨౦

శా. విశ్వేశున్ హరి నీదృశాద్భుతవిధావిస్పష్టతేజస్కు ని
త్యైశ్వర్యాత్ముఁ దలంచు ధీరు లురుమాయాదూరు లాశాంతపూ
ర్ణశ్వేతద్యుతికీర్తిహారు లుపకార.........
చ్ఛశ్వత్తాభతసారు లుజ్జ్వలతపస్సంసారు లూహింపఁగన్. ౨౧

క. కైవల్యభావమున నిటు
శ్రీవిలసితసరణి వెలయు శివలీలను స
ద్భావమునఁ జదువ వినినను
నావిర్భవ మొందు నిహపరాత్మీయఫలముల్. ౨౨

మొదటిలీల.

ఆ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
నభవుఁ డవధరించినట్టి లీల
డంబు చెలువు పౌరుషంబును......
......నిఖలవిభూకరణీయమంచు. ౨౩

వ. అక్షయమోక్షకల్యాణగాకన్వాదసాన హేతువును ? సార్జ్ఞానకాసార హేతువును, కూటస్థతామహితుండును, పరమహంసజ్ఞాన హేతుండును నిర్గుణాకారవిభుండును నగు శివుండు నిర్వ్యాపారపారంగతత నుండి నాకశినేభాషితభావంబునను గుణభావంబు దగిలి, యజరామరయును, మాయామయతత్త్వధురంధరయును, ఆత్మసముద్భవయును, నగు శివయనుపేరి ప్రకృతిశక్తితోడ నీ నిసర్గసర్గంబునఁ దగిలి వినోద కళాధుర్యచాతుర్యంబున. ౨౪

సీ. అతులిత పాదసహస్రభాసితుఁడును
నతిదీర్ఘబాహు సహస్రయుతుఁడు
ననుపమవక్త్ర సహస్రశోభితుఁడును
నభిరామకర్ణ సహస్రధరుఁడు
ననదృశనాసా సహస్రమండితుఁడును
ననమానచక్షుస్సహస్రఘనుఁడు
నవిరళమూర్ధ సహస్ర రంజితుఁడును
ననుపమనామ సహస్రయుతుఁడు
గీ. సకల చంద్రానలార్క సహస్రనిభుఁడు
నలఘు విక్రమలీలా సహస్రకరుఁడు
నగుచు శివయును దాను నాత్మానుకూల
విహృతితత్పరబుద్ధి నవ్విభుఁడు వెలసె. ౨౧
మ. అవిధార్యక్రమధుర్యయుక్తియగు మాయాశక్తితోడం సదా
శివుఁ డీలాగున నమ్మహాపురుషతం జెన్నారి హృద్యానవ
ద్యవికాసంబును భవ్యనవ్యగుణ సమ్యగ్రమ్య సంసర్గమా
ర్గవిలాసంబును నుల్లసిల్లఁగ నహంకారప్రదాడంబమై. ౨౨
ఉ. అంత నిసర్గసర్గకలనాదరభావము దోఁచె దీపితా
నంతమహాత్వలీల దశహస్తము పంచముఖంబుగాఁగ రూ
పాంతరముం ధరించి సముదంచిత పంచదశక్షణంబులన్
వింతగుచుండె నీశ్వరుఁడు...తరాద్భుతంబుగన్. ౨౩
వ. ఇట్లు ముగ్ధస్నిగ్ధకళానిస్తంద్ర చంద్రశేఖరలక్షణపూర్ణనీయ వర్ణలలితం బును, నిరాఘాటప్రభారఘాటల చటచ్ఛదికపర్దకలితంబును, త్రిశూల డమరుకప్రముఖ నానాసాధన ప్రసాధనమహనీయంబును, ననేక విధాలంకార కరకమనీయంబును, జరామరణవిహీనంబును, అక్షయ మోక్షప్రదానవిధానంబును, నమేయజ్ఞానవిధేయ నిరపాయ ప్రకా రంబును నైన యాకారంబున వెలయు నమ్మహేశ్వరుండు ఆత్మతేజః కళాంశంబులవలనఁ గ్రమంబున. ౨౪

చ. పరువడి మేని దక్షిణపుభాగమునన్ గఱఁగించెఁ దత్తహే
మరుచిరవర్ణదేహునిఁ గమండలుపుస్తకబాహునిన్ రజ
స్థిరమహితప్రభూతు సితదివ్యగుణత్రితయోపదీపిని
ర్వరశుభధీప్రభావుని విరించి నుదంచితపంచవక్త్రునిన్. ౨౯

మ. తనవామాంగమునందు సత్వగుణవ......బుట్టించి నూ
తనధారాధర జంభభిన్మణిసమస్త......జతీర్థు నా
ఘనమోహార్గళభిత్తునిన్ బటుగదాఖడ్గాదిభాసున్ కన
ద్వనమాలాప్రవిలాసునిన్ జయకలావర్ధిష్ణునిన్ విష్ణునిన్. ౩౦

చ. ఒనరిన వేడ్కఁ బక్షమున నుద్వహముం దఁగజేసి కుందచం
దనశరదభ్రకందళసుధాసమవర్ణత సుప్రశస్తునిన్
సునిశితషడ్విధాశ్రయత శూలభయంకరహస్తునిన్ దయా
వినియతవర్ణనీయగుణ విభ్రమముద్రునిఁ గాలకంధరున్. ౩౧

వ. ఇవ్విధంబున విశ్వవిదుండు నిజసవ్యాపసవ్యపక్షాంగంబులవలనన్ జా
డమి నీ విరించివిష్ణుకాలరుద్రులను గ్రమసరణి జగదుద్భవాతివిభూతి
విధూతికరణవినిద్రులంగా నలవఱిచి భారతీందిరాచండికలను నా
మంబులు గలుగుశివాంశభవముక్తులు తద్వల్లభలుగా ననువుపఱిచి,
యనంతరంబ— ౩౨

క. అలవడఁ దననిశ్వాస
మ్ములఁ బుట్టినయట్టి వేదములను బురాణం
బుల బ్రహ్మ కొసఁగి భువనం
బులు వొడమింపంగఁ బనిచె బోరన నతనిన్. ౩౩

క. విధి సృష్టస్వర్గరక్షా
విధి ఘటియింపంగవలసి విమలమహత్త్వా
విధురకళామధురుండగు
విధు ననిచెన్ సకలదేవవిభుఁ డట వరుసన్. ౩౪

క. అవరముల నేల వచుపఁగ
నవి లీలల జగము లణఁపు నందాఁక నను
దవిలి భజియింపు మనుచును
శివుఁ డునిచెఁ గాలరుద్రు నెఱిఁ దనయొద్దన్. 3౫

వ. ఇట్లు సముచితప్రకారంబున నాత్మసంభవులకుఁ దత్తదధికారంబు పంచిపెట్ట నవధరించి యెప్పటికప్పటికి నమ్మహేశ్వరసీమంబు లరయుచు విశ్వాధారంబుగ వసుంధరాజలానలగంధవాహగగనచంద్రార్కయజమానసామంబులు గల్గి యష్టవిధరూపభేదంబులఁ దాల్చి యూర్జితసమ్మహేశ్వరుం డీశ్వరుండగుచుఁ దేజరిల్లుచుండె. 3౬

క. శివుఁ డిట్లు పురుషభావము
నవరించిన యట్టిలీల చదివిన వినినన్
దివుట లిఖియించినను నభి
నవసంవిల్లాభ మబ్బు నరునకు నెందున్. 3౭

రెండవలీల.

గీ. వినుఁడు సముచితముగ వినిపింతు నిటమీఁద
నభవుఁ డవధరించినట్టి లీల
యది దలిర్చుచుండు నజజో......పేర
నరసతరపదార్థసార్థ మగుచు. 3౮

వ. మహేశ్వరుండు సర్వసృష్టి నుద్ధరింపఁజేయ ననుజ్ఞ నొసంగి, తన్నుంబనిచినం బోయి, యాస్రష్ట యొక్కెట నిలిచి, మనంబు సంచలించిన సనకసనందనాదులగు తనూజులం గల్గించిన వారలు ననపేక్షితసృష్టికరణులును, ఈశానాధీనసంవాదపరవశాంతఃకరణులును, ఊర్ధ్వరేతస్కులును, విశుద్ధజ్ఞానసమిద్ధతేజులును, పరమయోగియోగనిష్ఠాగరిష్ఠులును, నైస్వచ్ఛందవర్తనంబున నరిగిన— 3౯

చ. కరము విమోహవిహ్వలతఁ గాఱియఁబొంది విధాత సర్గక
ర్మరతిఁ దాను బాయుచును మాన్యమతిన్ దప మాచరించె ని

ర్భరమతి సర్వదేవపరిపాలనతత్పరు సత్ప్రభావసం
భరు హరు నొవ్వగాఁ దసదు భాలతలంబున సంస్మరించుచున్. ౪౦

గీ. భారతీశుఁ డిట్లు పరమనిష్ఠాసమా
దరము బుద్ధిఁ బూని తపము జరుపు
చున్న యవసరమున నొక్కట శతసహ
స్రములలెక్క సనియె సవినయముగ. ౪౧

క. అంతటఁ దసతపమున నొక
యింతయును విశేషభావ మేఱుకపడక తా
నంతఃకరణమున సలిగి దు?
రంతతరక్రోధమూర్ఛ నజుఁడు మునింగెన్. ౪౨

వ. ఆసమయంబున బ్రాహ్మణమయంబును, సమానజ్ఞానప్రదీపంబును,
నగురూపంబునఁ దదాత్మలోపలం దేజరిల్లు పాండురాంగుం డతని
భాలప్రదేశంబున విస్మయవిలాసంబుగా సాక్షాదుద్భవించి యించిన
ప్రభావంబున. ౪౩

మత్తకోకిల.
ఫాలనేత్రము పింగబాంధవభాసమానజటా...ము
త్తాలజూటము పూర్ణశారద తారకాభవనిర్మల
స్థూలదేహము పాదనోద్భల దోర్లతాద్వయయుగ్మముం
గ్రాల శంకరుఁ డొప్పె బ్రహ్మప్రకాశభూస్థలి ముందటన్. ౪౪

గీ. అంత నజుఁడు దెలిసి యాజగన్నాయకు
దృఢనిరీక్షణములఁ దేఱి చూచి
భక్తిఁ దపము జాఱఁ బ్రణమిల్లి కరములు
తివుట మొగిచి యభినుతింపఁదొడఁగె. ౪౫

క. అనుకంపం జూడుము నను
ననుమతవిజ్ఞానరసమయ ప్రణవమహః
ధ్వనిలసదాగ(ద ?)రసాగర
జనిత(శుభ) తరప్రకాశ జయ విశ్వేశా! ౪౬

క. శరణంబు నాకు హర మీ
చరణంబు విసర్గసకల సర్గస్థిస్మృతా
వరిలబ్ధి సకలభావాం
తరితసదాకార పరమతత్త్వాధారా. ౪౭

క. భక్తప్ర[1]కరములకు విని
మోక్తవు నూహింపఁ బరమయోగిమనస్సం
సక్తత వహింపు నామా
వ్యక్తపరాత్మైకభావ యభయద దేవా! ౪౮

వ. అని మఱియు వివిధభంగులఁ దను వినుతించినం గలితాదరుం
డగుచు నమ్మహేశ్వరుండు......అనుటయు నతండు పునఃప్రణా
మంబు సలిపి దేవర మద్భావంబునన్ భ్రాతృభావం బుపధరించెం
గావున నీవు మామకతనూభవుండు గావలయు నావుడుం బ్రసన్న
హృదయంబున, ౪౯

క. హరుఁ డర్థిం దత్ప్రార్థిత
మరుదారఁగ నొసఁగె నంత రాగామతియుం
దిరమును నిచితాహ్వయముల
నిరవేర్పఁడఁ గూర్పఁదలఁచి యిట్లని పలికెన్. ౫౦

సీ. ఉద్భవించు జగంబు లొగి నీ వలనఁగాన
భవసమాఖ్యుఁడ వీవు ఫాలనయన
యష్టమూర్తులు దాల్తు వఖిల విశ్వముగాన
విశ్వనాథుఁడ వీవు వేదవినుత
యంతయు నొకఁడవ యేలుచుందువుగాన
నీశానుఁడవు నీవు క్లేశహరణ
యేడ్పింతు లయవేళ నెల్లవారిని గాన
రుద్రనామకుఁడ వీవ భద్రచరిత

---

1. భక్తప్రభలములకు.

గీ. కష్టబంధులచోట నుగ్రత భజింతు
గాన యుగ్రుఁడ వీవ ప్రకాశరూప
పశువులగు మాదృశులఁ గృపాపరతఁ బ్రోతు
గానఁ బశుపతి వీవ రక్షణధురీణ. ౫౧

వ. అని మఱియు భర్గుండు శర్వుండు హరుం డను మొదలుగా మంగళార్థగోచరంబులగు ననేకాహ్వయంబులం బిలిచి, ప్రజం బుట్టింపు మని గారవించుటయు, ప్రభావసముద్రుండగు నామృడుం డనంతరంబ యాత్మతుల్య బలమానరూపమహత్త్వ... ...విరించియిట్లనియె. ౫౨

క. సరసకళాస్పద యజరా
మర(గుణ)మండితుల నిట్టి మహితపురుషులన్
సరవి సృజింపకు ముఖరత
వెరపుండఁగఁ జేయు... ... ...వరపురుషులకున్? ౫౩

క. నావిని ప్రజాపతిం గని
యావిద్వత్ప్రభుఁడు పలికె నలవడ నాచేఁ
గావింపఁ గలుగు ప్రజలకు
రావిట మెక్కాలమును జరామరణాదుల్. ౫౪

గీ. విను మహేశ్వర[1] ప్రజల సంజనన మొందఁ
జేయుటకు నేర్పు లేదు నిశ్చితము నాకు
ననుటయును ప్రజాపతి(యది) యట్టిదేని
వలఁచు సృజియింప ననుచు నీశ్వరునిఁ బలికె. ౫౫

వ. అప్పు డాశివుండును దదీయునాకారంబు విడిచి, యభిమతప్రదేశంబుల కరిగి, యాత్మసంజాతంబులు ననంఖ్యాతంబులు ననురక్తితాత్పర్యంబులు నగు రుద్రగణంబులకుఁ గాలరుద్రునిఁ బ్రభువుఁగా నలవరించి, నిరంతరతత్సమారాధ్యమానుండును, నధిష్ఠితభక్తిభావసాధ్యమానుండును, నిజేశ్వరీఘనస్తనకుంభగాఢపరిరంభసుఖాస్వాద

1. మనుస్వర.

వినోదపరతంత్రహృదయుండును, నిజావ్యయదివ్యమహిమవ్యాప్తజగ
త్సముదయుండును, నగుచు నెందంబు పరమాహ్లాదకరంబుగా విహ
రింపుచు ... ... విలసిల్లుచుండె; నా సమయంబున, ౫౬

క. హరరూపభేద మగుచుం
బరఁగి సమస్తమును నింద భరియింపుచుఁ బు
ష్కరపూరము తల్పముగా
నిరవుగ హరి పవ్వళించె నెంతయు వేడ్కన్. ౫౭

గీ. అట్లు శయనించి నిల్పు నిజాంతరంగ
కమలకర్ణికాపీఠికఁ గరము నియతి
శివుఁ జిదానందసంస్మరుఁ జిత్రవిభవు
నోజ మెఱయంగఁ దలపోయుచుండుతఱిని. ౫౮

సీ. చారుగారుత్మతస్తంభవిజృంభన
న్నాహమనోహరనాళకంబు
విమలముక్తాఫల వినరోదమానని ?
జేచ్ఛవిశ్వేశశరచ్ఛదంబు
తరుణప్రవాళలతావిలాస ప్రవి
భాసమానసమగ్రకేసరంబు
వర్ణషోడశకభాస్వర శుద్ధకాంచనా
కారవర్ణితమహాకర్ణికంబు

గీ. అనవధికనవ్య దివ్యగంధాత్మకంబు
నసదృశమ్మను శతయోజనాయతంబుఁ
బ్రకటగుణపద్మమును నగు పద్మ మొకటి
నలువుగాఁ బుట్టె నా హరినాభిసరసి. ౫౯

వ. ఇట్లు నిజోదరభవంబగు నరవిందభవాసన దశదిక్కులు మిక్కుటంబు
గాఁ బద్మనాభుం డనవరతపాదపద్మధ్యానజలిత లాడుచుండ ... ...
బరమేశ్వరు మాయావశంబున. ౬౦

చ. ఉరుతరమోహ మప్పటికి నుల్లము నిండఁబడంగ బ్రహ్మయో
క్కరుఁడును ముందరున్న యరగమ్మ ననుజ్ఞ చేసి యేమియున్ ?
వెరవున సంఘటింప ధృతినిల్పక యేఁగియు హస్త(పద్మ) వి
స్ఫురణల లక్ష్య మిక్కడనఁ బోలనిమస్థరఘోరపద్ధతిన్ ? ౬౧

చ. చనిచని యీాతఁ డింత నొకచక్కటి విస్మయమార ముందటన్
గనియె శతార్క తేజమగు గన్నులపండువుసేయుచుం బయో
ఘనశయనంబుమీాఁద నొడికంబున యోగపునిద్రఁ జెంది యిం
పెనసిన యట్టి వెన్నుని మహేశ్వరసంస్మరణప్రసన్నునిన్. ౬౨

గీ. ఇట్టు గని డాయఁగాఁ జని యట్టునిట్టు
మీాఁద నెవ్వఁడ వొకఁడవు మీఁగుల గరిమ
వటుల శయనించి యున్నట్టివాఁడ వనుచు
సలఁతిగా నవ్వుచు ముకుందుఁ డతనిఁ బలికె. ౬3

క. ఏమి యిది మూాఢ యంత
ర్యామియనఁగ భువనకర్తయనఁగా సకల
స్వామి యనను నీ వెఱుఁగవె
శ్రీమిళితజ్ఞానవర చరిష్ణుం గృష్ణున్. ౬౪

క. అనివద్భృద్వా... లవిద్యా
ధనికుం డతండు నిక్కముగ విధా ?
త నెఱింగియు నెఱుఁగని చా
ద్వున నెవ్వఁడవనుచు నతనిఁ బోనగఁ బలికెన్. ౬౫

వ. అట్టు పలుకుటయు, బ్రహ్మ నేఁగదా సర్వభూతాధ్యుండను, నను
స్రష్టనుడు కమలామనోహరుండు తదీయోదరంబు ప్రవేశించి,
యందు ననేకవిధభువనంబులు విలోకించి క్రమ్మఱ వదనమార్గంబు
వెలువలి యతనితో నిట్లనియె. ౬౬

మత్తకోకిల :—
భారతీశ్వర మామకోదరభాగ మీాపును... మిం
పార లోనికి నేఁగి యెన్న ననంతరంబ యజుం డహం

కార మొప్పఁగఁ జెప్పె నాహరి గర్భవాసము దుర్భరా
పారధూతలసజ్జరద్గణభాసమానవిలాసమున్. ౬౭

క. చొచ్చి తదంతర మంతయు
నచ్చుపడఁగఁ దిరిగి చూచి యావిధి యటఁ దా
వచ్చినమార్గముఁ గానక
పెచ్చుపెరిగి మోహభంగి బెగ్గిలుచుండన్. ౬౮

వ. ఈక్రమంబున బహువత్సరంబులు తిరిగి యొక్కనాఁ డక్కమలోద
రుండు నాభీసరోరుహనాళీకవివరంబుఁ గని, తన్మార్గంబున వెలుపలికి
వెలువడి యద్భుతవిధంబున, ౬౯

ఉ. ఆనవకంజపీఠమున నంచితలీల వసించి యొప్పె నా
త్మాసన సంప్రభూత వివిధాగమపాఠఘనారవోల్లస
ద్గానము తత్సమగ్రతరగ్రంథపరిగ్రహలుబ్ధభృంగ సం
తానవిరంతరోద్గమఝుణత్కరణంబు నలంకరింపఁగాన్. ౭౦

గీ. అపుడు కమలనాభుఁ డాభారతీశునిఁ
బలికె మందమందలలితహాస
మానవముసయందు నలకొందుచును నిజ
దంతరుచులతోడఁ దటముటింప. ౭౧

క. నీరరుహాసన లీలా
శ్రీరంజకసరణి నిపుడు సేయఁగఁబడియెన్
.........నిజోదరనిధి
కారణమున నాత్మ మఱవఁగావలయుఁ జుమీ. ౭౨

గీ. సర్వభూతాత్ముఁడవు మది సర్వలోక
నాథ! దాన వంద్యుఁడవు నిర్ణయముగాఁగ
నీవ ననుఁ బోల్పఁదగు మహనీయమహిమ
నవుల నెవ్వరు గలరెన్న నబ్జగర్భ! ౭౩

చ. ఒకవర మేనువేఁడుదుఁ గృపోన్నత వాగ్ధవ నేఁడు మామక
ప్రకటతరోదరాళివివరంబున నుద్గతమొందుటం దొలం